15-3Pg1exHMNWJQE 1 VJA_15-3Pg1exHMNWJQE.qxd 14/Mar/26 11:59 PM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam


15-3-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 43 పేజీలు: 12 వెల: 8.00

భయాందోళనలు పెంచుతున్న కాంగ్రెస్: ప్రధాని

త్వరలో ఇండియాకు వస్తా: డొనాల్డ్ ట్రంప్

9లో

# కృత్రిమ కొరత సృష్టిస్తే కొరడా



## నిత్యావసర వస్తువులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

### వంటగ్యాస్ నిల్వలు సమృద్ధిగానే ఉన్నాయి

### మార్కెట్‌పై అధికారుల నిఘా ఉండాలి

### మంత్రులతో టెలికాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరల కృతిమ కొరతకు పాల్పడితే తీవ్ర పరిణామాలుంటాయని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. మార్కెట్‌పై మంత్రులు, జిల్లా కలెక్టర్లు,ఇతర సంబంధిత అధికారులు దృష్టిని కేంద్రీకరించాలన్నారు.కీలకంగాఈ వంట గ్యాస్ నిల్వలు తగినంతగా ఉన్నందున ప్రజలకు భయాందోళన గురికావాల్సి అవసరంలేదనే విషయం వారికి వివరించాలన్నారు.అమెరికా, ఇశ్రాయిల్ - ఇరాన్ యుద్ద నేపథ్యంలో ప్రజల నిత్య వినియోగ వస్తువుల కొరతను సృష్టించే ప్రయత్నిలపై నిఘా ఉండాలన్నారు.రాష్ట్రంలో గ్యాస్ సరఫరాపై పలువురు మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో గ్యాస్ సరఫరా అంశంపై మంత్రులతో వివరంగా చర్చించారు. ప్రస్తుత పరిస్థితులను ముఖ్యమంత్రికి మంత్రి పయ్యావుల కేశవ్ వివ రించారు. గ్యాస్ సరఫరా అంశంపై ఏర్పాటైన మంత్రుల సబ్ కమిటీ భేటీ అవుతున్నట్లు సీఎంకు మంత్రులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి ఏం చేయాలో, ఎంత చేయాలో అంతా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని అన్ని ఎఫర్ట్స్ పెట్టి సమస్య లేకుండా ప్రయత్నాలు చేయాలని సీఎం ఆదేశించారు. హోటళ్ల సహా భాగస్వామ్య పక్షాలతో మాట్లాడి వాస్తవ పరిస్థితికి అనుగుణంగా ప్రణాళిక రూపొందించాలని మంత్రులకు చంద్రబాబు సూచనలు ఇచ్చారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా చూడాలని మంత్రులకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.సీఎం చంద్ర బాబుకు అధికారులు ఎల్పీజీ నిల్వల స్టేటస్ వివరించారు.ఎక్కడా >>2

# ఇరాన్‌లోని ఖర్గ్ ఐలాండ్ ధ్వంసం

### ముప్పేటదాడికి అమెరికా, ఇజ్రాయెల్ సన్నాహాలు

### మరో పెద్ద యుద్ధనౌకను తరలించిన అమెరికా

### మొజ్తబా ఖమేనీ ఆచూకీ చెబితే 93కోట్ల బహుమతి

### అమెరికా దౌత్యకార్యాలయాలపై ఇరాన్ దాడులు



2లో

అమెరికా-ఇజ్రాయెల్ దాడులతో టెహ్రాన్‌లో పలు భవనాలు ధ్వంసమైన దృశ్యం

# తొలి 'ఎక్యుఐ' బస్సు

## విజయవాడ-బెంగళూరు మధ్య సర్వీసు

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్తప్రతినిధి:**విజయవాడ-బెంగళూరు,బెంగళూరు-విజయవాడ కారిడార్లలో భారతదేశంలోనే మొట్టమొదటి స్మార్ట్ బస్ ఏక్యూఐ ప్రారంభించడం ఒక మైలురాయిగా విజయవాడ ట్రాఫిక్ విభాగం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ షేరీన్ బేగం, నిలుస్తుందన్నారు.భారతదేశంలో అగ్రగామి ఇంటర్‌సిటీ మొబిలిటీ బ్రాండ్ అయిన ఇంట్రసిటీ స్మార్ట్‌బస్ సంస్థ, ప్రయాణికుల ఆరోగ్యం మరియు సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని భారతదేశంలోనే తొలిఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఇంటర్‌సిటీ బస్సు సేవలను విజయవాడలో ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని విజయవాడ ట్రాఫిక్ విభాగం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ షేరీన్ బేగం అధికారికంగా ప్రారంభించారు.బ్రీత్ బెటర్,ట్రావెల్ బెటర్ అనే చిరు పొత్తం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా షేరీన్ బేగం మాట్లాడుతూ, ప్రయాణికుల >>2

# ఉగాదికి జాబ్ క్యాలెండర్

**విజయవాడ మార్చి14 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఉగాది సందర్భంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయడానికి సిద్ధమవుతోంది. మొత్తం 10000 పోస్టులు మూడు సంవత్సరాల్లో దశలవారీగా భర్తీ చేయాలని ప్రణాళిక రూపొందించారు. ప్రతిపాదిత పోస్టులకు గమనిస్తే పాఠశాల విద్య,ఇంటర్‌విద్యారంగంలో 3000పోస్టులు ఎస్సై, కానిస్టేబుళ్లు-3000, విశ్వవిద్యాలయ సహాయఆచార్యులు-1500, ఏఇపోస్టులు-500,సంక్షేమ వసతిగృహాల వార్డెన్లు -200,అటవీశాఖ-100, స్టాటిస్టిక్స్ >>2



పోలీస్, విజిలెన్స్ సమన్వయ శాఖల అధికారుల సమావేశంలో పాల్గొన్న మంత్రులు పయ్యావుల, అచ్చెన్నాయుడు

# గ్యాస్‌పై ఆందోళన వద్దు

## కొరత సమస్య లేకుండా పటిష్ట చర్యలు

### మంత్రుల బృందం, అధికారుల నిరంతర పర్యవేక్షణ

### ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**విజయవాడ,మార్చి 14.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వంట గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజలకు ఇబ్బంది లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని, మంత్రుల బృందం (జీవోఎం) నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తోందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శనివారం కానూరులోని పౌర సరఫరాల రాష్ట్ర కార్యాలయంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కింజరాపు అచ్చెన్నాయుడు, వర్చువల్‌గా నాదెండ్ల మనోహర్, పౌర సరఫరాలు, సమాచార, పౌర సంబంధాలు, పోలీస్, విజిలెన్స్ తదితర సమన్వ య శాఖల అధికారులతోపాటు ఐవోసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ తదితర ఆయిల్ అండ్ గ్యాస్ కంపెనీల ప్రతినిధులతో >>2




# రేపటి నుంచి ఒంటిపూట బడులు

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పాఠశాలలకు ఈ నెల 16వ తేదీ నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి. విజయరామరాజు విడుదల చేశారు. అన్ని యాజమాన్యాల పాఠశాలలు ఉదయం 7.45గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పాఠశాలలు నిర్వహించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ, >>2

# వేసవి తీవ్రతపై యాక్షన్ ప్లాన్




శనివారం వేసవి రక్షణ చర్యల సన్నద్ధతపై అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి సత్యకుమార్

### అవేర్ ద్వారా వివిధ ప్రాంతాల్లో అప్రమత్తం

### 1.71 కోట్ల ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధం

### వైద్యులకు శిక్షణ కార్యక్రమాలు: మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి తీవ్రత అంచనాలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. రాష్ట్రంలో క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు ఆధారంగా రూపొందించిన సమ్మర్ యాక్షన్ ప్లాన్- 2026పై ఉన్నతాధికారులతో మంత్రి సత్యకుమార్ చర్చించారు. వేసవి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను అప్రమ్మత్త చేయడం, వడ దెబ్బకు గురైతే సదరు లక్షణాలను వెన్వెంటనే గుర్తించి సకాలంలో వైద్యులను సంప్రదించేలా అవగాహన కల్పించడం, ఇలాంటి కేసుల్లో చికిత్స ఎలా అందించాలన్న దానిపై వైద్యులు, పారా మెడికల్ సిబ్బందికి వర్చువల్ విధానంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుండడం, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ నుంచి వస్తున్న సలహాలు, సూచనలు, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, రాష్ట్రంలోని పరిస్థితులపై వంటి అంశాల గురించి వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్, డైరెక్టర్ ఆఫ్ సెకం డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధర్ బాబు, ఇతర అధికారులతో మంత్రి చర్చించారు. ఈ అంశాలపై మంత్రి సత్యకుమార్ కార్యాలయం ఓ సమాచార పత్రం విడుదల చేసింది. అవేర్ ప్లాటుఫామ్ ద్వారా రానున్న 4 నుంచి 5 రోజుల్లో వేసవి తీవ్రత ఎలా ఉంటుందన్న సమాచారం తెలుసుకునేవిధంగా ఏర్పాట్లు జరిగాయి. వాతావరణం >>2



# తమిళ సినీగేయ రచయిత వైరముత్తుకు జ్ఞానపీఠ్

**చెన్నై, మార్చి 14:** సాహితీ పురస్కారాల్లో అత్యున్నతమైన జ్ఞానపీఠ్ పురస్కారం 2025 సంవత్సరానికిగాను తమిళ సినీ గేయ రచయిత వైరముత్తుపేరును ఎంపిక కమిటీ శనివారం ప్రకటించింది. ముఖ్యమంత్రి స్టాలిన్, రాజ్యసభ సభ్యుడు కమల్‌హసన్ తదితరులు సోషల్‌మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. తేని జిల్లా మేట్టూరులో 1953 లో జన్మించిన వైరముత్తు కళాశాల >>2

# త్వరలో బిసి రక్షణ చట్టం అమలు

## మంత్రి సవిత



శనివారం మీడియా సమావేశంలో మంత్రి సవిత

### వెనుకబడిన వర్గాల ధన, మాన, ప్రాణ రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్న మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర

### విజయవాడలో బిసి మంత్రుల భేటీ

### వర్చువల్‌గా పాల్గొన్న మంత్రులు వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, సత్యకుమార్

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 138 వెనుబడిన తరగతుల కులాల ధన, మాన, ప్రాణాలకు రక్షణ కల్పించేలా బీసీ రక్షణ చట్టం రూపొందిస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు.త్వరలోనే ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నామన్నారు. బీసీలను కులం పేరుతోగాని, వృత్తి పేరుతో గాని దూషించినా, సాంఘిక బహిష్కరణలకు >>2



15-3Pg2exHMNWJQE 2_15-3Pg2exHMNWJQE.qxd 15/Mar/26 12:03 AM Page 1





శనివారం హైదరాబాద్‌లో తెలంగాణ డి.సిఎం భట్టి నివాసానికి వెళ్లి కొత్త దంపతులను ఆశీర్వదిస్తున్న సిఎం చంద్రబాబు

# ఇరాన్‌లోని ఖర్గ్ ఐలాండ్ ధ్వంసం

**టెహ్రాన్/జెరూసలెం/వాషింగ్టన్, మార్చి 14:** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు మూడోప్రపంచ యుద్ధం స్థాయికి పోతున్నాయి. ఎవరికి వారు తమ తగ్గేదేలేదంటూ వారివారి ఆయుధసామర్థ్యం చూపిస్తున్నారు. ఇందులోభాగంగానే ముందుగానే హెచ్చరించినట్లు అమెరికా ఇజ్రాయెల్‌సేనలు ఖర్గ్ ఐలాండ్‌లోని ఇరాన్‌చమురుక్షేత్రాలపై దాడులుచేసాయి. ఇరాన్‌కు గుండెకాయలాంటిప్రాంతాన్ని ధ్వంసంచేసామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పిన కొద్దిసేపటికే ఇరాన్ సౌదీలోని అతిపెద్ద చమురుశుద్ధి కేంద్రంపై దాడులుచేసింది. యుద్ధంప్రారంభించినప్పటినుంచి ఇప్పటివరకూ 10వేలకుపైగా అమెరికా డ్రోన్లు యుద్ధంలోప్రయోగించినట్లు ఆదేశం చెపుతోంది. ఖర్గ్ ఐలాండ్‌పై దాడికి ప్రతీకారం ముందెన్నడూ చవిచూడని విధంగా ఉంటుందని ఇరాన్‌కూడా హెచ్చరించింది. అమెరికాతో సంబంధం ఉనన చమురుకంపెనీల మౌలికవసరులన్నింటినీ తుడిచిపెట్టేస్తామని ఇరాన్‌ప్రకటించింది. అలాగే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని అత్యంత రద్దీగా ఉండే మూడు నౌకాశ్రయాలను ఖాళీచేసి వెళ్లిపోవాలని ఇరాన్ హెచ్చరించింది. అంతేకాకుండా ఇపుడు ముప్పేటదాడిని చేయాలని అమెరికా మరో అతిపెద్దనౌకను ఇరాన్‌కు సమీపంలోని సముద్రజలాల్లోకి పంపిస్తోంది. భూతల దాడులకు సైతం ప్రణాళికలు వేస్తోంది. ఈవారంలోనే మరింత ఉగ్రరూపంతో దాడులుచేస్తామని, ఇరాన్‌ను పూర్తిగా ధ్వంసంచేయడమే మా లక్ష్యం అని అటు అమెరికా, ఇటు ఇజ్రాయెల్‌రెండుదేశాలు పేర్కొంటున్నాయి. ఇందుకోసం అత్యాధునిక క్షిపణులు వినియోగించే ఎఫ్35బి వంటి విమానాలను తెస్తోంది. యుఎస్ఎస్‌ట్రిపోలీని కూడా సిద్ధంచేస్తోంది. ఇప్పటికే ఈ నౌకతోపాటు అబ్రహాంలింక్ అరేబియా సముద్రంలో ఉంది. గెరాల్డ్ ఆర్‌ఫోర్డ్ రెడ్‌సీలో ఉంది. ఇపుడు యుఎస్ఎస్ ట్రిపోలీకూడా ఈప్రాంతానికిచేరుకోవడంతో గగనతలంనుంచి, సముద్ర మార్గంలోను భూతల దాడులతో అమెరికా ఇరాన్‌ను మట్టుబెట్టాలన్న యోచనతో ఉంది. ఇదిలా ఉంటే బ్రిటన్, చైనా, ఫ్రాన్స్, జపాన్, దక్షిణకొరియా వంటి దేశాలు తమ యుద్ధనౌకలను హార్మూజ్‌జలసంధికి పంపించాలని, తమనౌకలు ఇప్పటికే అక్కడకు చేరుకుంటున్నాయని, సైనికచర్యతో హార్మూజ్ జలసంధిని పునరుద్ధరించి చమురురవాణాకు ఆటంకాలను తొలగించాలని ట్రంప్‌పిలుపునిచ్చారు.

**ముజ్తబా ఖమైనీ ఆచూకి చెపితే 92కోట్లు బహుమతి**

ఇదిలా ఉంటే ఇరాన్ సుప్రీం కమాండర్ ముజ్తబా ఖొమైనీ ఆచూకి చెపితే పదిమిలియన్ డాలర్ల బహుమానం ఇస్తామని అమెరికా రక్షణ మంత్రి పీటర్ హెగ్సెత్‌ప్రకటించారు. ఇప్పటికే తీవ్రంగా గాయపడినట్లు మాకు సమాచారం ఉందని రహస్యప్రాంతంలో చికిత్స పొందుతున్నట్లు మా ఏజెన్సీలనుంచి సమాచారం అందిందని రక్షణ మంత్రి తెలిపారు.

**అమెరికా ఎంబసీలపై ఇరాన్ దాడులు**

నార్వేలోని ఓస్లో ఎంబసీపైనా, కువైట్, సౌదీల్లోని అమెరికా ఎంబసీ, ఇరాక్‌లోని దౌత్య కార్యాలయాలు, మిలిటరీ బేస్‌లపై దాడులుచేసిన ఇరాన్ ఇపుడు తాజాగా ఆఫ్ఘనిస్తాన్‌లోని అమెరికా దౌత్యకార్యాలయంవైపు కూడా దాడులుచేసింది. బాగ్దాద్‌లో అత్యంత భద్రతతో ఉన్న ఈ కార్యాలయంపై దాడిచేయడంతో అమెరికా సైతం విస్తుపోయింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని మాత్రం తెలిసింది. మరోపక్క ఇరాన్ జరుపుతున్న క్షిపణి దాడుల్లో ఐదు అమెరికా రీఫ్యూయెలింగ్ విమానాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి.

**భారత్‌పట్ల ఇరాన్ సానుకూల వైఖరి**

ఇదిలా ఉంటే హార్మూజ్‌జలసంధి మీదుగా భారత్‌నౌకలు ప్రయాణించేందుకు ఇరాన్ అనుమతించింది. ఇప్పటికే మూడు నౌకలు జలసంధిని దాటితే మరో రెండు నౌకలు తాజాగా శనివారం కూడా హార్మూజ్‌జలసంధిమీదుగా భారత్‌కు వస్తున్నాయి. ఆదిసోమవారాల్లో గుజరాత్ కాండ్ల రేవుకు చేరుకుంటాయని అధికారులు పేర్కొంటున్నారు.



ఇజ్రాయెల్ వైమానిక దాడితో బీరుట్ శివారులోని హారెట్ హ్రీక్‌లో నేల మట్టమైన భవనాలు

# ఎన్డీయే కూటమిలోకి టివికెను లాగాలని చర్చలు

## బిజెపి అగ్రనాయకత్వం నేతృత్వంలో చర్చల అజెండా

**చెన్నై, మార్చి 14:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేళ రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల నగారా మోగకముందే రాష్ట్రంలో రాజకీయ వేడి రాజుకుంది. ఇదే సమయంలో దళపతి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కజగం(టివికె) పార్టీపై అందరి ఫోకస్ పడింది. ఈ క్రమంలో విజయ్‌ను తమ కూటమిలోకి ఆహ్వానించేందుకు బీజేపీ పావులు కదుపుతున్నట్లు వస్తున్న వార్తలు ఇప్పుడు సంచలనంగా మారాయి. సినీ గ్లామర్‌తో పాటు భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న విజయ్ పార్టీని తమ కూటమిలోకి తెచ్చుకునేందుకు భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లుతెలుస్తోంది. విజయ్‌తో చర్చలు జరపడానికి బిజెపి అగ్రనాయకత్వం వివిధ మార్గాల్లో ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో ఒక రాష్ట్రానికి చెందిన ఉప ముఖ్యమంత్రి కీలక మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. విజయ్ ఇమేజ్ ద్వారా తమిళనాడులో పాగా వేయాలని భావిస్తున్న బీజేపీ ఓట్ల శాతాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా ఈ ఆపరేషన్ చేపట్టినట్లు తెలుస్తోంది. పార్టీని ప్రకటించిన సమయంలో విజయ్ కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. తాము ఎవరితోనూ పొత్తు పెట్టుకోమని, ప్రజలకు స్వతంత్ర ప్రత్యామ్నాయంగా నిలుస్తామని అప్పట్లో ప్రకటించారు. మరి ఇప్పుడు ఉన్నట్లుండి బీజేపీతో చేతులు కలిపితే తన స్వతంత్ర గుర్తింపు దెబ్బతింటుందని విజయ్ భావిస్తున్నట్లు సమాచారం. విజయ్ సన్నిహితులు, రాజకీయ సలహాదారులు ఎన్డీఏ కూటమిలో చేరడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. చిన్న పార్టీలు పెద్ద కూటముల్లో చేరితే వాటి అస్తిత్వం కనుమరుగవుతుందన్నది వారి ప్రధాన భయంగా సమాచారం. ప్రారంభ దశలోనే పొత్తు పెట్టుకుంటే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని మరికొందరు హెచ్చరిస్తున్నట్లు జోరుగా చర్చించుకుంటున్నారు. తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు చాలా తక్కువ మెజారిటీతో మారుతుంటాయి. కేవలం 2 శాతం ఓట్లు అటు ఇటు అయినా అధికారం తారుమారయ్యే అవకాశం ఉంది. అందుకే విజయ్ వైపు ఉన్న భారీ యువత ఓటు బ్యాంకును తమ వైపు తిప్పుకుంటే డిఎంకె కు గట్టి పోటీ ఇవ్వొచ్చని బీజేపీ వ్యూహకర్తల ప్లాన్‌గా చెబుతున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే లోపు విజయ్ తన రాజకీయ పంథాను స్పష్టం చేసే అవకాశం ఉందని సమాచారం. దళపతి నిర్ణయం తమిళనాడు భవిష్యత్తును ఎలా మారుస్తుందన్నదే ఇపుడు రాజకీయ వర్గాల్లో విస్తృత స్థాయి చర్చకు బీజంవేసింది.

# ఆటో-కారు ఢీ: ఇద్దరు మృతి

**కావలి (నెల్లూరు), మార్చి 14, ప్రభాతవార్త :** పొట్టకూటి కోసం కూలిపనులకు వెలుతూ మృత్యువు వెంటాడడంతో ఎనిమది మంది కూలీలతో వెలుతున్న ఆటోని ఊలవపాడు మండలం వీరేపల్లి మోచర్ల మధ్యలో జాతీయ రహదారిపై వెనుక నుండి కారు అతివేగంగా ఢీ కొనడంతో ఏకసిరి రాములు(46) అక్కడిక్కడే మృతి చెందగా ఏకశిరి వెంకయ్య(53) కావలి ఏరియా ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ మృతి చెందాడు. బాధితుల కథనం మేరకు వివారలిలావున్నాయి. వీరేపల్లి నుండి తెట్టుకు ఆటో డ్రైవర్ ఏడుమంది కూలీలు కూలిపనికి ఆటోలో వెలుతున్నారు. ఉలవపాడు మండలం వీరేపల్లి మోచర్ల మధ్యలో జాతీయ రహదారిపై కల్వర్లు మీద ఆటోని వెనుక నుంచి అతి వేగంగా కారు ఢీ కొట్టడంతో ఆటో కల్వర్టును ఢీ కొని కల్వర్టు పైనుంచి కిందపడిపోయింది. వెంటనే బాదితులను ఏరియా ఆసుపత్రికి తరలించారు. వీరిలో బాపట్ల అంజయ్య,ఏకసిరి నాగేశ్వరరావు, ఇండ్ల పొలయ్య, ఎస్‌డి సుల్తాన్ బాషా(ఆటోడ్రైవర్)లను మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించడం జరిగింది. మిగిలిన పొట్లూరు వెంకటేవ్వర్లు, చేవూరు మహేష్‌లకు ఏరియా ఆసుపత్రిలో వైద్యసేవలు అందించడం జరిగింది.

# కృత్రిమ కొరత సృష్టిస్తే కొరడా

>> కృతిమ కొరత రాకుండా అధికారులు శ్రద్ధ పెట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రస్తుతానికి ఎలాంటి ఇబ్బంది లేదని వివరించిన పౌరసరఫరాల శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ సీఎంకు వివరించారు.ఎల్పీజీ సహా వివిధ ఉద్యాన ఉత్పత్తుల మార్కెట్ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేయడానికి నిర్దేశించిన మంత్రులతో కమిటీ ఈ విషయంలో పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు. మంత్రుల కమిటీలో సభ్యులుగా నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్ లతో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారు.ఈ అంశంలో అధికారులతో తాము మాట్లాడుతున్నట్లు మంత్రులు సీఎం చంద్రబాబుకు వివరించారు. ఆర్టీజీఎస్ నుంచి ఆయా శాఖల అధికారుల నిరంతరం మానిటర్ చేస్తూ ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.పాఠశాలలు, ఆస్పత్రులకు అంతరాయం లేకుండా ఎల్పీజీ సరఫరా జరగాలని సీఎం చంద్రబాబు అధికారులకు ఆదేశించారు. ఈ విషయంలో మంత్రి వర్గ ఉప సంఘం పూర్తి నిఘా పెట్టాలన్నారు.ప్రస్తుతం ఎక్కడా కొరత లేదు. కేంద్రంతో మాట్లాడి ఇబ్బందులు రాకుండా చూడాలి.యుద్ధ ప్రభావంతో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తక్షణం చక్కదిద్దేదేలా చర్యలు తీసుకోవాల న్నారు.గుడ్లు, అరటి లాంటి ఉత్పత్తులకు ప్రత్యామ్నాయ మార్కెట్లను జిల్లా కలెక్టర్లు చూడాలన్నారు.ఎలాంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేలా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎల్పీజీ సిలిండర్లు బ్లాక్ మార్కెట్ కు వెళ్లకుండా నిఘా పెట్టాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో 1.61 కోట్ల డొమెస్టిక్ గ్యాస్ కనెక్షన్లు, 10 లక్షల కమర్షియల్ కనెక్షన్లు ఉన్నాయన్నారు. హెచ్ పీసీఎల్, ఐఓసీఎల్, బీపీసీఎల్ సహా వివిధ కంపెనీల నుంచి గ్యాస్ సరఫరా. అవుతుందన్నారు. రోజూ 4 వేల మెట్రిక్ టన్నుల గ్యాస్ డిమాండ్‌కు తగినట్లుగానే గ్యాస్ ఉందన్నారు. వివిధ గ్యాస్ కంపెనీల వద్ద ప్రస్తుతం 21505 మెట్రిక్ టన్నుల గ్యాస్ నిల్వలు ఉన్నట్లు ప్రభుత్వం వద్ద అధికారికంగా సమాచారం ఉందన్నారు.

# బస్సును ఢీకొట్టిన గూడ్స్ రైలు

## 15 మంది విద్యార్థులకు తీవ్రగాయాలు

**కరూర్, మార్చి 14:** తమిళనాడులోని కరూర్ జిల్లాలో శనివారం సాయంత్రం ఘోర రైలు ప్రమాదం చోటు చేసుకుంది. కరూర్ సమీపంలోని వెల్లియానై వద్ద ఒక ప్రైవేట్ కళాశాల బస్సును గూడ్స్ రైలు బలంగా ఢీకొట్టిన ఘటనలో 15 మందికి పైగా విద్యార్థులు గాయపడ్డారు. సుమారు 50 మంది విద్యార్థులతో వెళ్తున్న ఆ కళాశాల బస్సు, ఒక రైల్వే క్రాసింగ్ దాటే క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఆ రైల్వే క్రాసింగ్ వద్ద ఎటువంటి సిగ్నల్ వ్యవస్థ లేదా గేట్లు లేకపోవడమే ఈ దుర్ఘటనకు ప్రధాన కారణమని తెలుస్తోంది. ఇది సాధారణ రైల్వే లైన్ కాదని.. చెట్టినాడ్ సిమెంట్స్ సంస్థకు చెందిన ప్రైవేట్ రైల్వే లైన్ అని దక్షిణ రైల్వే అధికారులు వెల్లడించారు. వీరరాక్కియం - పాళయం మధ్య ఉన్న ఈ మార్గంలో సిమెంట్ క్లింకర్ రవాణా కోసం ఈ రైలును నడుపుతున్నారు. ఇక్కడ కొన్ని చోట్ల మానవ రహిత (అన్‌మ్యాన్డ్) లెవల్ క్రాసింగ్‌లు ఉన్నాయని వారు పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అప్రమత్తమై గాయపడిన విద్యార్థులను వేగంగా కాపాడి దగ్గర్లోని ఆసుపత్రులకు తరలించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాలను తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. కరూర్ జిల్లా ఎస్పీ జోష్ తంగయ్య ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ప్రమాద విషయం తెలుసుకున్న కరూర్ ఎమ్మెల్యే వి. సెంథిల్ బాలాజీ, ఎంపీ జోతిమణి ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు.



శనివారం శ్రీశైలమల్లన్నను దర్శించుకొన్న తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా దంపతులకు చిత్రపటాన్ని బహూకరిస్తున్న ఇఒ ఎం.శ్రీనివాసరావు

# మల్లన్న సేవలో తెలంగాణ గవర్నర్

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి14,ప్రభాతవార్త:** శ్రీశైలమల్లన్న దర్శనార్థమై శనివారంనాడు తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా సతీసమేతంగా స్వామిఅమ్మవార్ల దర్శనార్థం ఆలయం వద్దకు చేరుకున్నారు. వారికి ఆలయ రాజగోపురం వద్ద శ్రీశైలదేవస్థానం ఇఒ ఎం.శ్రీనివాసరావు, అర్చకులు, సాదర స్వాగతం పలికారు. అనంతరం స్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేదాశీర్వచనము వల్లించగా అర్చకస్వాములు తీర్థప్రసాదములు అందజేసారు. తదుపరి ఆలయ ఇఒ ఎం.శ్రీనివాసరావు శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదాలు ,స్వామిఅమ్మవార్ల చిత్రపటాన్ని బహూకరించారు.

# గ్యాస్‌పై ఆందోళన వద్దు

>> సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్‌పీజీ రోజువారీ అవసరాలు, సరఫరా స్థితిగతులతో పాటు భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. రియల్ టైమ్ డేటా విశ్లేషణ ఆధారంగా పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్.. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఉన్నతాధికారులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రజలు ఆందోళన చెందాల్సి న అవసరం లేదని ప్రధాని నేతృత్వంలో కేంద్రం, సీఎం నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రుల బృందంతో పాటు అధికారుల బృందాలు నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ పటిష్ట కార్యాచరణతో ముందుకెళ్తూ భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. వదంతులు నమ్మవద్దని కోరారు. గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ వాతావరణం కారణంగా, నౌకల రవాణాకు ఆటంకం వల్ల సరఫరా వ్యవస్థలో సమస్యలు ఉత్పన్నమయ్యాయని.. అయితే వ్యవస్థల పునరుద్ధరణకు, బలోపేతానికి, కొత్త మార్గాల అన్వేషణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కేంద్రం మార్గదర్శకాలతో రాష్ట్ర స్థాయిలో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇతర పెట్రోలియం ఉత్పత్తులను తగ్గించి, గ్యాస్ ఉత్పత్తిని పెంచాలని కేంద్రం దేశవ్యాప్త రిఫైనరీలను ఆదేశించిందని, దీనివల్ల ఉత్పత్తి 10 శాతం నుంచి 20 శాతం వరకు పెరుగుతుందని పేర్కొన్నారు.

**బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు:** విపత్కర పరిస్థితులను లాభార్జన కోసం ఉపయోగించుకోవాలనే తలంపుతో ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గౌరవ సీఎం ఆదేశాలతో ప్రత్యామ్నాయాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే హోటళ్లు, గ్యాస్ డీలర్లు తదితర అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. విపత్కర కాలంలో వివిధ రకాల వినూత్న ఆప్షన్లను ముందుకు తీసుకొస్తున్నారన్నారు. ప్రజల సలహాలు, సూచనలను కూడా స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 95 శాతం ఆన్‌లైన్ బుకింగ్‌లు జరుగుతున్నాయని, 88 శాతం వరకు ఓటీపీ ఆధారిత గ్యాస్ సిలిండర్ల డెలివరీలు జరుగుతున్నాయని, ఈ శాతాన్ని పెంచాలని సంస్థలకు సూచించామన్నారు. ఆర్‌టీజీఎస్ తో పాటు కలెక్టర్ల కార్యాలయాల్లోనూ ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# వేసవి తీవ్రతపై యాక్షన్ ప్లాన్

>> కేంద్రాల ద్వారా అందే సమాచారం ఆధారంగా ఏ ప్రాంతాల్లో వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నదో గుర్తిస్తారు. ఈ సమాచారాన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులకు అందుబాటులో ఉంటుంది. దీనికి అనుగుణంగా వీరు చర్యలు తీసుకుంటారు. 27 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 32 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉష్ణోగ్రత నమోదు జరిగితే...దానిని ఖిహెచ్చరిక (కాషన్)గా గుర్తిస్తున్నారు. 33 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 41 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉష్ణోగ్రత నమోదైతే దానిని అపాయం ఉన్నట్లు, 42 నుంచి 54 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉష్ణోగ్రత నమోదైతే దానిని మరింత అపాయంగా అవేర్ డిజిటల్ ప్లాటుఫాంలో గుర్తిస్తారు. గతంలో (హిస్టారికల్ డేటా ఆధారంగా) ఉష్ణోగ్రతల నమోదు ఆధారంగా కూడా జాగ్రత్తలు తీసుకునేందుకు అవేర్ డిజిటల్ ప్లాటుఫారమ్ కూడా ఉపయోగిస్తున్నారు. సీజనల్ వ్యాధులను రియల్ టైమ్‌లో పర్యవేక్షించి, వ్యాధులు వ్యాప్తిచెందకుండా చర్యలు తీసుకునేందుకు ఆర్టీజీఎస్లోని అవేర్ (అడ్వాన్స్ వార్నింగ్ అడ్వైయిజరీ ఫర్ రిసిలియెంటు ఎకోసిస్టమ్) సేవలను ఇప్పటికే వైద్య, ఆరోగ్య శాఖ వినియోగించుకుంటోంది. గత పదేళ్ల కాలంలో రాష్ట్రంలోని ఏయే జిల్లాల్లో, మండలాల్లో వేసవి తీవ్రత ఎక్కువగా ఉందో మ్యాపింగ్ ద్వారా తెలుసుకునేలా ఏర్పాటుచేశారు. ఐహెచ్ఐపీ పోర్టల్ ద్వారా రోజువారీ డేటా సేకరణ నిర్వహిస్తూ రియలుటైం మానిటరింగ్ చేస్తున్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సర్వైలెన్స్ ఆఫీసర్స్, ఎపిడిమియాలజిస్టులు, ఎన్.సి.డి. ప్రోగ్రాం ఆఫీసర్లకు సమ్మర్ యాక్షన్ ప్లాన్2026 గురించి వర్చువల్ విధానంలో వివరించారు. కేసు తీవ్రత అనుసరించి ఉన్నత చికిత్స నిమిత్తం ఉన్నతస్థాయి ఆసుపత్రులకు 108 అంబులెన్సుల ద్వారా తరలించేలా ప్రణాళికలు సిద్ధంచేశారు. ఓఆర్ఎస్ (ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్) ప్యాకెట్లు 1,71,66,381) అన్ని ఆసుపత్రుల్లో సిద్ధంచేశారు. పీహెచ్సీల్లో 50,74,423, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో 16,77,787 చొప్పున ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉన్నాయని మంత్రి సత్యకుమార్ తెలిపారు. అవసరాలకు తగ్గట్లు ఐవీ ఫ్లూయిడ్స్ కూడా సిద్ధంచేసినట్లు చెప్పారు. గర్భిణులు, వృద్ధులు, శిశువులు, నిర్మాణ రంగం కూలీలు, గ్రానైటు, నరేగా వర్కర్స్, ట్రాఫిక్ పోలీసులు, వేసవి తీవ్రతకు ప్రభావితమయ్యే ఇతర రంగాల వారికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని జిల్లా అధికారులను మంత్రి ఆదేశించారు.

**రాష్ట్రంలో ఇప్పటి వరకు నమోదు వివరాలు:** రాష్ట్రంలో 2023లో 833, 2024లో 4,444, 2025లో 5,154 చొప్పున కేసుల నమోదు జరిగింది. 2025లో అత్యధికంగా ఏలూరు జిల్లాలో 1,284, కృష్ణా 1,214, విశాఖ1,089, కడప325, పల్నాడు జిల్లాలో 268 చొప్పున వడదెబ్బ కేసుల నమోదయ్యాయి. వేసవి తీవ్రత రాయలసీమ, సముద్రతీర ప్రాంతాల్లో ఎక్కువగా ఉంది. 2025లో కోనసీమలో అత్యధికంగా 47.7 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత నమోదైంది.

# త్వరలో బిసి రక్షణ చట్టం అమలు

>> పాల్పడినా గాని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత నేతృత్వంలో శనివారం నిర్వహించిన బీసీ రక్షణ చట్టం భేటీలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ పాల్గొన్నారు. మంత్రులు వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, సత్యకుమార్ యాదవ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. బీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన అన్నీ హామీలను నెరవేరుస్తున్నామని, ఈ నేపథ్యంలో త్వరలోనే బీసీ రక్షణ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నామని తెలిపారు.

చట్టం రూప కల్పనకు తుది రూపు ఇవ్వడానికే బీసీ మంత్రులతో కీలక భేటీ నిర్వహించామన్నారు. ఇది వరకే రెండు పర్యాయాలు బీసీ మంత్రులు సమావేశమయ్యామన్నారు. ఇప్పటికే బీసీ చట్టం ముసాయిదా కూడా సిద్ధం చేశామన్నారు. 138 కులాలకు చెందిన బీసీలను కులం పేరుతోగాని, వృత్తి పేరుతో గాని దూషించినా, సాంఘిక, ఆర్థిక బహిష్కరణలు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బీసీల ధన, మాన, ప్రాణాలకు భరోసా కల్పించేలా బీసీ రక్షణ చట్టాన్ని పటిష్టంగా రూపొందిస్తున్నామన్నారు. 15 రకాల వేధింపులకు శిక్షలు రూపొందిస్తున్నామన్నారు. బీసీ మంత్రుల భేటీ వివరాలు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించామన్నారు. దేశంలనే తొలిసారిగా ఏపీలో బీసీ రక్షణ చట్టం అమలు చేయబోతున్నామన్నారు. బీసీ రక్షణ చట్టం డ్రాఫ్ట్ పై బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అభిప్రాయాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 5 జోన్లో ఉన్న బీసీ సంఘాలు, ప్రతినిధుల అభిప్రాయాలు కూడా తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించామన్నారు. త్వరలోనే బీసీ రక్షణ చట్టం అమలు చేయనున్నామని స్పష్టం చేశారు. బీసీలకు గౌరవ ప్రదమైన జీవనం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. బీసీలను అన్ని రంగాల్లో ముందు నిలపాలన్నదే కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు సంకల్పమని మంత్రి సవిత తెలిపారు.

మంత్రులు అచ్చెన్న, కొల్లు రవీంద్ర అంతకుముందు నిర్వహించిన భేటీలో బీసీ చట్టం రూప కల్పనలో తీసుకున్న జాగ్రత్తలు, నిపుణులు సూచనలు గురించి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ వివరించారు. కేంద్ర అడ్వకేట్ జనరల్, జాతీయ బీసీ కమిషన్ సలహాలు సూచనలను కూడా ఏపీ బీసీ రక్షణ చట్టం రూపకల్పనలో పరిగణలోకి తీసుకున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రులు కొల్లు రవీంద్ర, కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, బీసీ చట్టానికి తుదిరూపు ఇచ్చే క్రమంలో రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలతోనూ చర్చించాలన్నారు.

ఎటువంటి వివాదాలకు తావివ్వకుండా బీసీ రక్షణ చట్టం రూపొందించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి మంత్రులు వాసం శెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, సత్య కుమార్ యాదవ్, లా జా యింట్ సెక్రటరీ వెంకటేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లికార్జున, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఒంటిపూట బడులు

>> ఎయిడెడ్. గుర్తింపు పొందిన, ప్రైవేటు పాఠశాలలు కచ్చితంగా ఒంటిపూట బడులు నిర్వ హించాలని ఆదేశించారు. పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా విద్యార్థుల రక్షణ కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రతి పాఠశాలల్లో మంచినీటి వసతి అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు.

# వైరముత్తుకు జ్ఞానపీఠ్

>>విద్యార్థిగా ఉన్నపుడే రాసిన వైకరై మేఘంగళ్ కవితాసంకలనం అప్పట్లోనే ఓ మహిళా కళాశాలకు పాఠ్యాంశంగామారింది. ప్రభుత్వ అధికార భాషా కమిషన్‌లో పనిచేస్తున్నపుడు 1980లో దర్శకుడు భారతీరాజా చిత్రం నిళల్గళ్ ద్వారా సినీగేయరచయితగా తమిళ చిత్ర పరిశ్రమలో ప్రవేశించారు. కవితలు, నవలలు తదితర సుమారు 40 పుస్తకాలు సినిమాల్లో సుమారుగా 7500పాటలురాసారు. సాహిత్యఅకాడమీ, సాధన సమ్మాన్, పద్మశ్రీ, పద్మభూషణ్ వంటి పురస్కారాలు ఆయన్ను వరించాయి. రాష్ట్రానికి చెందిన అఖిలన్, జయకాంతన్‌లు అందుకున్నారు.

# ఉగాదికి జాబ్ క్యాలెండర్

>> అధికారులు -200, గ్రూప్1-100, గ్రూప్ 2- 500. మూడు సంవత్సరాల్లో దశలవారీగా భర్తీ జరుగుతుందన్నారు. ప్రతి ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేసే ప్రణాళిక. యువతకు పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు రానున్నాయన్నారు.

# తొలి 'ఎక్యుఐ' స్మార్ట్ బస్సు

>> ఆరోగ్యం దృష్ట్యా బస్సు లోపలి గాలి నాణ్యతను మెరుగుపరచడం ఈ సేవల ప్రధాన లక్ష్యమని తెలిపారు.

ఇంట్రసిటీ సంస్థ నిర్వహించిన అంతర్గత అధ్యయనాల ప్రకారం, ఇంటర్‌సిటీ బస్సుల కేబిన్‌లో గాలి కాలుష్యం ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన ప్రమాణాల కంటే రెండు నుంచి మూడు రెట్లు అధికంగా ఉండే అవకాశం ఉందని వెల్లడైంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఏక్యూ ఐ సాంకేతికతను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ సేవల పైలట్ పరీక్షల సమయంలో ప్రయాణంలో పి ఎం 2.5 స్థాయిలను సుమారు 40 యూజీ /ఐవద్ద, అంటే ప్రయాణ సమయమంతా 90 శాతం కంటే ఎక్కువ కాలం నియంత్రణలో ఉంచగలిగినట్లు సంస్థ వెల్లడించింది. ఇది దేశంలోని అనేక ప్రధాన నగరాల్లోని బాహ్య గాలి నాణ్యత కంటే గణనీయంగా శుభ్రమైనదని పేర్కొన్నారు. విజయవాడ-బెంగళూరు మార్గాల్లో ప్రయాణించే ప్రయాణికులు ఇంట్రసిటీ యాప్ లేదా వెబ్‌సైట్‌లో ట్యాగ్ ద్వారా ఈ ప్రత్యేక బస్సులను బుక్ చేసుకోవచ్చన్నారు. ప్రయాణ సమయంలో బస్సులోపల నిజసమయ రీడిం గ్‌లు బస్సులోని డిస్‌ప్లే స్క్రీన్‌లలో మొబైల్ యాప్‌లో కూడా చూపబడతాయని తెలిపారు.

## వారం - వర్జ్యం

15-03-2026, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, కృష్ణపక్షం, పూర్వాభాద్ర కార్తె
ఏకాదశి ఉ.9.14
శ్రవణ తె.5.55
వర్జ్యం : ఉ.10.00-11.38
దు.సా.4.38-5.26
శుభసమయం : ఉ.6.30-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** ప్రధానమైన కార్యక్రమాలను నిర్వహించడానికి కావలసిన ధనమును వ్యయ ప్రయాసల కోర్చి సమకూర్చు కోగలుగుతారు

**వృషభం:** పదే పదే పదుగురి సలహాలు తీసుకుంటారు. మీకు తోచినదే చేస్తారు. జీవిత భాగస్వామి తోడ్పాటు లభిస్తుంది.

**మిథునం:** సంతాన క్షేమం మానసిక ప్రశాంతతను ఇస్తుంది. ఉద్యోగములకు అవసరమైన ఆధునిక సామాగ్రిని ఏర్పరచుకుంటారు.

**కర్కాటకం:** ఎంత ప్రశాంతంగా ఉన్నా ఓర్పు సహనాలకు అది పరీక్ష పెట్టే రీతిలో శతృవర్గము రెచ్చగొడతారు. వస్త్రలాభం.

**సింహం:** ముఖ్య విషయం కాస్త చికాకు కలిగించినా అంతిమ విజయం మీదే అవుతుంది. డాక్యుమెంట్సులో అవసరమైన మార్పులు.

**కన్య :** అసాధ్యమనుకున్న కార్యక్రమాలలో సైతం కొంత పురోభివృద్ధి సాధించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తారు.

**తుల :** సంతాన విద్యా విషయవ్యవహారాలకు కావలసిన వనరులను సమకూర్చు కుంటారు. బంధువులతో వివాదాలు తప్పవు.

**వృశ్చికం:** అన్ని విషయాలలో చాలా నిదానంగా, నింపాదిగా వ్యవహరిస్తారు. శత్రువుల వ్యూహములను భగ్నం చేస్తారు.

**ధనుస్సు:** అప్పు చేయకపోవటమే పొదుపుకు తొలిమెట్టు అని దృఢ నిశ్చయానికి వస్తారు. వ్యాపార లావాదేవీలు అనుకూలం.

**మకరం:** తొలిమెట్టు అని దృఢ నిశ్చయానికి వస్తారు. దైవము మీద భారము వేసి, శక్తి సామర్థ్యములను నమ్ముకుంటారు. అందువలన లాభపడతారు.

**కుంభం:** ప్రత్యర్థి వర్గము వారు ఉద్యోగములో మీ స్థానమునకు చలనములను తెచ్చే యత్నములను చేస్తారు. ఋణాలు తీరుస్తారు.

**మీనం:** వాడీలను, చిల్లర స్థాయి ప్రచారములను ధైర్యముగా ఎదుర్కొంటారు. ఆర్థిక పరిస్థితులు మెరుగుదల దిశలో పయనిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

15-03Pg3exHMNWJQETPR 3 VJA_15-03Pg3exHMNWJQETPR.qxd 15/Mar/26 12:36 AM Page 1



# జూన్ నాటికి ఎమ్మెల్యేల నివాసాలు పూర్తి

## అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు: మంత్రి నారాయణ



గ్రామ సభలో ప్రసంగిస్తున్న మంత్రి పి. నారాయణ

**విజయవాడ,మార్చి 14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని ప్రాంతగ్రామాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఏపీ పురపాలక,పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. అభివృద్ధి పనులు ప్రారంభించిన 6 నెలల్లో పూర్తి చేస్తామన్నారు. అండర్ గ్రౌండ్ వాటర్, వీధి దీపాలు, సిమెంట్ రోడ్లు వేస్తాం. రాజధాని నిర్మాణంలో ప్రస్తుతం 30 వేలమంది కార్మికులు పని చేస్తున్నారు. ఈ సంవత్సరం జూన్ నాటికి అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాసాలు పూర్తి చేస్తామన్నారు.2028 డిసెంబర్ నాటికి ఐకానిక్ భవనాలు పూర్తి అవుతాయి." రాజధాని గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలు వాడీవేడిగా సాగాయి. తుళ్లూరు మండలం అనంతవరం, నెక్కల్లులో గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, సీఆర్డీఏ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.ఈ గ్రామ సభలలో రైతులు తమ సమస్యలను మంత్రి నారాయణ దృష్టికి తీసుకొచ్చారు. అనంతవరంలో గత కొంతకాలంగా గ్రామకంఠం సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నా అధికారులు స్పందించడం లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ కంఠం సమస్యలపై కమిటీ వేశామని నివేదిక రాగానే రైతులకు న్యాయం చేస్తామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. రాజధాని నిర్మాణ పనులను ప్రణాళిక ప్రకారం వేగంగా పూర్తి చేస్తామని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రాజధానికి వచ్చే రహదారులను ఆరు నెలల్లోగా రహదారి పూర్తి చేస్తామని మంత్రి నారాయణ అన్నారు. తుళ్లూరు నుంచి తాడికొండ వరకూ ఉన్న రోడ్డును ఆర్ అండ్ బీ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. తాడికొండ నుంచి రాయపూడి రోడ్డు చాలా అధ్వానంగా ఉందన్నారు. రాజధానిలో జోరుగా పనులు సాగుతుండటంతో భారీ వాహనాల వల్ల రోడ్డు దెబ్బ తింటున్నాయని మంత్రి నారాయణ చెప్పారు. రోడ్డు నిర్మాణానికి ఆర్ అండ్ బీ శాఖ ఇప్పటికే టెండర్లు పూర్తి చేసిందని వివరించారు. ఇప్పటికే రహదారి నిర్మాణానికి ఆర్ అండ్ బీ శాఖ టెండర్ల ప్రక్రియ పూర్తి చేశామన్నారు. ఆరు నెలల్లోగా రహదారి అందుబాటులోకి తెస్తామని మంత్రి వెల్లడించారు. మార్గ మధ్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాట్లు పనులు కూడా పరిశీలించారు. ఈనెల 16న 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరగనుంది. దీనికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరవుతారని చెప్పారు. తక్కువ సమయంలోనే విగ్రహ పనులు పూర్తి అయ్యేలా కృషి చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు దూండి రాకేశ్‌కు అభినందనలు తెలిపారు. రాజధాని అమరావతిలో ట్రంక్ రోడ్లు, ఎల్ పీఎస్ లేఔట్‌ల డెవలప్‌మెంట్, ఇతర భవనాల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. 30 వేల మంది కార్మికులు, సిబ్బంది, ఉద్యోగులు నిరంతరం పనులు చేస్తున్నారని మంత్రి నారాయణ చెప్పారు.



# ఓర్వలేకనే రాష్ట్ర ప్రభుత్వం విమర్శలు చేస్తోంది

**- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి యామినీ శర్మ**

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి సాధిస్తున్న విజయాలను జీర్ణించుకునే స్థితి వైసిపి ఉందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యామినీ శర్మ ఆరోపించారు. ఏపీలో కేవలం 20నెలలో అద్భుతాలను సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనపై వైసీపీ చేస్తున్న విమర్శలను తీవ్రంగా ఖండించారు.ఆమె మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో రాష్ట్ర అభి వృద్ధిని చూసి ఓర్చుకోలేక, ప్రజలను తప్పుదోవ పట్టించేలా వైసీపీ అధినేత జగన్ కుట్రలు పన్నుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై జగన్ అసత్య ప్రచారాలు చేస్తు న్నారని ఆమె విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా అప్పులు చేసి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సర్వనాశనం చేశారని యామినీ శర్మ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు తమ సొంత స్టిక్కర్లు వేసుకుని క్రెడిట్ కొట్టేయాలని చూశారని ఆమె ఆరోపించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా నిలుస్తోందని, ఇప్పటికైనా వైసీపీ నాయకులు సూపర్ సిక్స్ పథకాలపై, కూటమి పాలనపై అబద్ధాలు ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు. వైసీపీపై ప్రజలు పూర్తిగా విశ్వాసం కోల్పోయారని, అందుకే 11 సీట్లకు పరిమితం చేశారని అన్నారు.

# ప్రభుత్వ పరిశీలనలో జర్నలిస్టుల పెన్షన్ స్కీం

**- మంత్రి కొలను పార్థసారథి**

**విజయవాడ మార్చి 14 ప్రభాతవార్త ప్రతినిధి:** జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సమాచార, ప్రజా సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. త్వరలో జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన పలు పథకాలను ప్రభుత్వం ప్రకటించనున్నట్లు వెల్లడించారు. జర్నలిస్టు మిత్రులకు ఉగాది సందర్భంగా పురస్కారాలు అందజేయనున్నట్లు మంత్రి చెప్పారు. అలాగే జర్నలిస్టుల కోసం పెన్షన్ స్కీమ్ ప్రస్తుతం ప్రభుత్వ పరిశీనలో ఉందని పేర్కొన్నారు. వెటరన్ జర్నలిస్టులకు వారు కోరిన జిల్లాలో ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు మంత్రి పార్థసారథి జర్నలిస్టులకు త్వరలోనే శుభవార్త చెబుతామని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చించినట్లు మంత్రి వెల్లడించారు. త్వరలోనే జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన విధాన ప్రకటన చేస్తామని తెలిపారు.

# తల్లి, ఇద్దరు పిల్లలు ఆత్మహత్య

## కుటుంబ కలహాలే కారణం

**కర్నూలు, మార్చి 14, ప్రభాతవార్త :** భార్యాభర్తల మధ్య ఉన్న కలహాలు ఇద్దరు చిన్నారుల సహా తల్లి ఉసురు తీసింది. భార్యాభర్తల మధ్య ఉన్న గొడవలతో విసిగిపోయిన ఆ ఇల్లాలు తనువు చాలించాలనుకుంది.. అయితే తాను లేకపోతే తన పిల్లలను ఎవరు పోషిస్తారని అనుకుందో ఏమో వారిని కూడా తనతో పాటు తీసుకెళ్లింది. కర్నూలు నగల శివారులోని గార్గేయపురం లో జరిగిన ఈ దుర్ఘటన మనసులను కలచి వేస్తోంది. గార్గేపురం గ్రామానికి చెందిన మాదిగ రాజేశ్వరి (35), కి తెలంగాణలోని అలంపురం కు చెందిన రాజుతో ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. అప్పట్లో అన్యోన్యంగా ఉన్న కుటుంబంలో కలహాలు రేగాయి. దీంతో కొద్దిరోజులుగా రాజేశ్వరి భర్త నుంచి విడిపోయి గార్గేయపురంలో తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. ఆమె భర్త ప్రవర్తన కారణంగానే ఆ కుటుంబంలో గొడవలవుతున్నాయని రాజేశ్వరి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పూర్తిస్థాయిలో కారణం తెలియకపోయినా.. భార్య భర్తల మధ్య వివాదం తీవ్రమైంది. ఈ క్రమంలో గత వారంలో రాజేశ్వరి అలంపురంకు వెళ్లి అత్తింటి వారిని కలిసింది. తన కుటుంబం చక్కదిద్దాలని కోరినట్లు సమాచారం. అయితే అక్కడ ఆమెకు కావలసిన భరోసా లేకపోవడంతో తిరిగి పుట్టింటికి వచ్చింది. మళ్ళీ శుక్రవారం అలంపూర్ కు వెళ్తున్నారని పుట్టింట్లో చెప్పి పిల్లలను తీసుకొని వెళ్ళింది. ఉదయానికి చెరువులో ఆమె, ఆమె ఇద్దరు పిల్లలు సుకుమార్ (5), అబ్రహం (3) శవాలుగా తేలేరు. సమాచారము తెలుసుకున్న కర్నూల్ తాలూకా పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని చెరువులో నుండి చనిపోయిన వారి శవాలను బయటికి తీసి పోస్టుమార్టం నిమిత్తము కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. మృతురాలు తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



కోమటి జయరామ్‌ను అభినందిస్తున్న ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ నల్లాని రాజేశ్వరి

# కష్టం వచ్చినప్పుడు అండగా నిలిచేవాడు ధన్యుడు

**- సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి రమణ**

**విజయవాడ మార్చి 14 ప్రభాతవార్త ప్రతినిధి:** నలుగురిలో ఒక్కడిగా ఉండటంలో సహజమని,అవసరతల్లో తనతో పాటు మిగిలిన వారికి తోడుగా నిలిచేవాడు ధన్యుడని సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి రమణ అన్నారు అమెరికాలో ఏ తెలుగువాడికి కష్టం వచ్చినా జయరాం ముందుంటారని తెలిపారు.ఏపీ ప్రభుత్వ ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన కోమటి జయరాం అభినందన సభ ఘనంగా జరిగింది. విజయవాడలోని పోరంకి మురళీ రిసార్ట్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణతో పాటు పలువురు కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలు, హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ ఎన్.వి.రమణ మాట్లాడుతూ కోమటి జయరాం పడిన కష్టానికి గుర్తింపు లభించిందన్నారు. ఆయనతో ఉన్న స్నేహాన్ని గుర్తు చేసుకున్నారు. కేవలం ఉత్తర అమెరికాలోనే కాకుండా అనేక దేశాల్లో జయరాంకు అభిమానులు ఉన్నారన్నారు. అమెరికాలో ఏ తెలుగువాడికి కష్టం వచ్చినా జయరాం ముందుంటారని కితాబిచ్చారు. తెలుగుదేశం పార్టీతో ఆయనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. అమరావతి కోసం రైతులు ఉద్యమం చేస్తుంటే వారికి అనేక రకాలుగా సహాయం అందించారని, రాజధాని పోరాటానికి న్యాయ సహాయం చేశారని అన్నారు. సమాజ సేవ, మానవత్వం తదితర విషయాలను జయరాం నుంచి నేర్చుకోవాలని అక్కడున్నవారికి సూచించారు. మరిన్ని ఉన్నత పదవులు అందుకోవాలని ఆకాంక్షించారు. నేను 25 ఏళ్లు అమెరికాలో ఉన్నాను. నేను అమెరికా వెళ్లకముందే జయరాంకి మంచి పేరుంది. ఇండియా నుంచి ఎవరు వెళ్లినా జయరాం దగ్గరికి వెళ్తారు. తానాను ముందుకు తీసుకువెళ్లారు. కష్టకాలంలో తెదేపా జెండాను ఇతర దేశాల్లో రెపరెపలాడించారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను అనేక దేశాల్లో నిర్వహించారు. ఆయన్ను అభినందించేందుకు ఇవాళ అమెరికా నుంచి చాలా మంది వచ్చారు. ఎన్ఆర్ఐలు అంటే అమెరికాలో కంప్యూటర్ కీబోర్డు పట్టుకుంటారు. రాష్ట్రానికి ఏదైనా అవసరమైతే జెండా పట్టుకుంటారన్నారు. నిరంతరసేవలు స్ఫూర్తిదాయకమని ప్రముఖ సామాజికవేత్త, ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ నల్లాని రాజేశ్వరి అన్నారు ఈ సందర్భంగా కోమటి జయరాంకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి, జ్ఞాపిక ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. అనంతరం డాక్టర్ నల్లాని మాట్లాడుతూ, ప్రవాసాంధ్రుల వారధి కోమటి జయరాం అని ప్రశంసించారు. ఆయన పేరు తెలియని తెలుగు వారు ఉండరని, వ్యక్తిగా మొదలై ఒక శక్తిగా మారిన కోమటి జయరాం ప్రస్థానం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఎంతో సింపుల్ వుంటూ, అంతకంటే నిండైన వ్యక్తిత్వం.. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం ఆయనకే సాధ్యమన్నారు. ఆ వ్యక్తిత్వం వెనుక తన తల్లిదండ్రులు నేర్పిన పట్టుదల ఉందని, ఆ మనస్తత్వం వెనుక భవిష్యత్ తరాల గురించి ఆలోచన ఉందని పేర్కొన్నారు. సాయం కావాలంటే స్పందించే ఎమోషన్ ఉందని, ఇవన్నీ కలబోసిన అరుదైన వ్యక్తిత్వమే కోమటి జయరాం ప్రత్యేకత అన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా మైలవరం నియోజకవర్గంలోని వెల్వడం కోమటి జయరాం స్వగ్రామమని, కోమటి భాస్కర్ రావు, కమలమ్మ దంపతులకు మొదటి సంతానమని వివరించారు.

# దేశవ్యాప్తంగా 203 పంచకర్మ యూనిట్లు

## కేంద్ర మంత్రి ప్రతాప్‌రావు జాదవ్

**విజయవాడ,మార్చి 14,ప్రభాతవార్తప్రతినిధి:** నేషనల్ ఆయుష్ మిషన్ కింద, 2014-15 నుండి 202425 మధ్య రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చిన ప్రతిపాదనల ప్రకారం ఇప్పటివరకూ 203 ఇంటిగ్రేటెడ్ ఆయుష్ హాస్పిటల్స్ యూనిట్లను స్థాపించడానికి ఆమోదం తెలిపినట్లు కేంద్ర ఆయుష్ వ్యవహారాల మంత్రి ప్రతాప్‌రావు జాదవ్ తెలిపారు. పంచకర్మ కార్యకలాపాల కోసం జిల్లా ఆసుపత్రులలో ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక వైద్యం వివరాలు కోరుతూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు శుక్రవారం లోకసభలో కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. పంచకర్మ వైద్య కార్యకలాపాల కోసం ఆంధ్ర ప్రదేశ్ కు సంబంధించి కాకినాడ, విశాఖపట్నం జిల్లా ఆసుపత్రుల్లో నూతన భవనాలు నిర్మిస్తున్నామన్న కేంద్ర మంత్రి, వీటిలో 50 పడకలతో కూడిన థెరపీ గదులు ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కాకినాడలో భవన నిర్మాణం ఇప్పటికే పూర్తి కాగా, విశాఖలో నిర్మాణ దశలో ఉందని కేంద్ర మంత్రి జాదవ్ వివరించారు. ఈ పంచకర్మ యూనిట్లలో అందించే వైద్యం, రోగుల సంఖ్య వివరాలు కోరుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన మరో ప్రశ్నకు సమా ధానం ఇచ్చిన మంత్రి ఆయుర్వేద, హోమియోపతి, యోగా, నాచురోపతి వైద్యం అందిస్తారన్నారు.


राष्ट्रीय नाट्य विद्यालय NATIONAL SCHOOL OF DRAMA

సాంస్కృతిక మంత్రిత్వశాఖ భారత ప్రభుత్వం

నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా

(భారత ప్రభుత్వ, సాంస్కృతిక మంత్రిత్వశాఖ యొక్క ఒక స్వతంత్ర సంస్థ)

బహావాల్‌పూర్ హౌస్, భగవాన్ దాస్ రోడ్, న్యూఢిల్లీ-110001

ప్రవేశానికి ప్రకటన -2026

జాయింట్ ఎంట్రన్స్ పరీక్ష

నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఈ క్రింది కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- డ్రామటిక్స్ 2026-2029, న్యూఢిల్లీలో మూడు సంవత్సరాల డిప్లమో కోర్స్.
- ఒక సంవత్సరం సర్టిఫికెట్ కోర్స్ (2026-2027)లో
  - డ్రామటిక్ ఆర్ట్ గంగ్టోక్, సిక్కిమ్ వద్ద
  - థియేటర్ ఇన్ ఎడ్యుకేషన్ అగర్తాలా, త్రిపుర వద్ద
  - యాక్టింగ్ బెంగలూరు, కర్నాటక వద్ద
  - ఇండియన్ క్లాసికల్ థియేటర్ వారణాసి, యు.పి వద్ద

ప్రవేశ విధానం, దరఖాస్తు ఫారాలు మరియు నిబంధనావళి గురించిన పూర్తి సమాచారానికి దయచేసి NSD వెబ్‌సైట్ వీక్షించండి.

http://www.nsd.gov.in

లేదా

Http://www.onlineadmission.nsd.gov.in

డైరక్టర్
నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, న్యూఢిల్లీ.

cbc 09130/12/0018/2526




# సంప్రదాయబద్ధంగా నారా దేవాన్ష్ ధోతీ వేడుక

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, హిందుపురం ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణకు తెలుగువారి సంప్రదాయాన్ని అనుసరించి నూతన వస్త్రాలు(పంచెలు) పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. నారా లోకేష్, బ్రాహ్మణిల తనయుడు దేవాన్ష్ ధోతీ వేడుకను కుటుంబ సభ్యుల మధ్యలో సాధారణంగా, శాస్త్రీయంగా నిర్వహించారు. దేవాన్ష్‌కు తాతలు, అమ్మమ్మ, నాన్నమ్మల ఆశీస్సులు అమ్మానాన్నల మేన మామ ఆత్మీయతంగా ఆశీస్సులు అందజేసారు.


GOVERNMENT OF INDIA : MINISTRY OF DEFENCE
EX-SERVICEMEN CONTRIBUTORY HEALTH SCHEME,
STATION HQ (ECHS CELL), SECUNDERABAD
Ph.: 7382361574 | E-mail : echsstnhqsecbad@gmail.com

EMPLOYMENT NOTICE

1. ECHS Cell, Headquarters Telangana and Andhra Sub Area invites applications to engage Medical, Para-Medical & Non-Medical Staff on contractual basis for a period of 12 Months for ESMs and Widows of deceased soldiers and 11 Months for Civilian candidates at given locations of ECHS Polyclinics in Telangana and Andhra Pradesh.

| Appointment | Minimum Qualification | Salary (Rs) | Vac | Location of Vacancies |
|---|---|---|---|---|
| Medical Specialist | MD/MS in General Medicine | 1,30,000/ | 02 | Giddalur & Guntur |
| Medical Officer | MBBS | 95,000/- | 05 | Chittoor (02), Guntur, Karimnagar, Secunderabad-II |
| Dental Officer | BDS | 95,000/- | 04 | Anantapur, Giddalur, Kadapa, & Secunderabad-II |
| Dental A/T/H | Diploma in Dental Hygienist/Class-I DH/DORA Course (Armed Forces) | 36,500/- | 10 | Anantapur, Chittoor, Golconda, Guntur, Kadapa, Khammam, Mahabubnagar, Nellore, Secunderabad-I & Vijayawada |
| Pharmacist | B Pharmacy OR 10+2 with Science and Diploma in Pharmacy | 36,500/- | 05 | Eluru, Giddalur, Kurnool, Secunderabad-I & Sainikpuri |
| Lab Technician | B Sc (Medical Lab Tech (MLT) OR 10+2 with Science and Diploma in Medical Lab Tech (DMLT) | 36,500/- | 06 | Chittoor, Eluru, Giddalur, Kadapa, Kurnool & Nellore |
| Lab Assistant | DMLT/Class-I Lab Tech Course (Armed Forces) | 36,500/- | 04 | Giddalur, Guntur, Secunderabad-I & Sainikpuri |
| Nursing Assistant | BSc Nursing, GNM/ Diploma/Class-I Nursing Assistant Course Cert from (Armed Forces) | 36,500/- | 05 | Eluru, Guntur, Khammam, Nellore & Secunderabad-I |
| Physiotherapist | Diploma/Class-I Physiotherapist Course (Armed Forces) | 36,500/- | 02 | Guntur & Chittoor |
| Data Entry Operator/Clerk | Graduate/Class-I Clerical Trade (Armed Force) | 29,200/- | 01 | Secunderabad-I |
| Female Attendant | Literate | 21,800/- | 08 | Giddalur, Golconda, Karimnagar, Khammam, Kurnool, Nellore & Secunderabad - I & Secunderabad- II |
| Chowkidar | 8th Class or GD Trade for Armed Forces personnel | 21,800/- | 04 | Chittoor, Giddalur, Kadapa & Vijayawada |
| Driver | 8th Class/ Class-I MT Driver (Armed Forces) | 25,600/- | 04 | Golconda, Kurnool, Secunderabad-I & Vijayawada |
| Safaiwala | Literate | 21,800/- | 04 | Guntur, Kurnool, Nellore & Vijayawada |
| Peon | 8th Class or GD Trade (Armed Forces) | 21,800/- | 01 | Vijayawada |

PLEASE READ ALL INSTRUCTIONS CAREFULLY

**2) For Terms & Conditions, Application Form & Remuneration.** For qualifications, work experience and age limits, kindly see website www.echs.gov.in. Application Form can be downloaded from the website under **EMPLOYMENT OPPORTUNITIES.** For additional details, contact on Tele No **07382361574** & email ID : **echsstnhqsecbad@gmail.com** during working hours. Preference will be given to the Ex-Servicemen as per merit. **3) Last Date of Receipt of Application as per Format Given at our Website.** Application as per format alongwith self attested photocopies of testimonials for educational qualification (with Mark Sheets), work experience, Registration Certificates, Discharge book & PPO will be submitted to Officer-in-Charge, Station HQ ECHS Cell, HQ TASA, Near Rastrapati Nilayam, Secunderabad-500010, Telangana by **29 Mar 2026 (1800 hours)**. Any application received after **29 Mar 2026** will not be accepted. **Online applications will not be accepted. 4) Written Test cum Interview Date, Timing & Venue. Date & time of written test will be intimated to all accepted applicant through email. Candidates meeting the Qualitative Requirements will only be called for written test. Subsequently only written test qualified candidates will be called for interview.** Candidates must bring all the original educational certificates, work experience certificate, registration certificate (medical and para medical staff) discharge book, PPO, Service Records, PAN Card, Aadhar Card and two PP size colour photographs at the time of interview. No TA/DA is admissible.

NOTE : CANDIDATES NOT SUBMITTING COMPLETE / INCORRECT DOCUMENT WILL NOT BE CALLED FOR WRITTEN TEST INTERVIEW



AU SMALL FINANCE BANK A SCHEDULED COMMERCIAL BANK

AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

అనుబంధం-IV (8 (1) నిబంధన చూడండి) స్వాధీనతా ప్రకటన

"ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకందారు "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడిన సెక్షన్ 13 (12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పేర్కొన్న తేదీకి రుణగ్రహీతలు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు:-

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు పేరు/రుణ ఖాతా నం. | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23630000032959, సోడిమెల్ల లాజరు, సోడిమెల్ల జ్యోతి | 18-ఆగస్టు-25 రూ. 6,95,702/- రూ. ఆరు లక్షల తొంభై ఐదు వేల ఏడు వందల రెండు మాత్రమే 16-ఆగస్టు-25 నాటికి | 11-మార్చి-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: కృష్ణా జిల్లా, కనుమోలు సబ్-రిజిస్ట్రీ పరిధిలోని బాపులపాడు మండలం, రెమల్లె పంచాయతీ, రెమల్లె గ్రామం, ఇంటి నెం. 3-51, R.S. నెం. 184/2లో గల 145-2 చదరపు గజాల స్థలం. దీనికి తూర్పున: సోడిమెల్ల శ్యామ్ ఆస్తి; పడమరన: కె. చింతయ్య ఆస్తి; ఉత్తరాన: ఎం. దాసు ఆస్తి; దక్షిణాన: పంచాయతీ రహదారి. | | |
| (లోన్ ఎ/సి నెం.), 24630000056992, కంచర్ల ఉమాదేవి, కంచర్ల వెంకటేశ్వరరావు | 28-నవంబర్-25 రూ. 10,34,043/- రూ. పది లక్షల ముప్పై నాలుగు వేల నలభై మూడు మాత్రమే 28-నవంబర్-25 నాటికి | 11-మార్చి-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఏలూరు జిల్లా, నూజివీడు సబ్-రిజిస్ట్రార్ పరిధిలోని ముసునూరు మండలం, చింతలవల్లి గ్రామ పంచాయతీ ప్రాంతం, చింతలవల్లి గ్రామం, R.S. నెం. 266-1, ఇంటి నెం. 5-2, అసెస్మెంట్ నెం. 1094లో గల 290.4 చదరపు గజాలు లేదా 242.809 చదరపు మీటర్ల నివాస స్థలం; దీనితో పాటు అందులో గల RCC పైకప్పు కలిగిన నివాస భవనం మరియు అన్ని రకాల సౌలభ్య హక్కులు (Easement Rights) కూడా తాకట్టులో ఉన్నాయి. దీనికి తూర్పున: గంగుల శ్రీనివాసరావుకు చెందిన ఇల్లు మరియు స్థలం; పడమరన: పంచాయతీ సిమెంట్ రహదారి; ఉత్తరాన: కంచర్ల కాసులుకు చెందిన ఇల్లు మరియు స్థలం; దక్షిణాన: పంచాయతీ సిమెంట్ రహదారి. | | |
| (లోన్ ఎ/సి నెం.), 23630000057662, కాపుదాసి రాజశేఖర్, కపుదాసి అనిత | 03-అక్టోబర్-25 రూ. 10,03,128/- రూ. పది లక్షల మూడు వేల నూట ఇరవై ఎనిమిది మాత్రమే 26-సెప్టెంబర్-25 నాటికి | 11-మార్చి-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఆర్ఎస్. నం.378లో 121-0 చదరపు గజాల విస్తీర్ణం డోర్ నెం 5-194 గోపవరం గ్రామం మరియు పంచాయతీ ముసునూరు మండలం నూజివీడు సబ్ రిజిస్ట్రీ ఏలూరు జిల్లా తూర్పు: కాపుదాసి సుధాకర్ ఆస్తి, పశ్చిమం: పాముల నాగేశ్వరరావు ఆస్తి, ఉత్తరం: కాపుదాసి మురళి ఆస్తి. దక్షిణం: పంచాయతీ రోడ్. | | |
| (లోన్ ఎ/సి నెం.), 23660000273624, అబ్బదాసరి సురేష్, అబ్బదాసరి సలోమి | 01-సెప్టెంబర్-25 రూ. 4,53,967/- రూ. నాలుగు లక్షల యాభై మూడు వేల తొమ్మిది వందల అరవై ఏడు మాత్రమే 01-సెప్టెంబర్-25 నాటికి | 11-మార్చి-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: డోర్ నెం 3-115 పోతురెడ్డిపల్లి గ్రామం పోతురెడ్డిపల్లి పంచాయతీ నూజివీడు మండలం మరియు సబ్ రిజిస్ట్రీ ఏలూరు జిల్లా వద్ద ఉన్న R S నెం 206/1Aలో 242-0-0 చదరపు గజాల విస్తీర్ణం కింది సరిహద్దుల్లో. పై సరిహద్దులలో 242-0 చదరపు గజాలతో అన్ని సౌలభ్య హక్కులతో, తూర్పున : పంచాయితీ రోడ్డు పడమర : అబ్బదాసరి దేవమాత ఇంటి స్థలం, ఉత్తరం: ఉమ్మడి మార్గం, దక్షిణం: వల్లూరి అమ్మోజీ ఇల్లు | | |
| (లోన్ ఎ/సి నెం.), 23660002170213, వెలగపల్లి బాపూజీ, వెలగపల్లి నాగరత్నం | 06-సెప్టెంబర్-25 రూ. 10,36,670/- (పది లక్షల ముప్పై ఆరు వేల ఆరు వందల డెబ్బై రూపాయలు మాత్రమే 02-సెప్టెంబర్-25 నాటికి | 11-మార్చి-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఏలూరు జిల్లా, నూజివీడు సబ్-రిజిస్ట్రీ, ముసునూరు మండలం, గోపవరం పంచాయతీ, గోపవరం గ్రామం, ఇంటి నెం. 5-169 వద్ద గల R.S. నం. 379/2లో, 145.2 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన స్థలం. ఈ క్రింది సరిహద్దుల మధ్యన ఉంది: తూర్పు: గోధుమ వెంకటేశ్వరరావు గారి ఖాళీ స్థలం, పడమర: పంచాయతీ దారి, ఉత్తరం: దల్లి శ్రీనివాసరావు గారి ఇంటి స్థలం, దక్షిణం: చెరుకు కృష్ణ గారి ఇంటి స్థలం. | | |
| (లోన్ ఎ/సి నెం.), 23660000954433, సయ్యద్ కమాలి బాషా, సయ్యద్ సమీరా | 28-నవంబర్-25 రూ. 6,64,755/- ఆరు లక్షల అరవై నాలుగు వేల ఏడు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే 28-నవంబర్-25 నాటికి | 11-మార్చి-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: కృష్ణా జిల్లా, నూజివీడు సబ్-రిజిస్ట్రీ, అగిరిపల్లి మండలం, అగిరిపల్లి పంచాయతీ, అగిరిపల్లి గ్రామం వద్ద గల R.S. నం.73/1లో, 242.0 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన స్థిరాస్తి. ఈ క్రింది సరిహద్దుల మధ్యన ఉంది: పైన పేర్కొన్న సరిహద్దుల లోపల, 242.0 చదరపు గజాల విస్తీర్ణంలో, అన్ని సౌలభ్య హక్కులతో (Easement Rights) సహా... తూర్పు: ఆనం పిచ్చయ్య గారి కుటుంబ ఆస్తి, పడమర: షేక్ మస్తాన్ గారి ఇంటి స్థలం, ఉత్తరం: పంచాయతీ రహదారి, దక్షిణం: సయ్యద్ సలాం గారి ఇంటి స్థలం. | | |
| (లోన్ ఎ/సి నెం.), 23630000105873, పోట్రు నాగరాజు, పోట్రు దుర్గ | 31-అక్టోబర్-25 రూ. 5,73,512/- రూ. ఐదు లక్షల డెబ్బై మూడు వేల ఐదు వందల పన్నెండు మాత్రమే 31-అక్టోబర్-25 నాటికి | 11-మార్చి-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: 242-0 చదరపు గజాల విస్తీర్ణం ఆర్.ఎస్.నం. 190/1 డోర్ నెం 6-18 వద్ద వీరపాని గూడెం గ్రామం వీరపానిగూడెం పంచాయతీ గన్నవరం మండలం గన్నవరం సబ్ రిజిస్ట్రీ కృష్ణా జిల్లా. తూర్పు : పంచాయతీ రోడ్డు, పశ్చిమం: పెరుమాళ్ల నాగరాజు ఆస్తి, ఉత్తరం, 3-0 చ.గజాలు వెడల్పు జాయింట్ బజార్. దక్షిణం: రాఘవులు ఆస్తి. | | |
| (లోన్ ఎ/సి నెం.), 24630000069017, మావులూరి రాజేష్, మావులూరి శాంతమ్మ | 24-అక్టోబర్-25 రూ. 7,54,293/- రూ. ఏడు లక్షల యాభై నాలుగు వేల రెండు వందల తొంభై మూడు మాత్రమే 23-అక్టోబర్-25 నాటికి | 11-మార్చి-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: 200 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మాణాలు ఉన్నాయి, అందులో ఆర్‌సిసి బిల్డింగ్ కలిగిన డోర్ నెం 7-137 అసెస్మెంట్ నెం 1298 ఆర్.ఎస్.నం 352-2బి వీరవల్లి రెవెన్యూ గ్రామం వీరవల్లి గ్రామ పంచాయితీ ప్రాంతం నారాయణపురం గ్రామం : కృష్ణా జిల్లా వీరవల్లి బాపులపాడు మండలం కనుమోలు సబ్ రిజిస్ట్రార్ జిల్లా తూర్పు : మావులూరి జార్జికి చెందినదిన స్థలం, పశ్చిమం: ఆరె యేసుపాదం భవనం, ఉత్తరం: పంచాయితీ రోడ్డు, దక్షిణం: ఆరె యేసుపాదంకు చెందినది భవనం. | | |
| (లోన్ ఎ/సి నెం.) 24660000770867, సయ్యద్ కమలి బాషా, సయ్యద్ సమీరా | 28-నవంబర్-25 రూ. 2,00,071/- కేవలం రెండు లక్షల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే 28-నవంబర్-25 నాటికి | 11-మార్చి-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: కృష్ణా జిల్లా, నూజివీడు సబ్-రిజిస్ట్రీ, అగిరిపల్లి మండలం, అగిరిపల్లి పంచాయతీ, అగిరిపల్లి గ్రామంలోని R.S.No.73/1లో గల 242-0 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన స్థిరాస్తి. ఈ క్రింది సరిహద్దుల లోపల: పైన పేర్కొన్న సరిహద్దులు మరియు 242-0 చదరపు గజాల విస్తీర్ణంతో పాటు అన్ని సౌలభ్య హక్కులతో (Easement Rights) కూడిన ఆస్తి, తూర్పు: ఆనం పిచ్చయ్య కుటుంబ ఆస్తి, పడమర: షేక్ మస్తాన్ ఇంటి స్థలం, ఉత్తరం: పంచాయతీ రహదారి, దక్షిణం: సయ్యద్ సలాం ఇంటి స్థలం. | | |
| (లోన్ ఎ/సి నెం.), 21660000232646, D చిట్టిబాబు, D యశోద | 24-అక్టోబర్-25 రూ. 7,06,251/-. ఏడు లక్షల ఆరు వేల రెండు వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే 23-అక్టోబర్-25 నాటికి | 11-మార్చి-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: చిత్తూరు రెవెన్యూ జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా – తిరుపతి, చంద్రగిరి సబ్-డిస్ట్రిక్ట్, చంద్రగిరి మండలం, రాయలపురం గ్రామ పంచాయతీ నం.63, చంద్రగిరి గ్రామం మజరా రాయలపురం గ్రామం – Sy.No.421-3 – రాయలపురం గ్రామం – D.No.1-172 గల R.C.C. ఇల్లు. ఈ క్రింది సరిహద్దుల మధ్యన ఉంది. తూర్పు నుండి పడమర వైపు 19 అడుగులు లేదా 5.795 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం వైపు 15 అడుగులు లేదా 4.575 మీటర్ల కొలతలతో, మొత్తం 285 చదరపు అడుగులు లేదా 31.66 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన స్థలం, ఈ స్థలంలో 285 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన R.C.C. ఇల్లు, దానితో పాటు ఇతర నిర్మాణాలు మరియు అమరికలు మొదలైనవి ఉన్నాయి. విద్యుత్ సర్వీస్ నం.5265. తూర్పు: వీధి, పడమర: మునికృష్ణయ్య గారి ఇల్లు, ఉత్తరం: K. లక్ష్మి గారి ఇల్లు, దక్షిణం: నాగయ్య గారి ఇల్లు | | |
| (లోన్ ఎ/సి నెం.), 24630000006517, నాగిలేరి ముని శంకర్, ఎస్.ఎల్లమ్మల్ | 08-అక్టోబర్-25 రూ. 7,15,491/- రూపాయలు ఏడు లక్షల పదిహేను వేల నాలుగు వందల తొంభై ఒకటి మాత్రమే 08-అక్టోబర్-25 నాటికి | 11-మార్చి-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: ఆంధ్రప్రదేశ్, తిరుపతి జిల్లా, తొట్టంబేడు ఉప జిల్లా, KVB పురం మండలం, సదాశివపురం సర్వే గ్రూప్, శ్రీనివాసపురం గ్రామకంఠం, సర్వే సం. 208/3, ఇంటి సం. 1-22 అసెస్మెంట్ సం. 22 గల ఇల్లు మరియు స్థలం. ఈ స్థలం యొక్క సరిహద్దులు మరియు కొలతలు: తూర్పు వైపు 23 అడుగులు లేదా 7.01 మీటర్లు, పడమర వైపు 23 అడుగులు లేదా 7.01 మీటర్లు, ఉత్తరం వైపు 47 అడుగులు లేదా 14.32 మీటర్లు, దక్షిణం వైపు 47 అడుగులు లేదా 14.32 మీటర్లు. మొత్తం విస్తీర్ణం 1081 చదరపు అడుగులు లేదా 120 చదరపు గజాలు లేదా 100.42 చదరపు మీటర్లు గల స్థలం; మరియు అందులో 404.8 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన RCC ఇల్లు, దానితో పాటు ఇతర నిర్మాణాలు, అమరికలు మరియు విద్యుత్ సర్వీస్ కనెక్షన్ మొదలైనవి. తూర్పు: వీధి, పడమర: N. ఏలుమలై గారి స్థలం, ఉత్తరం: సందు దారి, దక్షిణం: N. వాసు గారి ఇల్లు. | | |
| (లోన్ ఎ/సి నెం.), 21660000401789, విజయభాస్కర్ గోపిరెడ్డి, వై.సుధ | 29-మే-23 రూ. 29,75,529/- రూ. ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై ఐదు వేల ఐదు వందల ఇరవై తొమ్మిది మాత్రమే. తేదీ 16-మే-23 నాటికి | 12-మార్చి-26 |
| తనఖా పెట్టిన ఆస్తి వివరణ: స్థిరాస్తి వివరాలు: చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి ఉప-జిల్లా, తిరుపతి అర్బన్ మండలం మరియు పట్టణం, వార్డు నం. 10, అకుతోట వీధి ఉత్తర వరుస, నివాస ప్రాంతం, TS నం. 2434 మరియు 2435; ఇంటి నం.లు 10-1-34, 35 మరియు 36 కలిగిన గృహం. ఈ గృహం తూర్పు నుండి పడమర 25.7 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం 26.3 అడుగుల కొలతలు కలిగిన స్థలంలో నిర్మించబడింది; స్థల విస్తీర్ణం 673 చదరపు అడుగులు లేదా 74.77 చదరపు గజాలు. ఇందులో లాధు (గ్రౌండ్ ఫ్లోర్ (673 చదరపు అడుగులు), మొదటి అంతస్తు (673 చదరపు అడుగులు) మరియు షీట్లు కప్పిన రెండవ అంతస్తు (135 చదరపు అడుగులు) ఉన్నాయి. స్థలంతో పాటు, అందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో కలిపి మొత్తం విస్తీర్ణం 673 చదరపు అడుగులు లేదా 74.77 చదరపు గజాలు. సరిహద్దులు: తూర్పు – మున్సిపల్ సందు, పడమర – బి. సిద్దారెడ్డికి చెందిన గృహం, ఉత్తరం – పుత్తూరు అయ్యప్ప చెట్టికి చెందిన గృహం, దక్షిణం – మున్సిపల్ సందు. | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002) నిబంధన 8తో చదువబడే అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకందారు స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తీసుకురానడమైనది" ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేదీ : 13/03/2026
స్థలం : ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# సామాన్యులకు యుద్ధ కష్టాలు..

**బోయిని మల్లికార్జున్**

పశ్చిమాసియాలో ఇరాన్‌తో అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధం భారత్‌లో ఆర్థిక, ఇంధన సంక్షోభాన్ని రోజు రోజుకు తీవ్రం చేస్తోంది. దేశంలో నిత్యావసర వస్తువుల నుంచి మొదలుకొని వంట నూనెలు, పప్పు దినుసుల ధరల పెరగడంతోపాటు విమానయానం, దేశ అంతర్జాతీయ వాణిజ్యం వరకు ఈ యుద్ధం తీవ్ర ప్రతికూల పరిస్థితులను సృష్టిస్తోంది. ఇప్పటికే యుద్ధం కారణంగా క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా పెరిగాయి. ఎగుమతులు, దిగుమతులకు ఆటంకాలు ఏర్పడ్డాయి. దీంతో దేశంలోని మధ్య తరగతి ప్రజల జేబులకు చిల్లు పడటమే కాకుండా దేశ ఎగుమతి రంగం కూడా గడ్డు కాలాన్ని ఎదుర్కోంటోంది. ప్రధానంగా యుద్ధం కారణంగా నెలకొన్న ఇంధన సంక్షోభం నుంచి బయటపడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నా సంక్షోభం ముదురుతుందే తప్ప తగ్గడం లేదు. ఫలితంగా పేద, సామాన్యులు మొదలు అన్ని వర్గాల ప్రజలు ఎల్‌పిజి గ్యాస్ కొరత నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల తదితర ఇబ్బందులతో సతమతమవుతున్నారు. యుద్ధం ఇలానే మరికొన్ని రోజులు కొనసాగితే పాకిస్థాన్, బంగ్లాదేశ్, దక్షిణ కొరియా, జపాన్, ఆస్ట్రేలియా దేశాల్లో మాదిరిగా ఇంధన సంక్షోభంతో సామాన్యుల రోజువారీ జీవితం మొదలు వ్యాపార, వాణిజ్య సంక్షోభం కూడా తలెత్తే ప్రమాదం ఉందన్న ఆందోళనను ఆర్థిక నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమాసియా యుద్ధం కారణంగా దేశంలో, రాష్ట్రంలో ప్రధానంగా ఎల్‌పిజి ఇంధన కొరత గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోతోంది. ఇప్పటికే తెలంగాణలోని పలు జిలాల్లో ఎల్‌పిజి సిలిండర్ల కోసం గ్యాస్‌గోడౌన్ల వద్ద జనం బారులు తీరుతున్నారు. తాజాగా యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు సహా పలు జిల్లాల్లో వంట గ్యాస్ కోసం ఖాళీ సిలిండర్లతో గోడౌన్ వద్ద ప్రజలు బారులు తీరారు. ఉదయం 5 గంటల నుంచే క్యూలైన్‌లో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. వారం క్రితం గ్యాస్ బుక్ చేసినా ఇప్పటి వరకు సిలిండర్ డెలివరీ కావడం లేదని సామాన్య వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అయితే ఎల్‌పిజి కొరత లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు ప్రజలకు భరోసా ఇస్తున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉండడం గమనార్హం. ఇప్పటికే సిలిండర్ టు సిలిండర్ బుకింగ్ మధ్యన గడువును పట్టణాల్లో 21 రోజులుగా, గ్రామాల్లో 45రోజులుగా ప్రభుత్వం కొత్త నిబంధనను అమలు చేస్తోంది. యుద్ధం కారణంగా గృహ వినియోగ వంట గ్యాస్ ధర రూ.60 మేర పెరగ్గా , వాణిజ్య వంట గ్యాస్ ధర రూ.145 మేర పెరగడంతో



సామాన్యుల మీద ఆర్థికభారం పడుతోంది. దేశంలో పెట్రోల్, డిజిల్, గ్యాస్ నల్లబజారుకు తరలకుండా కేంద్ర ప్రభుత్వం నిత్యావసర సరుకుల చట్టాన్ని ప్రయోగించాల్సి వచ్చింది. గ్యాస్ సంక్షోభం తీవ్రమవుతుండడంతో వంట ఇంధనం కోసం కిరోసిన్‌ను అదనంగా మరో 48వేల కిలో లీటర్లను రాష్ట్రాలకు కేటాయిస్తున్నట్లు మోదీ ప్రభుత్వం ప్రకటించింది. అదే సమయంలో ఆతిథ్య, రెస్టారెంట్ రంగాల్లో బయోమాస్, బొగ్గు తదితర ప్రత్యామ్నాయ ఇంధనాలను వినియోగించుకునేందుకు నెల రోజులపాటు అనుమతులు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. పశ్చిమాసియా యుద్ధం దేశంలో ఇంధన ధరలు భారీగా పెరిగే ప్రమాదం నెలకొంది. ప్రస్తుతానికి పెట్రో ధరలు పెరగకున్నా మరోవారం, పది రోజులు యుద్ధం కొనసాగితే భారత్‌లో చమురు నిల్వలు ప్రమాదంలో పడే అవకాశముంది. దేశం ఇంధన అవసరాల్లో 80 శాతం వరకు దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇందులోనూ ఎక్కువగా మధ్యప్రాచ్యం నుంచే దిగుమతి చేసుకుంటోంది. ఇరాన్ యుద్ధం తీవ్రమైన నేపథ్యంలో హార్ముజ్ జలసంధి వంటి కీలక మార్గాల నుంచి ముడి చమురు రవాణా కష్టమవుతుంది. దీంతో ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల పైకి ఎగబాకింది. దీంతో భారత్‌లోనూ పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం ఖాయమని ఇంధన నిపుణులు హెచ్చరిస్తున్నారు. అదే జరిగితే దేశీయ రవాణా ఖర్చులు పెరగడం, ఆ ప్రభావంతో అన్ని వస్తువుల ధరలు మరింత పెరిగే ప్రమాదం నెలకొంది. అదే సమయంలో యుద్ధ సంక్షోభం రైతులు వినియోగించే ఎరువుల పైనా పడే అవకాశం స్పష్టంగా గోచరిస్తోంది. ప్రధానంగా యూరియా తయారీలో గ్యాస్ కీలకం. అందులో ఉపయోగించే ముడి సరుకును భారత్ ఖతార్ దేశం నుండి దిగుమతి చేసుకుంటోంది. ప్రస్తుతం రబి సీజన్‌లో యూరియా కొరత అంతగా లేనప్పటికీ రానున్న ఖరీఫ్‌కు ఎరువుల సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందని వ్యవసాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు చమురు, గ్యాస్ ధరలు పెరగడం వల్ల వ్యవసాయ యంత్రాల వినియోగ ఖర్చు పెరిగి వ్యవసాయ ఉత్పత్తుల ధరలు కూడా పెరిగే ప్రమాదం నెలకొంది. ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధ ప్రభావంతో పప్పుదినుసులతోపాటు బియ్యం, వంట నూనెలు, డ్రైఫ్రూట్స్ తదితర నిత్యవసరాల ధరలు పెరుగుతున్నాయి. భారతీయుల వంటగదిలో కీలకమైన పప్పు ధాన్యాల ధరలకు ఈ యుద్ధం కారణంగా రెక్కలు వచ్చాయి. భారత్ ప్రతి సంవత్సరం 56 మిలియన్ టన్నుల పప్పు దినుసులు (కంది, మినుము, పెసర)లను మయన్మార్, కెనడా సహా ఆఫ్రికా దేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. దేశంలోకి బాదం, పిస్తా, కిస్మిస్, కుంకుమపువ్వు వంటి డ్రై ఫ్రూట్స్ దిగుమతులు కూడా ఇరాన్, ఆఫ్ఘానిస్థాన్ నుంచి వస్తాయి. ప్రస్తుతం ఈ ప్రాంతాల్లో యుద్ధ పరిస్థితులు ఉండటంతో సరఫరా నిలిచిపోతే ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు మొదలైన ఇరాన్ యుద్ధం కారణంగా సముద్రమార్గాల్లో రవాణాకు తీవ్రఆటంకం ఏర్పడింది. రవాణా ఖర్చులు పెరిగాయి. దీంతో దేశీయ మార్కెట్లో సరఫరా తగ్గిపోవడం, పెరిగిన ఖర్చులతో నిత్యావసరాలతోపాటు పప్పు దినుసులు, డ్రైఫ్రూట్స్ ధరలు మరింతగా పెరిగే అవకాశం ఉంది. దీంతో ఆహార ద్రవ్యోల్బణానికి దారి తీసే ప్రమాదముందని ఆర్థిక విశ్లేషకులు భావిస్తున్నారు. యుద్ధం కారణంగా బియ్యం ఎగుమతులు ప్రమాదం లో పడ్డాయి. బాస్మతి బియ్యంతోపాటు ఇతర ఫైన్ క్లాస్ రకాల బియ్యం గల్ఫ్‌దేశాలకు పెద్ద ఎత్తున ఎగుమతి అవుతున్నాయి. అదే సమయంలో యుద్ధరంగంలో తలమునకలైన ఉన్న ఇరాన్ భారత్ బియ్యానికి అతిపెద్ద కొనుగోలుదారు. యుద్ధ ఉద్రిక్తతలతో షిప్పింగ్, ఇన్సూరెన్స్ ప్రీమియంలు భారీగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని భారతీయ బియ్యం ఎగుమతిదారుల ఫెడరేషన్ తమ సభ్యులను హెచ్చరించింది. అదనపు నష్టాలను తప్పించుకునేందుకు కొత్త ఆర్డర్లను తాత్కాలికంగా నిలిపి వేయాలని లేదా రూల్స్ మార్చుకోవాలని సూచించింది. మరోవైపు ఐరోపా, అమెరికాకు వెళ్లే భారతీయ వస్త్ర ఎగుమతులు ఎర్రసముద్రం మీదుగా వెళ్లాల్సి ఉంది. ఇరాన్ యుద్ధంతో నౌకలు కేప్ ఆఫ్ గుడ్ హోప్ మార్గంద్వారా వెళ్లాల్సి వస్తోంది. దీంతోరవాణా సమయం 15-20 రోజులు పెరుగుతోంది. దీంతో ఖర్చులు పెరిగి గ్లోబల్‌మార్కెట్లో భారత వస్త్రాల ధరలు పెరుగుతున్నా యి. అలాగే గల్ఫ్ దేశాల్లో భారత్ తన ఐటీ సేవలు విస్తరిస్తోంది. యుద్ధం కారణంగా అక్కడ కొత్త ప్రాజెక్టులు ఆగిపోయే ప్రమాదం ఉంది. మరోవైపు దుబాయ్ మార్కెట్‌కు భారత్ నుంచి భారీగా ఆభరణాలు ఎగుమతి అవుతాయి. యుద్ధం కారణంగా ఈ రంగంలోని కార్మికుల ఉపాధి దెబ్బతినే ప్రమాదం ఉంది. అంతర్జాతీయ విమానయాన రంగంపైనా ఈ యుద్ధం ప్రభావం తీవ్రంగా పడుతోంది. పశ్చిమ ఆసియా గగనతలం ప్రమాదకరంగా మారడంతో అనేకవిమాన సంస్థలు తమ మార్గాలను మార్చుతున్నాయి. ఇప్పటికే వేల సంఖ్యలో విమానాలు రద్దయ్యాయి. దీంతో విమాన ప్రయాణం సమయం పెరగడం, ఇంధన ఖర్చు పెరగడం వల్ల టికెట్ ధరలు కూడా పెరిగే అవకాశంఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా యూరప్, పశ్చిమ ఆసియా దేశాలకు వెళ్లే ప్రయాణ ఖర్చులు పెరుగుతాయన్న ఆందోళన నెలకొంది. ●

ఇక ప్లాస్టిక్ ఉత్పత్తుల ధరలపై కూడా యుద్ధం ప్రతికూల ప్రభావం చూపుతోంది. క్రూడ్ ఆయిల్‌తో తయారయ్యేప్లాస్టిక్ గ్రాన్యూల్స్ ధరలు ఇప్పటికే రెండు రోజుల్లోనే 12 శాతం వరకు పెరిగాయి. దీంతో వివిధ పరిశ్రమల్లో ప్లాస్టిక్ ఆధారిత వస్తువుల ధరలు పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. ఔషధ తయారీ రంగంపైనా యుద్ధ ప్రభావం పడుతోంది. మందుల తయారీలో ఉపయోగించే అనేక రసాయన పదార్థాలు, ముడి సరుకులు విదేశాల నుంచి దిగుమతి అవుతున్నాయి. ఈ సరఫరా వ్యవస్థల్లో అంతరాయం ఏర్పడితే ఔషధ తయారీ ఖర్చులు పెరిగి వివిధ రకాల ఔషధాల ధరలు కూడా పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మధ్యప్రాచ్యంలో యుద్ధం కారణంగా భారత స్టాక్ మార్కెట్‌లో పెట్టు బడిదారులు వెనకడుగు వేస్తున్నారు. మార్చి 2026లో యుద్ధం మొదలైనప్పటి నుండి సెన్సెక్స్ 6,000 పాయింట్లకు పైగా పడిపో వడం గమనార్హం. అదే సమయంలో చమురు ధరలు పెరగడంతో భారత్ ఎక్కువ డాలర్లు ఖర్చు చేయాల్సి రావడం వల్ల రూపాయి విలువ తగ్గే ప్రమాదం నెలకొంది. ఈ పరిణా మం దేశ దిగుమతులను మరింత ఖరీదైన దిగా చేస్తోంది. అదే సమయంలో మధ్య ప్రాచ్యంలో ఉన్న భారతీయుల భద్రత ఇప్పు డు ప్రమాదంలో పడింది. యుద్ధం మరింత తీవ్రమైతే అక్కడ ఉపాధి పొందుతున్న లక్షలాది మంది భారతీయులు ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం నెలకొని ఉంది. మొత్తంగా చూస్తే ఇరాన్-అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం కొనసాగితే భారత్‌లో ఇంధనం నుంచి వంట నూనెల వరకు, పప్పులు నుంచి విమాన ప్రయాణం వరకు అనేక రంగాల్లో ధరలు పెరిగే పరిస్థితి ఏర్పడే అవకాశాలు కనిపిస్తు న్నాయి. దీంతో సాధారణ ప్రజల ఖర్చులు మరింత పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# వివాదాల వేడిలో..

పశ్చిమ బెంగాల్

**ఎ.వి.వి ప్రసాద్**

ఒక పక్క గల్ఫ్ యుద్ధం వేడి, మరోపక్క తరుముకొస్తున్న ఎన్నికల వేడి, చుట్టూరా వివాదాల వేడి.. అన్నీ కలిసి బెంగాల్ ప్రజలను మరింత హీటెక్కిస్తున్నాయి. వివాదాలంటే ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి మహా సరదా. వాటితో ఆడుకోవడం ఆమె హాబీ. ఎన్నికల షెడ్యూలు విడుదల కావడానికి ముహూర్తం దగ్గర పడుతున్నా వివాదాలను ఆమె దువ్వుతున్నారంటే ఆమె ధైర్యాన్ని నిజంగా అభినందించవలసిందే. గతవారం రాష్ట్రపతి ప్రొటోకాల్ విషయంలో మొదలైన వివాదం ముడి బెంగాల్ పై ఇంకా బిగుస్తూనే ఉంది. దానికి ముగింపు పలకకుండానే మరికొన్ని వివాదాలకు ఆమె అంకురార్పణ చేశారేమో అనిపిస్తోంది. ఎన్నికల కమిషన్ నిర్వహించిన 'సర్' (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ)కు వ్యతిరేకంగా కొంత కాలం నుంచి ఆమె పెద్ద యుద్ధమే చేస్తున్నారు. సుప్రీంకోర్టుకు వెళ్లి స్వయంగా వాదించారు, రోడ్లపై ధర్నాలు చేశారు, మీడియాకు ప్రకటనలిచ్చారు, ఎలా వీలయితే అలా వ్యతిరేకిస్తూనే ఉన్నారు. అయినా ఆ ప్రక్రియ ఆగకుండానే సాగిపోయింది. దానిని ఆపాలనీ, అడ్డుకోవాలనీ ఆమె చేసిన ప్రయత్నాలన్నీ చాలావరకు 'బూమెరాంగ్' అయ్యాయనే చెప్పాలి. ఓటర్ల తుది జాబితాలో దాదాపు 64 లక్షల మంది ఓటర్లను తొలగించడం పట్ల నిరసనగా ఆమె సాగిస్తున్నది నిజంగానే అసాధారణ యుద్ధమే. అన్ని ప్రజాస్వామ్య పద్ధతులలో ఆమె తన నిరసనను వ్యక్తంచేస్తున్నారు. అయితేదాన్ని 'ఎన్నికల స్టంట్' గా బిజెపి కొట్టి పారేస్తోంది. వారంరోజుల క్రితం కోల్‌కతాలోని కీలక ప్రాంతమైన ఎస్ప్లనేడ్ వద్ద ఎన్నికల కమిషన్ విధానాలకు వ్యతిరేకంగా ఆమె పెద్ద ఎత్తున ధర్నా చేసి మొత్తందేశం దృష్టిని ఆకర్షించడమే గాక కేంద్రంలోని అధికార పార్టీ గుండెల్లో దడ పుట్టించారు. బిజెపి ఎన్నికల కమిషన్ ఉమ్మడిగా కొన్ని కుట్రలు పన్నుతున్నాయనీ, వాటికి వ్యతిరేకంగా తాను దేశమంతా ప్రచారం చేస్తానని కూడా ప్రకటించారు. ఒక సందర్భంలో ముఖ్యమంత్రిగా, ఆ వెంటనే మరో సందర్భంలో ప్రతిపక్ష నేతగా ఆమె చేసే 'ద్విపాత్రాభినయం' నభూతో నభవిష్యతి అనే చెప్పాలి. గతంలో జయలలిత కూడా తమిళనాట ఇదే రీతిలో వ్యవహరించినా,

ఇప్పుడు మమత మరో మెట్టు ఎక్కారనిపిస్తుంది. ధర్నా వేడి ఇంకా తగ్గకుండానే రాష్ట్రపతి ప్రొటోకాల్ వివాదంలో ఆమె చిక్కుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గత శనివారం పశ్చిమ బెంగాల్లో జరిపిన పర్యటన వివాదంలోచిక్కుకోవడం, దానికి బాధ్యత మమతదే అనే విమర్శలు రావడంతో వారం రోజులుగా అది కూడా సంచలనం సృష్టిస్తోంది. తనకు స్వాగతం పలుకడానికి ముఖ్యమంత్రిగాని, ఇతర మంత్రులు గాని రాకపోవడాన్ని రాష్ట్రపతే స్వయంగాతప్పు పట్టడంతో ఆ వివాదం మరింత తీవ్రస్థాయికి చేరింది. దానిపై ప్రధాని మోడీ కూడా స్వయంగా జోక్యంచేసుకొంటూ రాష్ట్రపతిని తృణమూల్ కాంగ్రెస్‌పార్టీ అవమానించిందనీ, బెంగాల్ ప్రజలు ఆ పార్టీని, అధినేత్రి మమతా



మమతా బెనర్జీ

బెనర్జీని క్షమించబోరనీ వ్యాఖ్యానించడంతో అది మరింతగా అగ్గి రగిల్చింది. అసలే ఎన్నికలవేడిలో ముఖ్యమంత్రి, పార్టీలు హీటెక్కి ఉండగా ఈ వివాదం దాని జోరుమరింత పెంచింది. తానేమీ తక్కువదాన్ని కాదనుకొనేమమత ప్రధాని ప్రకటనకు కౌంటర్ ఇస్తూ 'అసలు మోడీయే రాష్ట్రపతిని అవమానించారంటూ మరో బాంబు పేల్చారు. 2024లో అద్వానీకి భారతరత్న అవార్డు ప్రదానం సమయంలో రాష్ట్రపతి నిల్చొని ఉండగా ప్రధాని కూర్చొనే ఉన్నారు'అంటూ రెండేళ్ల క్రితం నాటి ఓ ఫొటోను కూడా మీడియాకు విడుదల చేశారు. అద్వానీ అప్పటికే లేచి నిలబడలేనివృద్ధాప్యంలో ఉన్నారు. అందుకే ఆయన ఇంటికి వెళ్లి సగౌరవంగా ఆ అత్యున్నత పురస్కారాన్ని రాష్ట్రపతి అందజేశారు. ఆ కార్యక్రమానికి ప్రధాని మోడీ అతిథిగా వచ్చిఅద్వానీ పక్కన కూర్చున్నారు. అవార్డు ఇచ్చేవారు కూర్చొని ఇవ్వరుగనుక రాష్ట్రపతి నిలబడే ఇస్తుండగా, అతిథి స్థానంలో ఉన్న ప్రధాని పక్కనకూర్చొని చూస్తూ ఉన్నారు. ఆ సందర్భంలో ఎవరిపాత్ర వారు పోషించారు. అప్పటికి అదేమర్యాద. అక్కడ ప్రొటోకాల్ ఉల్లంఘన ఏదీ జరగలేదు. ఆ విషయం అర్థంకాలేదో, అయినా అలా వ్యాఖ్యానించారో మమతకే తెలియాలి. ఏదిఏమైనాగాని రాష్ట్రపతి సంతాల్ పర్యటనలో ప్రొటోకాల్ ఉల్లంఘన ఎంతమాత్రంసమర్థనీయం కాదనే చెప్పాలి. ఆదివాసీలకు అందుతున్న పథకాల గురించి రాష్ట్రపతికి వివరించేందుకు తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన ఓ బృందం గత శుక్రవారం రాష్ట్రపతి భవన్‌కు వెళ్లిఅనుమతి కోరగా 'నో' అనే సమాధానం లభించింది. ఓవారం తర్వాతైనాఇవ్వగలరా! అనిఅడిగినా అదే జవాబు వచ్చింది. దీనినిబట్టి ముర్ముకు వారంక్రితం వచ్చిన కోపం ఇంకా తగ్గలేదని తెలుస్తోంది. ఆదివాసీ సదస్సుకుముఖ్య అతిథిగా రాష్ట్రపతి వచ్చినపుడు ఆమెకు ఎటువంటిస్వాగత సత్కారాలు చేయాలో అధికార వర్గానికి తెలియ కుండా ఉంటుందా! ఆ ప్రొటోకాల్‌లో విఫలమైతే దానికి పూర్తి బాధ్యత సిఎం, సిఎస్‌దే అవుతుంది. కారణాలు వారుఎన్ని చెప్పినా వారితీరు క్షంతవ్యం కాదనేచెప్పాలి. ఈ పరిణామాలన్నీ కేంద్రంతో రాష్ట్రం తగాదా వేడిని మరింత పెంచి గల్ఫ్ గ్యాస్ మంటలకంటె పెద్ద మంటలనే రగిల్చాయి. ఇది ఇంకా నడుస్తుండగానే కేంద్రప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా గత శుక్రవారంవిపక్షాలు ఇచ్చిన అభిశంసన నోటీసులో సహజంగానే టిఎంసి కీలకపాత్ర వహించింది. జ్ఞానేశ్‌ను తొలగించే దాకా ఉద్యమం జరుపుతామంటూమమత ప్రకటించడం కూడా తాజాగా వివాదాల నిప్పును మరింతగా రగిల్చింది. తమిళ సిఎం స్టాలిన్‌ను ముప్పుతిప్పలు పెట్టిన గవర్నర్ ఆర్ ఎన్ రవి ఇప్పుడు బెంగాల్ గవర్నర్‌గా రావడంతో ముందు ముందు ఇంకెన్ని వివాదాలురాజుకొం టాయోనని పరిశీలకులు భావిస్తున్నారు. ఎన్నికల వేడికి వివాదాల వేడి తోడవడంతో వేసవివేడి తలదించుకొంటోందా! అనిపిస్తోంది. ముందు ముందుఇంకెన్ని పరిణామాలు సంభవిస్తాయో చూడాలి. ●

# కన్సర్వేటివ్‌లకే 'చిలీ' ఓటు

చిలీ

**గన్ని మోహన్**

దక్షిణ అమెరికా దేశాల్లో అతిచిన్న దేశంగా భావిస్తున్న చిలీలో అధికార మార్పిడివైపే ప్రజలు మొగ్గు చూపించారు. దశాబ్దాలపాటు నలిగిన నియంత పాలననుంచి ప్రజలు స్వేచ్ఛావాయువులవైపు నడిచారు. ఫలితంగానే జోస్ ఆంటోనియో క్యాస్ట్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించారు. వలసలను అరికట్టడం, నేరాలు కట్టడి, ఆర్థికవృద్ధి, ఉపాధి కల్పన వంటి వాటిపై నిర్వహించిన విస్తృత ప్రచారం ఆయనకు 60శాతం ఓట్లను తెచ్చిపెట్టింది. వ్యవస్థీకృత నేరాలు పెచ్చుమీరిన దేశంలో వీటికట్టడి కోసం ప్రజలు ఎంతగానో ఎదురుచూసారు. ఇప్పుడు క్యాస్ట్ తన హామీతో దేశ ప్రజలకు ఊరటనిచ్చినట్లయింది. కన్సర్వేటివ్ అభ్యర్థిగా గత వామపక్ష పాలన యంత్రాంగం నుంచి ప్రజలు మార్పుకోరడంతో క్యాస్ట్ అత్యధిక మెజార్టీతో ఎన్నికయ్యారు. రెండుదశాబ్దాలకుపైగా సాగిన ఆనాటి నియంత అగస్టో జోస్ రామన్ పినోచెట్ ఉగార్టే పాలననుంచి బయటపడ్డామని ప్రజలు సంతోషంతో సంబరాలు చేసుకున్నారు. గత డిసెంబరులో జరిగిన ఎన్నికల్లో తనప్రత్యర్థి జియాన్నెట్ జారాపై విజయం సాధించారు. ఈ మార్చి నుంచే ఆయన పదవీకాలం ప్రారంభం కావడం 2030వరకూ కొనసాగుతుందని అధ్యక్ష భవనం ప్రకటించింది. 19.95 మిలియన్ల ప్రజానీకం ఉన్న ఈచిన్న దేశంలో జనాభా వృద్ధిరేటు కూడా తక్కువే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అత్యంత సన్నిహితుడుగాను, విధేయుడుగాను కొనసాగే క్యాస్ట్ ఇప్పుడు లాటిన్ అమెరికా దేశంలో నియంతపాలనతో విసిగిపోయిన ప్రజలు ఈసారి వామపక్ష పాలననుంచి కన్సర్వేటివ్‌ల పాలనవైపు మొగ్గుచూపించారు. అనేక పర్యాయాలు అధ్యక్ష పదవి కోసం పోటీ పడినప్పటికీ 2021 ఎన్నికల్లో అతిపిన్న వయస్కుడైన గేబ్రియెల్ బోరిక్ చేతిలో ఓటమి చవిచూసారు. 2017 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి 8శాతం ఓట్లు సాధించారు. ఇండిపెండెంట్ డెమొక్రటిక్ యూనియన్ నేతగా 10 ఏళ్లపాటు కొనసాగిన ఆయన 2016లోవైదొలిగారు. 2019నుంచి రిపబ్లికన్ పార్టీని స్థాపించి ప్రజలను అభద్రతాభావం, ఆర్థిక ప్రతిష్టంభన నుంచి బయటకు తీసుకువస్తానంటూ విస్తృత ప్రచారం చేసారు. న్యాయవాదిగా కెరీర్ ప్రారంభించిన ఆయన ప్రజాజీవితంలోకి వచ్చారు. తొలిసారిగా బూయిన్‌నగరంలో కౌన్సిల్‌మ్యాన్‌గా ఎన్నికయి అప్పటినుంచి అప్రతిహతంగా కొనసాగిన నేత ఆంటోనియో క్యాస్. రాజధాని శాంటియాగోలోనే 1966లో జన్మించిన క్యాస్ట్ జర్మనీ వలసజీవుల కుటుంబం నుంచి వచ్చినవారే. ఆయన కుటుంబానికి నాజీలతో కూడా లింకులున్నాయి. రెండో ప్రపంచ యుద్ధకాలం నుంచే ఆయన తల్లితండ్రులు చిలీకి వలసవచ్చారు. క్యాస్ట్ పెద్దన్న మిగ్యూల్ సెంట్రల్‌బ్యాంకు ఛైర్మన్‌గాను, ప్రభుత్వంలో మంత్రిగా కూడా సేవలందించారు. నియంత జనరల్ ఆగస్టో పినోచెట్ ప్రభుత్వంలో పనిచేయడం గమనార్హం. అబార్షన్లు, స్వలింగ సంపర్కుల వివాహాలను తీవ్రంగా వ్యతిరేకించే క్యాస్ట్ గర్భనిరోధక సాధనాల విక్రయం పైనా నిరసన తెలిపారు. చిలీలో నియంతృత్వపాలనను తెరదించి కన్సర్వేటివ్‌ల పాలనతెచ్చిన మొదటి అధ్యక్షుడుగా ఆంటోనియోక్యాస్ట్ నిలిచారని ఆ దేశప్రజలు విశ్వసిస్తున్నారు. తన హయాంలో మానవహక్కులు ఉల్లంఘించారన్న అభియోగాలపై శిక్షలుపడిన హక్కుల నేతలందరికీ స్వేచ్ఛ ప్రసాదిస్తామని ప్రకటించారు. తొలిసారిగా అధ్యక్ష పదవిని చేపట్టిన క్యాస్ట్ హయాంలో సవాళ్లు సమస్యలే ఎక్కువని చెప్పాలి. ప్రజా భద్రత, నేరాలపై ఉక్కుపాదం మోపుతామని ముందు నుంచే చెప్పారు. లాటిన్ అమెరికాలో అత్యంత సురక్షిత దేశంగా చిలీని తీర్చిదిద్దుతామని చెపుతూ వచ్చారు. తీవ్రస్థాయి నేరాలున్న ప్రాంతాలకు మిలిటరీని పంపిస్తామని, అంతేకాకుండా ఎక్కువ జైళ్లను కూడా నిర్మిస్తామని చెప్పారు. ఇప్సాస్ నిర్వహించిన ఓటర్ పోల్‌లో చిలీ ఓటర్లు అత్యధికంగా భద్రతవైపే మొగ్గు



జాన్ ఆంటోనియో

చూపించారు. తదనంతరం వలసలపైనా కఠిన వైఖరితో ఉంటామన్నారు. అమెరికా తరహాలోనే ఒక ప్రత్యేక ఏజెన్సీని ఏర్పాటుచేస్తామని అక్రమ వలసజీవులను వెనక్కిపంపించడం లేదా అదుపులోకి తీసుకుంటామని హామీలిచ్చారు. దేశ ఉత్తర సరిహద్దుల్లో మౌలికవనరులను పటిష్టం చేయడం ద్వారా అక్రమ వలసలను కట్టడి చేస్తామని ప్రకటించారు. ప్రస్తుతం చిలీలో నాలుగు లక్షల మంది వరకూ అక్రమ వలసదారులున్నట్లు అంచనా. సాయుధ స్వదేశీ గ్రూపులతో చర్చలు లేదా వారిని ఆయుధాలతోనే జవాబు చెపుతామని, శాంతి సామరస్యానికే తానుప్రాధాన్యతనిస్తానని చెపుతున్నారు. మిలిటరీకి అత్యధిక అధికారాలిచ్చి సాయుధ గ్రూపులను కట్టడి చేయాలని ఆయన అంచనా. వారంటు లేకుండా తనిఖీలు, అరెస్టులు కూడా ఉంటాయని ముందుగానే సంకేతాలిచ్చారు. చిలీ రాజకీయాలను పరిశీలిస్తే ప్రతి నాలుగేళ్లకోసారి అధికార మార్పిడి జరుగుతూ వస్తోంది. 2009 నుంచి ప్రజల మనోభావాలకు అనుగుణంగానే అక్కడ ఎన్నికల తీర్పులు వచ్చాయి. ఉత్తరాన పెరూ, ఈశాన్యంలో బొలీవియా, తూర్పువైపున అర్జంటీనా, దక్షిణం వైపు డ్రేక్ కనుమలు ఉన్న చిలీ జిడిపి 713.030 బిలియన్ డాలర్లుగా ఉంది. తలసరి ఆదాయం కూడా ఎక్కువే. 35వేల 290 డాలర్ల వరకూ ఉంటుంది. రాగి గనులకు ప్రసిద్ధి చెందిన ఈ దేశంలో 20శాతం జిడిపి వాటాతో ఉంటుంది. ఎగుమతులు కూడా 60శాతం వాటాతో ఉంటాయి. అందువల్లనే అభివృద్ధి జరుగుతున్నా నియంతల పాలనతో తమకు భద్రత కొరవడిందన్న భావనతోనే ప్రజలు ఎదురు తిరిగి ఆంటోనియో కాస్ట్‌కు పదవీబాధ్యతలు అప్పగించారు. నిరుద్యోగిత రేటు కూడా 9.1శాతం అంటే ఎక్కువగానే ఉంది. వ్యవసాయం, మైనింగ్, నిర్మాణరంగంలోనే ఉపాధి పెరగాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత సవాళ్లు సమస్యలమధ్య కొత్త అధ్యక్షుడు నిరుద్యోగ నిర్మూలన, భద్రతాపూర్వక వాతావరణం ప్రజలకు ఎంతమేరకు అందించగలరన్నదిఆయన పాలనా సామర్థ్యమే జవాబు చెప్పాలి. ●

# వినియోగదారుడే 'రారాజు' అయ్యేదెప్పుడు?

**డి జె మోహన రావు**

మన దేశం 2047 చివరి నాటికి వికసిత భారత దేశంగా అవతరించాలంటే ముందుగా దేశం ఆర్థికపథంలో దూసుకుపోవాలి. దీనికి గాను ప్రజలకు అవసరమైన వస్తోత్పత్తి జోరుగా జరగడంతోపాటు, అంతే వేగంతో అవి అమ్ముడు పోవాలి. వస్తువుల నాణ్యత, సేవల విషయంలో వినియోగదారుడు సంతృప్తి చెందితేనే ఇలా జరుగుతుంది. అలా కానప్పుడు ఆర్థిక వృద్ధి మందగమనంలో కొనసాగుతుంది. ఇక్కడ ఉత్పత్తి అంటే వస్తువులు, సేవలు అని అర్థం. కొంతమంది విక్రేతలు వినియోగదారులకు విక్రయించి చేతులు దులుపుకుంటున్నారు. అలా కాకుండా ఉత్పత్తిదారులు వినియోగదారులకు కొన్ని హామీలు ఇవ్వవలసి ఉంటుంది. అవి గ్యారంటీ లేదా వారంటీరూపంలో ఉండొచ్చు. కానీ చైతన్యం లేకపోవడం వలన వినియోగదారుడు కొన్నిసార్లు నష్టపోతున్నాడు. వినియోగదారుడు అంటే ఎవరు? సూక్ష్మంగా చెప్పాలంటే మార్కెట్లో ఆర్థిక, వ్యాపార, ప్రచార రంగాలలో సంస్థలు ఉత్పత్తి చేసే వస్తువులు, వారిసేవలను వినియోగించుకునే వ్యక్తిగా వినియోగదారుడుగా నిర్వచించబడతాడు. ఆర్థిక వ్యవస్థలో వినియోగదారులు కీలక పాత్ర వహిస్తారు. తయారు అయ్యే వస్తువులు కానీ, సేవలను వినియోగదారులు వాడకుంటే ఉత్పత్తిదారులకు ఉత్పత్తి చేయడానికి ప్రేరణనే ఉండదు. ప్రతి సంవత్సరం మార్చి 15వ తేదీ నాడు ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంగా పరిగణిస్తారు. ఈ రోజు అనేది అంతర్జాతీయ వినియోగదారుల ఉద్యమంలో వేడుక, సంఘీభావాన్ని సూచించే వార్షిక అంతర్జాతీయ కార్యక్రమం. వినియోగదారుల హక్కులను గౌరవించాలని, రక్షించాలని డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమం మార్కెట్ దుర్వినియోగాలు, ఆ హక్కులను బలహీనపరిచే సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపే అవకాశాన్ని కూడా ఇస్తుంది. ప్రజల ప్రాథమిక హక్కులు, అవసరాలను పరిరక్షించేటప్పుడు స్థిరమైన, ఆరోగ్యకరమైన జీవనశైలి ఎంపికలను అందరి వినియోగదారులకు అందుబాటులో సరసమైన సేవలు అందుతాయి. అనేక దేశాలలో తీవ్రమైన వాతావరణం నిత్యకృత్యంగా మారింది. ఇది జీవితాలను జీవనోపాధిని దెబ్బతీసింది. అదే సమయంలో, జీవవైవిధ్యనష్టం, కాలుష్యం భూమితోపాటుగా మానవ ఆరోగ్యానికి పెరుగుతున్న ముప్పును కలిగిస్తున్నాయి. ఈ సంక్షోభాల ప్రభావం పర్యావరణపరంగానే కాకుండా ఆర్థికంగా, సామాజికంగా కూడా ఉండి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల పురోగతిని దెబ్బతీసింది. మనం తినే విధానం, ప్రయాణించే విధానం, మన ఇళ్లను వేడి చేయడం, చల్లబరచడం, విద్యుత్తును అందించడం, మనం కొనుగోలు చేసి ఉపయోగించే ఉత్పత్తులు, సేవలలో ప్రాథమిక మార్పులు చేయాల్సి ఉంటుంది. అయినప్పటికీ వినియోగదారులకు స్థిరమైన, ఆరోగ్యకరమైన ఎంపికలను మరింత అందుబాటులో ఉంచడం, సరసమైనదిగా చేయడం చాలా అవసరం. ఈ పరివర్తన ప్రజల ప్రాథమిక హక్కులు, అవసరాలను దెబ్బ తీయకుండా ప్రజలకు స్థిరమైన జీవనశైలిని అందించే పురోగతికి అవకాశాన్ని కలిగిస్తుంది. ప్రాణానికి, ఆస్తికి ప్రమాదకరమైన వస్తువులు, సేవల మార్కెటింగ్ నుండి రక్షణ పొందే హక్కు. కొనుగోలు చేసిన వస్తు వులు, సేవలు వారి తక్షణ అవసరాలను తీర్చడమే కాకుండా, దీర్ఘకాలిక ప్రయోజనాలను కూడా తీర్చాలి. కొనుగోలు చేసే ముందు వినియోగదారులు ఉత్పత్తుల నాణ్యతను అలాగే ఉత్పత్తులు సేవల హామీని నొక్కి చెప్పాలి. పోటీ ధరలకు వివిధ రకాల వస్తువులు, సేవలను పొందే అవకాశం ఉన్న చోట హామీ పొందే హక్కు. గుత్తాధిపత్యాల విషయంలో, సరసమైన ధరకు సంతృప్తికరమైన నాణ్యత, సేవను పొందే హక్కు ఉంది. అన్యాయమైన వాణిజ్య పద్ధతుల నుండి వినియోగదారుని రక్షించడానికి వస్తువుల నాణ్యత, పరిమాణం, శక్తి, స్వచ్ఛత, ప్రమాణం, ధర గురించి తెలుసుకునే హక్కు ఉంది. వినియోగదారుడు ఎంపిక చేసుకునే ముందు లేదా నిర్ణయం తీసుకునే ముందు ఉత్పత్తి లేదా సేవగురించి మొత్తం సమాచారాన్ని పొందాలని పట్టుబట్టాలి. ఇదిఅతను తెలివిగా, బాధ్యతాయుతంగా వ్యవహరించడానికి అధిక



పీడన అమ్మకపు పద్ధతులకు బలైపోకుండా ఉండటానికి వీలు కల్పిస్తుంది. జీవితాంతం సమాచారం ఉన్న వినియోగదారుడిగా ఉండటానికి జ్ఞానం, నైపుణ్యాన్ని పొందే హక్కు ఉంది. వినియోగదారుల అజ్ఞానం, ముఖ్యంగా గ్రామీణ వినియోగదారుల అజ్ఞానం వారి దోపిడీకి ప్రధానంగా బాధ్యత వహిస్తుంది. వారు తమ హక్కులను తెలుసుకోవాలి. వాటిని సద్వినియోగం చేసుకోవాలి. అప్పుడే నిజమైన వినియోగదారుల రక్షణ విజయంతో సాధించబడుతుంది. వినియోగదారుల ప్రయోజనాలను తగిన వేదికలలో పరిగణనలోకి తీసుకుంటారు. వినియోగదారుల సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకోవడానికి ఏర్పడిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించే హక్కు కూడా ఇందులో ఉంది. వినియోగదారులు రాజకీయేతర, వాణిజ్యేతర వినియోగదారు సంస్థలను ఏర్పాటు చేయాలి. వీటిని ప్రభుత్వం, ఇతర సంస్థలు వినియోగదారులకు సంబంధించిన విషయాలలో ఏర్పాటు చేసిన వివిధ కమిటీలలో ప్రాతినిధ్యం వహించవచ్చు. అన్యాయమైన వాణిజ్య పద్ధతులు లేదా వినియోగదారులను అన్యాయంగా దోపిడీ చేయడంపై పరిష్కారం కోరేహక్కు కూడా ఉంది. ఇందులో వినియోగదారుల నిజమైన ఫిర్యాదులను న్యాయంగా పరిష్కరించే హక్కు కూడా ఉంటుంది. వినియోగదారులు తమ నిజమైన ఫిర్యాదులకోసం ఫిర్యాదుచేయాలి. చాలా సార్లు వారి ఫిర్యాదు విలువ తక్కువగా ఉండవచ్చు కానీ మొత్తం సమాజంపై దాని ప్రభావం చాలాపెద్దదిగా ఉండవచ్చు. వారు తమ ఫిర్యాదుల పరిష్కారం కోసం వినియోగదారుల సంస్థల సహాయం కూడా తీసుకోవచ్చు. మార్కెట్లు ప్రపంచీ కరణ చెందుతున్నందున, తయారీదారు, తుది వినియోగ దారు మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని దూరం చేయడం, కొను గోలు తర్వాత ఫిర్యాదులను బలమైన పరిష్కార వ్యవస్థ ద్వారా వినాలి. దీని కోసం, వినియోగదారుల వివాదాల పరిష్కార సంస్థలు (కన్స్యూమర్ ఫోరమ్‌లు లేదా వినియో గదారుల కోర్టులు అని ప్రసిద్ధి చెందాయి) చట్టం ప్రకారం జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో వినియోగదారుల ఫిర్యా దులకు వ్యతిరేకంగా సరళమైన చవకైన త్వరిత పరిష్కా రాన్ని అందించడానికి ఏర్పాటు చేయబడ్డాయి. కొనుగోలు చేసే ముందు వినియోగదారుడు ఉత్పత్తులు, సేవల భద్రత, నాణ్యతను గుర్తుంచుకోవాలి. తమకు ఏమి కావాలో, అవసరమైన దాని గురించి బాగా శ్రద్ధ వహించాలి. వ్యాపారులకు వారు ఖచ్చితంగా ఏమి కోరుకుంటున్నారో చెప్పాలి. వస్తువులు లేదా సేవల పట్ల వారి అసంతృప్తినినిజాయితీగా న్యాయమైన రీతిలో వ్యక్తం చేయడం, దాఖలు చేయడం వినియోగదారు బాధ్యత. ముఖ్యంగా ప్రపంచీకరణ, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, ఇకామర్స్ మార్కెట్లు మొదలైన కొత్త యుగంలో వినియోగదారుల రక్షణ కోసం నిబంధనలను మరింత బలోపేతం చేయడానికి, వినియోగదారుల రక్షణ చట్టం 1986 స్థానంలో వినియోగదారుల రక్షణ చట్టం 2019 రూపొందించబడింది. వినియోగదారుల రక్షణ చట్టం 2019 దాని పరిధిలోని ఇకామర్స్ లావాదేవీలను స్పష్టంగా కలిగి ఉంటుంది. డిజిటల్ లేదా ఎలక్ట్రానిక్ నెట్‌వర్క్ ద్వారా డిజిటల్ ఉత్పత్తులతో సహా వస్తువులు లేదా సేవలను కొనుగోలు చేయడం లేదా విక్రయించడం ఇకామర్స్‌గా నిర్వచించబడింది. ప్రజలు, వినియోగదారుల ప్రయోజనాలకు హాని కలిగించే తప్పుడు లేదా తప్పుదారి పట్టించే ప్రకటనలకు సంబంధించిన విషయాలను నియంత్రించడానికి 2020 సంవత్సరంలో సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ స్థాపించబడింది. ప్రకటనల ఆమోదం కోసం తగిన శ్రద్ధ అవసరం, తద్వారా ఒక ప్రకటనలో అటువంటి ఆమోదం అటువంటి ప్రాతినిధ్యం వహించే వ్యక్తి, సమూహం లేదా సంస్థ నిజమైన, సహేతుకమైన ప్రస్తుత అభిప్రాయాన్ని ప్రతిబింబించాలి. దాని గురించి తగిన సమాచారం లేదా అనుభవంపై ఆధారపడి ఉండాలి. గుర్తించబడిన వస్తువులు, ఉత్పత్తి లేదా సేవతో పాటు మోసపూరితంగా ఉండకూడదు. ఇంకా వినియోగ దారులు ఆర్థిక మోసం, ఉద్యోగ మోసం వైవాహిక మోసాల నుండి రక్షణ కలిగిస్తుంది. ●

# విజయవాడ వార్త



## వంట గ్యాస్ కొరత లేదు

### -తహశీల్దార్ నరసింహారావు

**కంచికచర్ల మార్చి 14 ప్రభాతవార్త:** కంచికచర్ల మండలంలో వంట గ్యాస్ కొరత లేదని వినియోగదారులు ఆందోళన చెందవలసని అవసరం లేదని ఎవరైనా కృత్రిమ గ్యాస్ కొరత సృష్టించేందుకు ప్రయత్నించిన, బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కంచికచర్ల తహసిల్దార్ సిహెచ్ నరసింహారావు హెచ్చరించారు. కంచికచర్ల పట్టణంలోని రాజ్యలక్ష్మి హెచ్.పీ గ్యాస్ కంపెనీని తహసీల్దార్ సందర్శించి వినియోగదారులతో మాట్లాడి గ్యాస్ కంపెనీ వద్ద ఉన్న పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంటగ్యాస్ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా , గ్యాస్ సరఫరా చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని, ఎప్పటికప్పుడు మా సిబ్బంది చే పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. కంచికచర్ల మండలంలో గ్యాస్ కొరత ఉన్నట్లు అపోహలు ఉన్నాయని అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. కంచికచర్ల మండలంలో ప్రస్తుతానికి ఎటువంటి గ్యాస్ సమస్యలు లేవని స్పష్టం చేశారు. ఎవరైనా కృత్రిమ గ్యాస్ కొరత సృష్టించి గ్యాస్ వినియోగదారులను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్యాస్ ఏజెన్సీలు, సరఫరా సంస్థలు గ్యాస్ వినియోగదారులను ఆందోళనకు గురి చేయకుండా వారికి ఇబ్బంది లేకుండా సకాలంలో గ్యాస్‌ను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## 10 పరీక్షలకు సర్వం సిద్ధం

### ఎంఈవో రాజశేఖర్

**ఎ కొండూరు, మార్చి 14, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు కృష్ణారావుపాలెం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలుర పాఠశాల / కళాశాల పరీక్షా కేంద్రాల్లో ఈ నెల 16 సోమవారం నుండి 10వ తరగతి పరీక్షలు విద్యార్థులు రాయటానికి సర్వం సిద్ధం చేశారు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభమై, మధ్యాహ్నం 1.45 గంటలకు ముగుస్తాయని ఎ కొండూరు కేంద్రాన్ని కేటాయించడం స్థానిక ఎ కొండూరు మండలంలో పరీక్షా కేంద్రాలు కేటాయించకుండా దూరంలో ఉన్న వేరే మైలవరం మండలం చిలుకూరి వారిగూడెం హైస్కూల్ కేంద్రాన్ని కేటాయించడం పట్ల విద్యార్థులు తల్లిదండ్రులు ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శించారు. ఎంఈవో ఎం రాజశేఖర్ తెలిపారు. మండలంలోని జడ్పీ హైస్కూళ్ల జిటి డబ్ల్యు కెపిబివి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాల్లో పరీక్షలకు




హాజరై పరీక్షలకు హాజరై పరీక్షలు రాస్తారని ఎంఈవో-1 ఎం రాజశేఖర్ తెలిపారు. అయితే ఇదే మండలంలోని చీమలపాడు రామచంద్రాపురం హైస్కూళ్లకు చెందిన విద్యార్థినీ, విద్యారర్థులకు మైలవరం మండలం చిలుకూరి వారి గూడెం హైస్కూలు పరీక్షా కేంద్రాన్ని కేటాయించడం స్థానిక ఎ కొండూరు మండలంలో పరీక్షా కేంద్రాలు కేటాయించకుండా దూరంలో ఉన్న వేరే మైలవరం మండలం చిలుకూరి వారి గూడెం హైస్కూల్ కేంద్రాన్ని కేటాయించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శించారు.

## పగలు ఎల్ఈడి విద్యుత్తు దీపాల కాంతులు

## ఆపే నాథుడే లేడా..

**ఎ కొండూరు, మార్చి 14, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలోని 4 మండలాల్లోని ఆయా గ్రామ పంచాయతీల్లో రాత్రి పగలు అనే తేడా లేకుండా వీధిలో ఎల్ఈడి బల్బుల దీప కాంతలుకు ఆయా గ్రామాల ప్రజలు పంచాయతీ శాఖ అధికారులు నిర్లక్ష్య తీరును విమర్శించారు. గత దశాబ్దకాలం పైగా ఈ ఎల్ఈడి వీధి దీపాలను నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని ఏర్పడిన సమయంలో మంత్రి నారా లోకేష్ అప్పట్లో ఈ ఎల్ఈడి బల్బులను గ్రామాల్లో ఏర్పాటు చేసి వీధి దీపాల కాంతులతో జిగేల్‌మనిపించారు. కాని ఆ బల్బులు గత దశాబ్దకాలంగాపైగా రాత్రి పగలు అనే తేడా లేకుండా ముఖ్యంగా పగలు వెలుగుతుండడంవల్ల ఈ విద్యుత్ వినియోగం వినియోగదారులపై అధనంగా పడుతోందని ఇకనైనా నియోజకవర్గంలో తిరువూరు ఎ కొండూరు విసన్నపేట గంపలగూడెం మండలాల్లోని ఆయా గ్రామ పంచాయతీల్లో పగలు నిరుపయోగంగా వెలుగుతున్న ఎల్ఈడి విద్యుద్దీపాలను ఆర్పే విధంగా చర్యలు తీసుకుని



వినియోగదారులపై పడుతున్న ఈ అధనపు భారం నుండి కాపాడాలని ప్రజలు గృహ విద్యుత్ వినియోగదారులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## చెత్త రహిత గ్రామాలే ప్రభుత్వ ధ్యేయం

**గంపలగూడెం, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో చెత్తరహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో 17 గ్రామ పంచాయతీలకు చెత్తను చేరవేసే వాహనాలను క్లాప్ మిత్రాలకు



అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త,చెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు చేరవేసి, చెత్త రహిత గ్రామాలుగా తయారు చేయాలని తిరువూరు ఎమ్మెల్యే కే శ్రీనివాసరావు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ సరస్వతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యుడు కే శామ్యూల్, గాదెవారి గూడెం సర్పంచ్ చెన్నా శ్రీనివాసరావుతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు

## బుడమేరులో విస్తృత స్థాయిలో యాంటీ లార్వా ఆపరేషన్లు

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 14,ప్రభాతవార్త** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దోమల వ్యాప్తిని నియంత్రించేందుకు బుడమేరు కాల్వలో విస్తృత స్థాయిలో యాంటీ లార్వా ఆపరేషన్లు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు బయాలజిస్ట్ కామేశ్వరరావు అధ్వర్యంలో ఈ చర్యలు చేపట్టారు.కార్యక్రమంలో భాగంగా బుడమేరు కాలువలో పెరిటిన గుర్రపుడెక్కలను ట్రాక్సర్ మెషిన్ సహాయంతో తొలగించారు. కాలువలో పేరుకుపోయిన చెత్త,వ్యర్థాలను బోట్ల సహాయంతో పూర్తిగా తొలగిస్తూ పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. దోమల పెరుగుదలకు కారణమయ్యే లార్వాను పూర్తిగా నిర్మూలించేందుకు ఆధునిక



సాంకేతికను వినియోగించారు.డ్రోన్ సాయంతో కాల్వ గట్లు,చేరుకోలేని ప్రాంతాల్లో ప్రత్యేక యంయల్ ఆయిల్ స్ప్రే చేయడం ద్వారా అక్కడ ఉన్న లార్వాను నిర్మూలించే చర్యలు చేపట్టారు. ఈ చర్యల ద్వారా దోమల ఉత్పత్తిని ప్రారంభదశ లోనే అడ్డుకోవడం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు. విజయవాడ నగరంలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నియంత్రించేందుకు నగరపాలక సంస్థ నిరంతరం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని, అందులో భాగంగా కాలువలు,నీటి నిల్వ ప్రాంతాలు,మురుగునీటి మార్గాలు వంటి ప్రాంతాల్లో యాంటీ లార్వా చర్యలు క్రమం తప్పకుండా చేపడుతున్నామని తెలిపారు. నగర ప్రజలు కూడా తమ తమ ఇళ్ళ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల నివారణా చర్యల్లో నగరపాలక సంస్థకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## వంట గ్యాస్ సరఫరా పై నిరంతర పర్యవేక్షణ

### ఎన్‌టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్

**విజయవాడ, మార్చి 14, (ప్రభాతవార్త) :** జిల్లాలో వంట గ్యాస్ సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ తెలిపారు. అధికారులతో కలిసి జేసీ ఇలక్కియ శనివారం విజయవాడ ఆటోనగర్‌లోని మాధవ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాన్ని, హెచ్‌పీ గ్యాస్ గోదామును ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్యాస్ సరఫరా ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ గృహ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ నిల్వలు అవసరం మేరకు ఉన్నాయని, సరఫరా వ్యవస్థను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షి స్తున్నారని పేర్కొన్నారు. వినియోగదారులు గ్యాస్ కొరతపై ఎలాంటి అపోహలకు లోనుకావద్దని, సాధారణ విధంగానే గ్యాస్ సరఫరా కొనసాగుతోందని తెలిపారు. గ్యాస్ ఏజెన్సీలు కూడా వినియోగదారులకు నిర్దేశ సమయానికి సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వంట గ్యాస్ సరఫరాకు సంబంధించి ఏవైనా సమస్యలు తలెత్తినట్లయితే లేదా ఫిర్యాదులు ఉన్నట్లయితే జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. ఇందుకోసం 9154970454 ఫోన్ నంబర్‌తో కంట్రోల్ రూం అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ప్రజలు అనవసరంగా గ్యాస్ నిల్వ చేసుకోవడం లేదా అపోహలను నమ్మడం వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశముందని, అందువల్ల అలాంటి చర్యలకు పాల్పడకూడదని జేసీ ఇలక్కియ విజ్ఞప్తి చేశారు. జేసీ వెంట డీఎస్‌వో పి.వాణి, ఏఎస్‌వో వి.శ్రీనివాస్, విజయవాడ తూర్పు తహసీల్దార్ ఆర్.రోహిణిదేవి తదితరులు ఉన్నారు.

## ప్రవాసాంధ్రుల వారధి కోమటి జయరాం

**పెనమలూరు మార్చి14,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధిగా కోమటి జయరాం నియమితులైన సందర్భంగా ఆదివారం మురళీరిసార్ట్స్ లో ఆత్మీయ



అభినందనసభ కన్నుల పండుగగా నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున ప్రత్యేక ప్రతినిధిగా కోమటి జయరాం పదవీబాధ్యతలు స్వీకరించారు.ఆంధ్రప్రదేశ్ లోక్‌సభా శాశన మండలి అంతా శాశనసభ్యులు,మంత్రులు అంతా ఒక్క వేదికపై కోమటి జయరాంను సన్మానించి,వారితో ఉన్న పరిచయ భావాలను అక్షరమాలలుగా వేసి పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందన గజమాలలతో సత్కరించారు.స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ చంద్రబాబు పాలన దేశానికి అవసరం అని నమ్మినవ్యక్తి కోమటి అని తెలిపారు.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు దేశవిదేశాలలో తెదేపా జెండా ను ఎగురవేయటానికి ఎనలేని కృషి చేసాడని అభినందించారు. పార్టీప్రతిష్ట కొరకు పాటుపడిన వారిని తెదేపాపార్టీ ఎన్నడూ మరువదని గుర్తుంచుకుంటుందని గర్తుచేసారు.వ్యవసాయశాఖ మంత్రి అచ్చెంనాయుడు మాట్లాడుతూ పార్టీ గెలుపు కొరకు ఎన్ఆర్ఐలను ఏకతాటిమీద నడిపించిన ఘనత కోమటిదేనని ఉద్ఘాటించారు.కేంద్ర కమ్యూనికేషన్స్ గ్రామీణాభివృద్ధి శాఖ రాష్ట్ర మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ పార్టీ విజయానికి సారథిగా ప్రవాసాంధ్రులకు వారధిగా ఉండి తెలుగుదేశం విజయానికి ఒక కారకుడు అని కీర్తించారు. బుద్ధావెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖామంత్రి పయ్యావుల కేశవ్,కామినేని శ్రీనివాస్,సి.యం. రమేష్,సినీనటులు రాజేంద్రప్రసాద్,ఆర్‌పి పట్నాయక్, శాశనసభాపతి రఘురామకృష్ణంరాజు, కొల్లురవీంద్ర, టిడి జనార్ధన్,సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి ఎన్ వెంకటరమణ,కేశినేని శివనాథ్,నన్నపనేని రాజకుమారి,ఉండవల్లి శ్రీదేవి,గరికపాటి రామమోహనరావు,ఎమ్మెల్యే బోడేప్రసాద్, మంత్రి వర్గం పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తిరువూరు, మార్చి 14, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టౌన్ జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన జనసైనికులుపట్టణంలోని 10,11వ వార్డుల్లో జనసేన నేతలు లింగినేని సుధాకర్ (అడ్వకేట్) పసుపులేటి రవీంద్ర ఆధ్వర్యంలో



జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించారు.లింగినేని సుధాకర్ (అడ్వకేట్) పసుపులేటి రవీంద్ర రామిశెట్టి జగన్ నామా నాగరాజు మరియు జనసేన నేతలుపార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం పట్టణంలో రాజుపేట నుండి బైపాస్ రోడ్డు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జనసైనికులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రావూల రాజేంద్ర కృష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యకర్త అజేయ్ కుమార్ వర్మ జనసేన పార్టీ సోషల్ మీడియా జస్టిస్ కన్వీనర్ నంబూరి శ్రీనివాసరావు జనసేన పార్టీ సీనియర్ నాయకులు పరసా పుల్లారావు ఉయ్యూరు జయప్రకాష్ బత్తుల వెంకటేశ్వరరావు పెరుమళ్ళ మనోజ్ తోట రామకృష్ణ నెల్లూరి శ్రీనివాసరావు జొన్నాడ రంగారావు తోట నాగయ్య జె ప్రసాద్ రామిశెట్టి సతీష్ పలగాని సత్యనారాయణ వీర మహిళలు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ కొరతపై ఆందోళన వద్దు

### గ్యాస్ ఏజెన్సీ మేనేజర్

**తిరువూరు, మార్చి 14, ప్రభాతవార్త :** పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో గ్యాస్ కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఎవరూ భయాందోళనకు గురికావద్దని గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ కృష్ణవేణి తెలిపారు. విదేశాల నుంచి రావాల్సిన



గ్యాస్ సరఫరాలో ఒడిదుడుకులు ఏర్పడటం, రవాణా సమస్యలు తలెత్తడం వల్ల తాత్కాలికంగా కొరత ఏర్పడిందని ఆయన వివరించారు. ఇప్పటికే సరఫరా పరిస్థితులు క్రమంగా సర్దుబాటు అవుతున్నాయని, మరో నాలుగు నుంచి ఐదు రోజులలో గ్యాస్ సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని తెలిపారు. వినియోగదారులు అనవసరంగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే అందరికీ గ్యాస్ అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. అవసరమైతే ఇంటివద్దకే గ్యాస్ సరఫరా చేసే ఏర్పాట్లు కూడా చేయనున్నామని తెలిపారు. ప్రజలు సహనం పాటిస్తూ సమన్వయం చేసుకోవాలని ఆయన కోరారు.

## బిసిల అభ్యున్నతే

## కూటమి ప్రభుత్వ లక్ష్యం

**పెనమలూరు మార్చి14,ప్రభాతవార్త :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామనిత్వరలో బిసి రక్షణ చట్టం కూడా తీసుకురాబోతున్నామని రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు.శనివారం తాడిగడప బిసి డైరెక్టరేట్‌లో రాష్ట్ర బిసి ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత నేతృత్వంలో 9మంది మంత్రులతో బి.సి రక్షణ చట్టం రూపకల్పనభేటీ నిర్వహించారు.చట్టం రూపకల్పనకు తుదిరూపు ఇవ్వడానికి బిసి మంత్రులతో భేటీ నిర్వహించచి డ్రాఫ్ట్ సిద్ధం చేసామని తెలిపారు.కులం పేరుతో,వృత్తితో ఎరుతోగాని దూషిస్తే కఠిన చర్యలు ఉంటాయని బిసిల మాన,ప్రాణాలకు భరోసా కల్పించేలా బిసి రక్షణ చట్టాన్ని పటిష్టంగా రూపొందిస్తున్నామని తెలిపారు.దేశంలోనే తొలిసారిగా ఏపిలో బిసి రక్షణ చట్టం అమలుచేయబోతున్నాం అని తెలిపారు.బిసిలను అవమానంగాగాని, కించపరచేలా చూస్తే 15రకాల వేధింపులకు శిక్షలు ఖరారు చేయబోతున్నామని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5జోన్లలో ఉన్న బిసి సంఘాల ప్రతినిధులు అభిప్రాయాలతో నిర్ణయించబోతున్నామని తెలిపారు.సమ సమాజమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని బిసి లకు గౌరవప్రదమైన జీవనం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని బిసి ల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయం సి.ఎం సంకల్పమని బిసి లను అన్ని రంగాలలో ముందుంచాలన్నదే మా లక్ష్యమని మంత్రి సవిత సూచించారు.

## కానిస్టేబుల్‌ను అభినందించిన సిపి రాజశేఖరబాబు

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 14,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్-2 పరీక్షల్లో ఎన్టీఆర్ జిల్లా ఏఆర్ కానిస్టేబుల్



ఎక్సైజ్ ఎస్ఐగా సెలక్ట్ అయిన ఎఆర్ కానిస్టేబుల్ మెరుగుమాల శివ నాగ బ్రహ్మంను శనివారం సిపి రాజశేఖరబాబు కమీషనర్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏడిసిపి కె.కోటేశ్వరరావు,ఆర్ఐ వెల్ఫేర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కంచికచర్లలో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కంచికచర్ల మార్చి 14 ప్రభాతవార్త:** జనసేన పార్టీ 13వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కంచికచర్ల పట్టణంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాయిని సతీష్ ఆధ్వర్యంలో శనివారం నెహ్రూ సెంటర్ ప్రక్కన జనసేన జెండా దిమ్మ వద్ద పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నాయకులు కునికినపాడు సర్పంచ్ బండారుపల్లి సత్యనారాయణ పార్టీ జెండా ఎగురవేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ



సందర్భంగా కార్యకర్తలకు పాదచారులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఎన్నో ఆటు పోట్లు, మరెన్నో సవాళ్లు, అన్ని దాటుకుని చరిత్రాత్మక విజయం సాధించివన్ ఆఫ్ ది పవర్ ఫుల్ రీజనల్ పార్టీగా జనసేన పార్టీ నిలిచింది. జనసేన ఆశయాలు లక్ష్యాలు బడుగు బలహీన వర్గాల కోసం అన్నది సుస్పష్టం. పేదల కష్టాన్ని చూసి చలించే నేత జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్. రాష్ట్ర అభివృద్ధిలో , తెలుగు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో జనసేన పోషిస్తున్న పాత్ర అభినందనీయం అని ప్రతి ఒక్కరి నోట పలికేలా ఆయన ముందుకు వెళుతున్నారు. జనసేన పార్టీ 2014లో మార్చ్ 14న పార్టీని స్థాపించడం జరిగింది. ఎన్ని అవమానాలు, ఇబ్బందులు, సమస్యలు ఎదురైనా మొక్కవోని దీక్షతో పార్టీని బలోపేతం చేస్తూ ముందుకు సాగుతూ నేడు జనసేన పార్టీ అంటే ప్రజల్లో ఒక నమ్మకం, విశ్వాసం పెరిగింది. దానికి పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఎంతో కష్టపడ్డారు. దేశం హితం కోసం, సనాతన హైందవ ధర్మ రక్షణ కోసం పార్టీ ఎజెండాగా తీసుకొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీని ప్రతి గడప గడపకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రజలకు అండగా నిలుస్తూ వారి భవిష్యత్ కోసం పనిచేస్తున్న జనసైనికులకు, వీరమహిళలకు, నేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవిరెడ్డి శ్రీనివాసరావు, కొటారు దేవేంద్ర, కుసునూరు నరసింహారావు, పెద్దిరెడ్డి హరిబాబు, వనపర్తి పద్మారావు, జుర్రిపోతుల చంటిబాబు, పుప్పాల వేణుగోపాల్ , దేవిరెడ్డి అజయ్ బాబు, తోట ఓంకార్, కుర్ర నాని, రాంబాబు కంభంపాటి తిరుమలరావు చంద్రమౌళి, కృష్ణ కాళేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల సామాగ్రి పంపిణీ చేయడం అభినందనీయం : కోగంటి

**కంచికచర్ల మార్చి 14, ప్రభాతవార్త:** కంచికచర్ల పట్టణ పరిధిలోని చెవిటికల్లు రోడ్డు అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో శనివారం సాయంత్రం పదవ తరగతి



విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షిస్తూ బర్రె శంకరరావు తన సొంత నిధులతో చేపట్టిన ఉచిత ఎగ్జామ్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థిని విద్యార్థులను ఆశీర్వదించిన కంచికచర్ల మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కోగంటి బాబు ఈ సందర్భంగా కోగంటి బాబు మాట్లాడుతూ విద్యార్థులకు అండగా నిలుస్తూ వారికి ఎగ్జామ్ కిట్స్ అందించడం వరుసగా ఇది మూడవ సంవత్సరం కావడం ఎంతో సంతోషకరమని బర్రె శంకర్రావును అభినందించారు. ఈ కార్యక్రమంలో వేమా వెంకట్రావు, దేవిరెడ్డి శ్రీనివాసరావు, రొంపిచర్ల శ్యామ్, వాసు బర్రె, మేడిద శ్రీనివాసరావు, బనావత్ సైదులు , అయ్యప్ప ఓర్స్ రాజేష్, షేక్ జానీ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

**గంపలగూడెం, మార్చి 14, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం పాలైన సంఘటన శనివారం జరిగింది. గంపలగూడెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెనుగొలను గ్రామానికి చెందిన పటాపంచల శేషగిరి (22) భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తున్నారు. శేషగిరి తనకు రావలసిన డబ్బులు వసూల కోసం గంపలగూడెం వచ్చినట్లు స్థానికులు తెలిపారు. తిరుగు ప్రయాణంలో పెనుగొలను సెంటర్ సమీపన తన



మోపెడ్ అదుపుతప్పి రోడ్డుపై పడి తీవ్ర గాయాలు పాలయ్యారు. తలకు బలమైన గాయం కావడంతో శేషగిరి అక్కడకక్కడే మృతి చెందాడు. ఈ విషయమై మృతుని సోదరుడు పటాపంచల గోపి గంపలగూడెం పోలీస్ స్టేషన్ లో చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శశిధర్ తెలిపారు.

## కులమతాలకు అతీతంగా

## ఇఫ్తార్ విందులు

**ఎ కొండూరు, మార్చి 14, ప్రభాతవార్త :** ముస్లీం సోదరుల పవిత్ర రంజాన్ మాసంలో వచ్చే చివరి పది ఘనమైన 21, 23, 25, 27, 29 బేసి సంఖ్యల రాత్రుల్లో శనివారం షబేఖాదర్, లైలతుల్ ఖాదర్ 25న ఘనమైన రాత్రిని పురస్కరించుకుని ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె



దర్బార్ బాబె ఎ బాగ్దాద్‌లో అలుపెరుగని అన్నదాత, నఖీబుల్ ఔలియా హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బొగ్దాది బాబా వారి దివ్య ఆశీస్సులతో పీఠాధిపతి బాబా ఆధ్యాత్మిక వారసుడు పీర్‌జాదా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా రంజాన్ ఉపవాస రోజా దీక్షాపరులకు శనివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ రంజాన్ నెల చివరి పదిరోజుల్లో మఘ్‌ఫిరత్ నరకాగ్ని నుండి కాపాడే ఈ 7రాత్రుల్లో ఈ షబేఖాదర్, లైలతుల్ ఖాదర్ ఘనమైన రాత్రిని జగత్ ప్రవక్త హజరత్ ముహమ్మద్ ముస్తఫా సల్లాల్లాహు అలైమివ సల్లం వారు వారి హదీస్ గ్రంథం ద్వారా వెతకాలని బోధించారని వారి బోధనల ప్రకారం ఈ రంజాన్ నెలలో ఈ షబేఖాదర్ రాత్రి ఎప్పుడు వస్తుందో కచ్చితంగా తెలియదుకాని ఈ నెల చివరి 10 రోజుల్లో ఈ షబేఖాదర్ ఘనమైన రాత్రి వెతకాలని జగత్‌ప్రవక్త బోధనల ప్రకారం ఈ ఘనమైన రాత్రి వెతకాలని జగత్ ప్రవక్త బోధనల ప్రకారం ఈ ఘనమైన రాత్రి కోసం తెల్లవార్లు మస్జీద్‌లలో జాగారం ప్రత్యేక ప్రార్థనలు దువాల ద్వారా అల్లాను వేడుకుంటూ తపిస్తుంటారని పీఠాధిపతి ఖాజా మొహియుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ ఇఫ్తార్ విందులు ఈ రంజాన్ నెల ప్రారంభం నుండి అతావుల్లా బాబా దర్బార్‌లో కులమతాలకతీతంగా నిర్వహిస్తూ సోదర సమానత్వం, ఐక్యతాభావం కులమత వర్గ విచక్షణ లేకుండా అందరూ సమానమే మతాలకన్నా మానవత్వం గొప్పనే భావనే ఈ ఇఫ్తార్ విందు ముఖ్య ఉద్దేశమని ఖాజా మొహియుద్దీన్ తెలిపారు.

## నేడు కౌలు రైతుల సమస్యలు పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సమావేశాన్ని జయప్రదం చేయాలి : పాశం రామారావు

**పెదనందిపాడు, మార్చి 14, (ప్రభాతవార్త)** కౌలు రైతుల సమస్యలను పరిష్కరించాలని కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాశం రామారావు డిమాండ్ చేశారు.శనివారం మండలంలోనిపెదనందిపాడు.వరగాని, నాగులపాడు,పుసులూరు, కాకుమాను మండలంలోని కొమ్మూరు తదితర గ్రామాలలో కౌలు రైతులతో సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో 70 శాతం మంది కౌలు రైతులే నేడు వ్యవసాయం చేస్తున్నారని, ప్రభుత్వాలు మారినా వారి సమస్యలను ఎవరూ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల



మద్దతు లేకపోవడం వలన కౌలు రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని తెలిపారు. కౌలు రైతులకు భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. బ్యాంకుల ద్వారా సాగు రుణాలు ఇప్పించాలన్నారు. అన్నదాత సుఖీభవ ఇతర ప్రభుత్వ పథకాలు వారికే ఇవ్వాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా వర్తింపజేసే పంటల బీమా పథకాన్ని కౌలు రైతులకు ఇవ్వాలని కోరారు. కౌలు రైతుల సమస్యలు పరిష్కరిస్తామని కూటమి ప్రభుత్వం హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటివరకు ఆ దిశగా అడుగులు పడటం లేదన్నారు. కౌలు రైతుల సమస్యలపై చర్చించడానికి, కార్యాచరణ రూపొందించడానికి ఆదివారం ఉదయం 10 గంటలకు పెదనందిపాడు లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో జరిగే కౌలు రైతుల సంఘం సమావేశంలో కౌలు రైతులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.... ..పుసులూరు లో శనగల కొనుగోలు కేంద్రం వెంటనే ఏర్పాటు చేయాలి.. .... పుసులూరు లో మార్క్ ఫెడ్ ద్వారా శనగల కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని పాశం రామారావు కోరారు. రావిపాడు, గోగులమూడి, పుసులూరు గ్రామాలకు చెందిన రైతుల శనగలను పుసులూరు లోని జిడిసిఎంఎస్ సంస్థ ద్వారా కొనుగోలు చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారులు చెప్పారని, ఇంతవరకు పుసులూరు లో శనగల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదని చెప్పారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు క్వింటా శనగలు 4,800 నుంచి 5,000 రూపాయలకు ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారని పేర్కొన్నారు. ఎకరా శనగ పంట పండించడానికి 50 వేల రూపాయల వరకు రైతులు పెట్టుబడి పెడుతున్నారని, సుమారుగా 8 క్వింటాళ్లు దిగుబడి వస్తుందని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 5,875 రూపాయలు దక్కక పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. వెంటనే పుసులూరు లో శనగల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెదనందిపాడు, పాలపర్రు లలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో నిబంధనలు సడలించి కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు. త్వరలో మొక్కజొన్న పంట కోతకు రానున్న సందర్భంగా మద్దతు ధర క్వింటాకు 2,400 రూపాయలు కల్పించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొత్త వెంకటశివరావు, ముద్దన వెంకటేశ్వర్లు, దొప్పలపూడి రమేష్ బాబు, నల్లమోతు రాజేంద్ర, పసుపులేటి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో పన్ను బకాయిలను చెల్లించండి : మున్సిపల్ కమీషనర్

**తెనాలి మున్సిపాలిటీ మార్చి14(ప్రభాతవార్త):** మార్చి నెల చివరికి ఈ ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో,పురపాలకసంఘ బకాయిలను వెంటనే చెల్లించాలని,మున్సిపల్ కమీషనర్ రామ అప్పల నాయుడు పట్టణ ప్రజలను కోరారు. శనివారం రెవిన్యూ అధికారులతో కలిసి పన్ను బకాయిదారుల నివాసాలకు వెళ్లి వారితో మాట్లాడారు. ఇప్పటి వరకు 75 పన్ను వసూళ్లు అయ్యాయని,




ఈ నెలాఖరుకు నూరు శాతం పన్ను వసూళ్ల లక్ష్యంగా ముందుకువెళుతున్నామన్నారు.కావున ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలన్నారు.అనంతరం పట్టణంలోని 29వ వార్డు సుల్తానాబాద్ లో పర్యటించారు. స్థానికులతో మాట్లాడి వారికి పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.హోమ్ కంపోస్ట్ తయారీ విధానాన్ని వివరించి, హోమ్ కంపోస్ట్ వల్ల ప్రయోజనాలు వివరించారు.అదేవిదంగా తడి చెత్త,పొడి చెత్త విధానాన్ని ఖచ్చితంగా పాటించాలన్నారు.అలాగే తడి చెత్త పొడి చెత్త లను వేర్వేరుగా సేకరించాలని సిబ్బందికి సూచించారు.

## త్యాగానికి ప్రతీక రంజాన్

### ఇఫ్తార్ విందులో ఎమ్మెల్సీ ఆలపాటి

**తెనాలి మున్సిపాలిటీ, మార్చి14,(ప్రభాతవార్త):** పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. శనివారం



సాయంత్రం పట్టణంలోని 28వ వార్డులో, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రావి కృష్ణమోహన్ (చిన్ని)ఆధ్వర్యంలో, స్థానిక నాయకులు షేక్ రహంతుల్లా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరై,రంజాన్ మాసంలో ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఆలపాటి చేతులమీదుగా ప్రారంభించారు. శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఉపవాస దీక్ష విరమించిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ప్రారంభించారు.ముందుగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం. ఎంఎల్సి ఆలపాటి మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష విరమించిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు వడ్డించటం చాలా ఆనందంగా ఉందని,రంజాన్ పండుగ అంటేనే త్యాగానికి ప్రసిద్ధి అని, ముస్లింల ఐక్యతకు తోటి వారికి సహాయం చేసే వారి దాతృత్వానికి అల్లా అండగా ఉంటాడని, ప్రతి ఒక్కరూ అల్లా మార్గంలో పయనించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెదేపా అధ్యక్షులు ఎండి.ఖుద్దూస్,తెనాలి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కోగంటి రోహిత్, పలువురు మైనారిటీ నాయకులు,పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## తెనాలిలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తెనాలి టౌన్,మార్చి14,(ప్రభాతవార్త):** జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి, తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు, తెనాలి నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం, జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెనాలి నియోజకవర్గంలోని జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను ఆవిష్కరించి,జనసేన పార్టీ



స్థాపకుడు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని స్మరించుకుంటూ పార్టీ ఆవిర్భావ లక్ష్యాలను గుర్తు చేసుకున్నారు.నిజాయితీ రాజకీయాలకు కట్టుబడి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు.యువతకు ధైర్యం, నమ్మకం నింపే శక్తిగా జనసేన పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. అలాగే పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సేవే లక్ష్యంగా జనసేన పార్టీ మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ ప్రముఖ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే జనసేన పార్టీ లక్ష్యం

**వట్టిచెరుకూరు, మార్చి 14, ప్రభాతవార్త :** పేదల సంక్షేమం కోసమే జనసేన పార్టీ ఆవిర్భవించిందని ఆ పార్టీ నేతలు పేర్కొన్నారు. గుంటూరు రూరల్ మండలం, ఏటుకూరు గ్రామంలో శనివారం జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ



వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి జనసేన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నేతలు ఉగ్గిరాల సీతారామయ్య, 16వ డివిజన్ కార్పొరేటర్ దాసరి లక్ష్మీదుర్గ, జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య మాట్లాడుతూ..స్వలాభం లేకుండా పేదల కోసం నిరంతరం శ్రమిస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీకి ప్రతి ఒక్కరు అండగా నిలబడాలన్నారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి కృషి జరుగుతుందని తెలియజేశారు. ఛత్రపతి శివాజీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, విప్లవ వీరులు భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి మహనీయుల జీవితాలే జనసైనికులకు స్ఫూర్తి అన్నారు. అనంతరం కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రారంభంలో భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, భగత్ సింగ్, డాక్టర్.బి. ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, పంచాయతీ రాజ్, ఆటవి శాఖల ద్వారా ప్రజా సమస్యలపై స్పందిస్తున్న నేత అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో ఆగిపోయిన రోడ్లు, విద్యుత్, మంచినీరు, చెరువుల అభివృద్ధి, ప్రజల కోసం పనిచేస్తున్న గొప్ప మహనీయులు పవన్ కళ్యాణ్ అన్నారు.

## పేదలఆరోగ్యం పట్ల కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం "నరేంద్ర జీవితం"

**తెనాలి టౌన్ మార్చి14(ప్రభాతవార్త):** పేదల ఆరోగ్యం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధకి నిదర్శనం రాచగొర్ల జీవ నరేంద్ర ఉదంతం. వివరాల్లోకి వెళితే,నడవలేని స్థితి, ఎన్నో ఏళ్లుగా పడుతున్న వేదన, తన కాళ్ల మీద తాను నిలబడాలనే బలమైన కోరిక.. ఇవన్నీ రాచగొర్ల జీవ నరేంద్ర జీవితంలో ఒక తీరని కలగా మిగిలిపోయాయి.సెరిబ్రల్ పాల్సీ డిప్లేజియా అనే సమస్య కారణంగా ఆయన నడవలేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ఇటీవల తెనాలి పర్యటనకు వచ్చిన సమయంలో, జీవ నరేంద్ర కుటుంబ సభ్యులు మంత్రి ని కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. వారి ఆవేదనను విన్న మంత్రి తక్షణమే స్పందించారు. మంత్రి ఆదేశాల మేరకు, గుంటూరు జిల్లా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ విజయ్ ప్రకాష్ వెంటనే రంగంలోకి దిగి,బాధితుడి ఆరోగ్య నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించి, తగిన చికిత్స నిమిత్తం తెనాలిలోని అవినాష్ నర్సింగ్ హోమ్ కు రిఫర్ చేశారు. మంత్రి రిఫరెన్స్ మరియు అధికారుల సమన్వయంతో, ప్రముఖ వైద్యులు డాక్టర్ తడిబోయిన అఖిలేష్ తక్షణమే స్పందించి, రెండు కాళ్లకు శస్త్రచికిత్స అవసరమని గుర్తించారు. ఎటువంటి ఖర్చు లేకుండా పూర్తి ఉచితంగా చికిత్సను అందించడానికి ప్రణాళిక చేశారు.దీనిలో భాగంగా ముందడుగుగా మార్చి 5న కుడి కాలికి శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది.మరో 45 రోజుల విశ్రాంతి తర్వాత రెండో కాలికి శస్త్రచికిత్స జరగనుంది.పేద ప్రజల ఆరోగ్యం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఈ ఘటన ఒక నిదర్శనంగా నిలుస్తుంది.



## హెచ్పివి టీకాతో బాలిక గర్భాశయ క్యాన్సర్ నివారణ

### -డిఐఓ డాక్టర్ శ్రావణ్ బాబు

**వట్టిచెరుకూరు,మార్చి14, ప్రభాతవార్త :** హెచ్పివి టీకాతో బాలికల గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ను పూర్తిగా నివారించవచ్చని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శ్రావణ్



బాబు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వట్టిచెరుకూరు, కాట్రపాడు గ్రామాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం బాలికలకు హెచ్పివి టీకా అందించే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఐఓ డాక్టర్ శ్రావణబాబు హాజరై మాట్లాడుతూ..నేటి బాలికలే రేపటి మహిళలు. వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.14 ఏళ్ళు నిండిన వయస్సు గల బాలికలకు హెచ్పివి (హ్యూమన్ పాపిల్లోమా వైరస్) టీకా వేయించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చన్నారు.14 సంవత్సరాల వయస్సు గల బాలికలందరికీ ఈ టీకా తప్పనిసరిగా అందేలా ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసు కుందని తెలియజేశారు.మానవ శరీరానికి సహజసిద్ధంగా ఉండే వ్యాధి నిరోధక శక్తి గురించి వివరించారు. పుట్టినప్పటి నుంచి తల్లిపాల ద్వారా లభించే సహజ రోగనిరోధక శక్తితో పాటు, టీకాల ద్వారా ఏర్పడే సంపాదిత రోగనిరోధక శక్తి ఆరోగ్య పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ప్రభుత్వం రూ.4 వేల ఖరీదు చేసే టీకాను 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక వైద్యులు డాక్టర్ శివాని, డాక్టర్ సరిత, డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ దివ్యశ్రీ మాట్లాడుతూ..జలుబు, దగ్గు వంటి అంటువ్యాధులతో పాటు మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్, కిడ్నీ సమస్యల వంటి దీర్ఘకాలిక వ్యాధుల పట్ల కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎన్సీడి 4.0 సర్వే ద్వారా ప్రతిఇంటి ఆరోగ్య వివరాలను సేకరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామాల్లో ఎవరైనా అనారోగ్యంతో బాధపడుతున్నావారి వివరాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. వ్యాధులు సోకిన తర్వాత చికిత్స చేయడం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత ముఖ్యమన్నారు. చిన్నతనం నుంచే పిల్లలకు అవసరమైన అన్ని రకాల టీకాలను సకాలంలో వేయించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని వివరించారు. అనంతరం టీకా వేయించుకున్న బాలికలకు ధ్రువపత్రాలు అందించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ విజయ సుశీల, పిహెచ్ఎన్ లక్ష్మీకుమారి, ఆరోగ్య పర్యవేక్షకులు ఎం. వెంకటేశ్వరరావు, హెచ్వి రత్నప్రియ, ఫార్మసిస్ట్ లక్ష్మణ్ కుమార్, ఏఎన్ఎంలు రజిని, లలిత, స్టాఫ్ నర్స్ లు, ఆశ వర్కర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ బ్లాక్ మార్కెటింగ్ ఆపాలంటూ సిపిఎం నిరసన

**తెనాలి టౌన్ మార్చి14,(ప్రభాతవార్త):** ఇరాన్ పై అమెరికా దాడులు ఆపాలని,గ్యాస్ సప్లయ్ పున రుద్ధరించాలని,బ్లాక్ మార్కెటింగ్ ఆపాలని కోరుతూ,శనివారం,సిపిఎం తెనాలి కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం తెనాలి కమిటీ కార్యదర్శి కే.బాబూప్రసాద్ మాట్లాడుతూ,ప్రపంచ పోలీసు అమెరికా మధ్య ప్రాచ్యలోని దేశాలపై దాడుల కు తెగబడ్డిందని,వెనుజులాపై దాడిచేసి అర్ధ రాత్రి,ఆ దేశఅధ్యక్షుడుని, ఆయన భార్యను అమెరికా తరలించారని చెప్పారు.అక్కడ బందీలుగా పెట్టి విచారణ చేపట్టారని,ఇరాన్ పై దాడిచేసి ఆ దేశ అధ్యక్షుడు ఖమేని ని దుర్మార్గంగా చంపారని,క్యూబా,ఉత్తర కొరి




యా,గ్రీన్ ల్యాండ్,లెబనాన్ దేశాలపై కూడా దాడులు చేస్తామని విర్రవీగుతున్న, అమెరికా ఆయా దేశాలలో తన తాబేదారులనుపెట్టి ఆ దేశసంపదలను కొల్లగొట్టాలని,ప్రత్యేకంగా ఆయిల్ నిక్షేపాలపై తన ఆధిపత్యం కొనసాగవలెనని అమెరికా యెత్తుగడ అన్నారు.యేదశలోను మన పాలకులు అమెరికా వైఖరిని ఖండిస్తూ ప్రకటనలు చేయడం లేదని,ఆయిల్ కంపెనీలు గ్యాస్ బుకింగ్ ఆపి వేశారని తెలిపారు రైతు సంఘం నాయకులు ఎం.శివసాంబిరెడ్డి మాట్లాడుతూ,గ్యాస్ బ్లాక్ మార్కెటింగ్ జరుగుతోందని,సిలిండర్ రు.2వేలకు అమ్ముతున్నారని చెప్పారు.టిడిపి జనసేన వైస్సార్సీపీ లు నోరు మేధ పట్లేదనిలేదన్నారు.ఎగుమతులు లేక పంటలు కొనేవారు లేక పాడైపోతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు షేక్.హుస్సేన్ వలి,ఆర్టిసి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఎస్.సుబ్రహ్మణ్యం,పోస్టల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పి.జోనేష్,దాలుమిల్లు యూనియన్ నాయకులు జీ.వెంకట సుబ్బయ్య, మార్కెట్ యార్డు ముఠా కార్మికసంఘం నాయకులు సిహెచ్.వీరాంజనేయులు, మున్సిపల్ పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు పిల్లి సుహాసిని,సీఐటీయూ తెనాలి డివిజన్ నాయకులు పి.రాజశేఖర్ రైతు సంఘం తెనాలి డివిజన్ అధ్యక్షుడు ఎం.సాంబశివరావు, టి.కాశి విశ్వనాథం,జూలురి వెంకటేశ్వర్లు,నక్కా నరసింహారావు,జీ.నాగలక్ష్మి, రమణ,చిట్టి,సంధ్య,అంజి తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు ఐరన్ స్క్రాప్ విగ్రహం రూపొందించిన కాటూరి ఆర్ట్ గ్యాలరీ

**తెనాలి మున్సిపాలిటీ,మార్చి14,(ప్రభాతవార్త):** మార్చి 16వ తేదీన అమరజీవి పొట్టి శ్రీరాములు



125వ జయంతిని పురస్కరించుకొని, రెండు టన్నుల ఐరన్ స్క్రాప్ తో తయారు చేసిన ఏకతల విమాన గోపురం మండపంలో ప్రతిష్టించిన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని కాటూరి ఆర్ట్ గ్యాలరీలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ సంఘం నాయకులు కేసన శంకరరావు, ప్రముఖ వ్యాపారవేత్త మరియు విజయవాడ కనకదుర్గ దేవాలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు తోటకూర వెంకట రమణరావు హాజరై కాటూరి ఆర్ట్ గ్యాలరీలో విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంఘం నాయకులు కేసన శంకరరావు మాట్లాడుతూ, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని కళాత్మకంగా రూపొందించి గ్యాలరీలో ఏర్పాటు చేయడం అభినందనీయం అని తెలిపారు.అదే విధంగా ప్రముఖ వ్యాపారవేత్త తోటకూర వెంకట రమణరావు మాట్లాడుతూ, కాటూరి ఆర్ట్ గ్యాలరీలో నిర్మించబడుతున్న అద్భుతమైన కళాఖండాలు తెనాలి ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తున్నాయని అన్నారు. వ్యర్థ లోహంతో ఇలాంటి అద్భుతమైన కళాఖండాన్ని తయారు చేయడం ద్వారా తెనాలి ఖ్యాతిని మరొకసారి జాతీయ స్థాయికి తీసుకువెళ్లారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కాటూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,వ్యర్థ లోహాన్ని సృజనాత్మకంగా వినియోగించి కళాఖండాలుగా మలచడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు వినూతమైన విగ్రహాలు తయారు చేయాలని ఉద్దేశంతో ఈ విగ్రహాన్ని రూపొందించామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి వినూత్న విగ్రహాలను కాటూరి ఆర్ట్ గ్యాలరీ లో ప్రదర్శించి తెనాలి నగరాన్ని ప్రముఖ కళా కేంద్రంగా అభివృద్ధి చేయడానికి కాటూరి ఆర్ట్ గ్యాలరీ నిరంతరం కృషి చేస్తుందని శి ల్పులు కళా రత్న కాటూరి వెంకటేశ్వరావు ,రవిచంద్రలు తెలిపారు.

## కిట్స్‌లో ఐడియాథాన్ నిర్వహణ

**వట్టిచెరుకూరు, మార్చి14, ప్రభాతవార్త :** మండలంలోని విజనంపాడు గ్రామ పరిధిలో ఉన్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో రెండవ సంవత్సరం సిఎస్సి విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు మిషన్ లెర్నింగ్, డీప్ లర్నింగ్, జనరేటివ్ ఏఐ మరియు డేటా అనలిటిక్స్ అంశాలపై ఐడియాథాన్ కార్యక్రమాన్ని




శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డిఐఓ సంస్థ సీఈఓ అండ్ ఫౌండర్ కార్తీక్ నామ హాజరై మాట్లాడుతూ..ఈ కార్యక్రమానికి ముందు విద్యార్థులకు పది రోజులు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించిన్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో విద్యార్థులకు ముఖ్యంగా మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, జనరేటివ్ ఏఐ మరియు డేటా అనలిటిక్స్ రంగాలపై అవగాహన కల్పించిన్నట్లు వివరించారు.అలాగే ఈ రంగాలకు సంబంధించిన ప్రాజెక్ట్ ఐడియాలను ఎలా రూపొందించాలి, వాటిని ఎలా అభివృద్ధి చేయాలి అనే అంశాలపై విద్యార్థులకు మార్గదర్శనం ఇచ్చారు. మిషన్ లెర్నింగ్ అనేది ఏఐ యొక్క ఉపసమితని, ఇది కంప్యూటర్ వ్యవస్థలో అనుభవం ద్వారా ఒక నిర్దిష్ట పనిపై వాటి పనితీరును మెరుగుపర్చుకోడానికి వీలు కల్పించే ఆల్గోరిథం, మరియు గణాంక నమూనాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెడుతుందని దాని ప్రధాన భాగంలో ఎంఎల్ అనేది డేటా నుండి నేర్చుకొని దాని ఆధారంగా నిర్ణయాలు తీసుకుని ప్రోగ్రామ్ లను సృష్టిస్తుందన్నారు. డీప్ లెర్నింగ్ అనేది మానవ మెదడు నిర్మాణం మరియు పనితీరు ద్వారా ప్రేరణ పొందిన యంత్ర అభ్యాసం యొక్క ప్రత్యేక ఉపసమితి అన్నారు.ఇది మానవ మెదడులోని న్యూరాన్ల సమాచారాన్ని ప్రాసెస్ చేసే విధానాన్ని అనుకరించడానికి రూపొందించబడిన కృత్రిమ నాడీ నెట్వర్క్ ఆధారంగా రూపొందించబడిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మొత్తం 21 జట్లు ఐడియాథాన్‌లో పాల్గొన్నట్లు తెలియజేశారు. విద్యార్థులు మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, జనరేటివ్ ఏఐ మరియు డేటా అనలిటిక్స్ మరియు జనరేటివ్ ఏఐ రంగాలకు సంబంధించి సృజనాత్మక ఆలోచనలు మరియు ప్రాజెక్ట్ ఐడియాలను న్యాయనిర్ణేతల ముందు ప్రదర్శించారు. ఆధునిక సాంకేతిక రంగాలకు అనుగుణంగా రూపొందించిన ఈ ప్రాజెక్ట్ ఆలోచనలు అందరినీ ఆకట్టుకున్నాయి. సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ఆర్.రమేష్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ప్రిన్సిపల్ డా.పి.బాబు, అకడమిక్ డైరెక్టర్ డా.కె.హరిబాబు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## తెదేపా నేత జాలయ్య మృతి పార్టీకి తీరని లోటు

### మండల టిడిపి మాజీ అధ్యక్షుడు విష్ణువర్ధన్

**అమరావతి, మార్చి14,(ప్రభాతవార్త):** అమరావతి మండల పరిధిలోని ధరణికోట గ్రామానికి చెందిన కొర్రపాటి జాలయ్య మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని అమరావతి మండల టిడిపి మాజీ అధ్యక్షులు మల్లాది విష్ణువర్ధన్ అన్నారు. శనివారం ధరణికోట గ్రామంలో జాలయ్య స్వగృహం వద్ద ఏర్పాటుచేసిన దిశ కర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొని జాలయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణువర్ధన్ మాట్లాడుతూ ధరణికోట గ్రామంలో జాలయ్య



తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి చేసిన కృషి అభినందనీయమని ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసి జాలయ్య కుమారుడు నరేంద్ర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ధరణికోట గ్రామ టిడిపి నాయకులు పెనుమచ్చు సాయిబాబు, దండ భాస్కరరావు, షేక్ జానీ, ఖమ్మం పాటి రోశయ్య, ఒకటవ వార్డు పంచాయతీ బోర్డు సభ్యులు బలుసు పాటి కరిముల్లా, మండల పరిధిలోని వివిధ గ్రామాల రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సంగం జాగర్లమూడిలో జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తెనాలి టౌన్,మార్చి14,(ప్రభాతవార్త):** జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్,




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి,తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు సంగం జాగర్లమూడి గ్రామ ఎంపీటీసీ పసుపులేటి వెంకట నరసమ్మ మరియు గ్రామ జనసేన పార్టీ నాయకులు పసుపులేటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నేడు జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా తెనాలి మండల పార్టీ అధ్యక్షులు దివ్వాల మధుబాబు, గ్రామ సర్పంచ్ పాలడుగు జయ నాగలక్ష్మి మరియు గ్రామ జనసేన పార్టీ నాయకులు పాలడుగు రవీంద్ర బాబు కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, జనసేన పార్టీ స్థాపకులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని స్మరించుకుంటూ పార్టీ ఆవిర్భావ లక్ష్యాలను గుర్తు చేసుకున్నారు. నిజాయితీ రాజకీయాలకు కట్టుబడి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు.యువతకు ధైర్యం, నమ్మకం నింపే శక్తిగా జనసేన పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. అలాగే పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సేవే లక్ష్యంగా జనసేన పార్టీ మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో తెనాలి మండల ప్రధాన కార్యదర్శి కందా పెద్ద కనకయ్య, తెనాలి నియోజకవర్గ జనసేన సాధకులు దండే గోపిచంద్,కొండిశెట్టి గోపికృష్ణ, జనసేన పార్టీ గ్రామ నాయకులు అనంతశెట్టి హరి, అంబటి వరద రామాంజనేయులు, బత్తిన కిరణ్ కుమార్,దండే భరత్ కుమార్, గ్రామ యువకులు మనోహర్, లోకేష్, షణ్ముఖ, నాగ సాయి, జస్వంత్, లిఖిత్ చరణ్, చైతన్య మరియు తదితర జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెనాలి వైకుంఠపురం దేవస్థానంలో యధావిధిగా అన్నదానం : ఈఓ అనుపమ

**తెనాలి మున్సిపాలిటీ, మార్చి14,(ప్రభాతవార్త):** తెనాలి పట్టణంలోని వైకుంఠపురంలో వేంచేసిన శ్రీలక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం నందు,శనివారం విచ్చేసిన భక్తులకు యధావిధిగా అన్నదానం కొనసాగించారు.ఇటీవల దేశావ్యాప్తంగా గ్యాస్, పెట్రోలియం ఉత్పాతులు కొరత ఏర్పడి,మన రాష్ట్రంలో కూడా గ్యాస్ సకాలంలో అందని కారణంగా, వైకుంఠపురం దేవస్థానంలో నిత్యాన్నదానం నిలిపివేశారన్న వదంతుల నేపథ్యంలో,ఆలయ సహాయ కమీషనర్ ఎం.అనుపమ మాట్లాడుతూ,వైకుంఠపురం దేవస్థానంలో నిత్యాన్నదానం పథకానికి,ఎటువంటి గ్యాస్ కొరత లేదని, ముందస్తు గ్యాస్ నిల్వలతో తగు జాగ్రత్తలు తీసుకున్నామని, కావున భక్తులవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,భక్తులకు యధావిధిగానే అన్నప్రసాద వితరణ కొనసాగుతుందన్నారు.



# 10 పరీక్షలకు సిద్ధమవుతున్న పాఠశాలలు

**యడ్లపాడు, మార్చి 14, ప్రభాతవార్త :** ఈ నెల 16వ తేది సోమవారం నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు మండల కేంద్రంలోని పరీక్షా కేంద్రాలు సిద్ధమవుతున్నాయి. ఈ సందర్భంగా



ఎంఇవో నాగరత్నం వివరిస్తూ మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాల, నారాయణ ఇంగ్లీష్ మీడియం, సెయింట్స్ అన్స్ పాఠశాలలో నిర్వహించటం జరుగుతుందన్నారు. జెడ్పీ పాఠశాలలో 160మంది, నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 160మంది, సెయింట్ అన్స్ పాఠశాలలో 180మంది విద్యార్ధులను కేటాయించటం జరిగిందని, మొత్తం 28మంది ఇన్‌విజిలేటర్స్‌ను నియమించటం జరిగిందన్నారు. మండల పరిధిలోని 11 ప్రభుత్వ పాఠశాలలు 4 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన మొత్తం 500మంది విద్యార్ధిని విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.

# క్రీడా రంగంలో మిట్టపల్లి కళాశాల విద్యార్థుల ఘనవిజయం

**యడ్లపాడు, మార్చి 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలోని శ్రీ మిట్టపల్లి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. పేరేచెర్ల పరిధిలో ఉన్న యూనివర్సల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో గత రెండు



రోజులుగా జరుగుతున్న జాతీయ స్థాయి క్రీడా పోటీలలో మిట్టపల్లి విద్యార్థిని విద్యార్థులు త్రో బాల్, ఖోఖో క్రీడల్లో ప్రథమ స్థానంలో నిలిచి తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ ఎంబివి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ఎమ్ కిశోరె కుమార్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ గోపి కృష్ణ, పిడి పి వెంకటేష్, అడ్మినిస్ట్రేటివ్ డిన్ సిహెచ్ శ్రీనివాస్, ఎవో డాక్టర్ కె సుధాకర్ బాబు మరియు వివిధ విభాగాధిపతులు గెలిచిన విద్యార్థిని విద్యార్థులను ట్రోఫీలతో సత్కరించారు.

# ప్రభుత్వాసుపత్రికి తాగునీటి పరికరాలు అందజేసిన ఎమ్మెల్యే

మాచర్ల, మార్చి 14 ప్రభాతవార్త: ప్రభుత్వాసుపత్రిలో తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రోగులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే



జూలకంటి బ్రహ్మానందరెడ్డి రెండు రోజుల్లోనే వాటిని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా॥ కేపీ చారి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మాచర్ల వాసుకు అందజేశారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ దాదాపు లక్ష విలువ చేసే ఆరు తాగునీటి డిస్పెంచర్లు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి వీటిని అందించడం పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వాసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసేందుకు నిరంతరం ఎమ్మెల్యే శ్రమిస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఆసుపత్రిలో తాగునీటి ఏర్పాటుకు శ్రద్ధ చూపిన ఎమ్మెల్యేకు వైద్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు, రోగులు ధన్యవాదాలు తెలిపారు.

# లోక్ అదాలత్‌లో 560 కేసులు పరిష్కారం

**గురజాల, మార్చి 14 ప్రభాతవార్త :** పట్టణంలోని న్యాయస్థానంలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 560 కేసులను పరిష్కరించారు. ఈ అదాలత్‌లో మండల లీగల్ సర్వీసెస్ కమిటి చైర్మన్ ప్రియదర్శిని, అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శ్రీనివాసరావు, సభ్యులుగా నిమ్మల శ్యామలాదేవి, మందపాటి శ్రీనివాసరెడ్డిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు, ఏపీపీలు షేక్ జానీబాషా, నాగమణి, చల్లా రామిరెడ్డి, కొంగర హరి సత్య నారాయణ, ఎంఎల్ నాగరపమ్మ,




హుస్సేన్‌ఖాన్, ఆచంట శ్రీనివాసరావు, ప్రసాదరావు, కర్రా చిన కోటేశ్వరరావు, లింగరాజు, జ్ఞాన సుందరి, సురేష్, అనిల్, తిరుమలేశ్వరరావు, నాగలక్ష్మి, కిరణ్, ఝాన్సీ, మణిదీప్, పేరుపోగు సురేష్, జక్కా అనిల్, షేక్ నాగూర్ మస్తాన్, బాలు, మల్లిక, ఇందుమతి, న్యాయవాదుల గుమ్మస్తాల సంఘం అధ్యక్షుడు కర్రా గిరిబాబు, సతీష్, పీర్ అహ్మద్, ఆదినారాయణ, విష్ణు, శశికళ, అజయ్, యర్రయ్య, శ్రీనివాసరావు, బాబురావు, మాణిక్యరావు, హనీఫ్, సుభాని, శ్రవణ్, జానీబాషా, ప్రసాద్, పద్మ, శ్రీకాంత్, ఓంకార్, రాజశేఖర్, ప్రియదర్శిని, రఫి, జానీబాషా, కిషోర్, గురునాథం, రవితేజ, నాగేశ్వరరావు, శ్రీకాంత్, రాజగోపాల్, సాయిచైతన్య తదితరులు పాల్గొన్నారు.

# మెగాలోక్ అదాలత్‌లో 408 కేసులు రాజీ

**సత్తెనపల్లి, మార్చి 14, ప్రభాతవార్త:** సత్తెనపల్లి మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో 408 కేసులు రాజీ జరిగాయి. శనివారం పట్టణంలోని నాలుగు కోర్టులలో జాతీయ లోక్



అదాలత్ సివిల్ జడ్జి సీనియర్ డివిజన్, న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ వి.విజయ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ తౌశిక్ హుస్సేన్, రెండవ అదనపు సివిల్ జడ్జ్ జూనియర్ డివిజన్ సుజన్ కుమార్ ఆధ్వర్యంలో మెగా లోక్ అదాలత్ జరిగింది. సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో 12 కేసులు, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ కోర్టులో సివిల్ 67, క్రిమినల్ 11 మొత్తం 78, ఒకటవ అదనపు జూనియర్ జడ్జి కోర్టులో సివిల్ 07, క్రిమినల్ 49, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సివిల్ 11, క్రిమినల్ 70, స్పెషల్ జ్యూడిషియల్ జడ్జి రెండవ తరగతి, పి .ఎల్. సి కేసులు 07, రూపాయలు 3,47,59,733 అవార్డు అయినా నగదుతో పరిష్కారమయ్యాయి. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కక్షియదారులు డివిజనల్ పోలీసులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో పేద కుటుంబానికి బియ్యం అందజేత


**కారంపూడి, మార్చి 14 ప్రభాతవార్త:** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన నాయకులు పేద కుటుంబానికి చెందిన కడియం అనిల్‌కు 25 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు పాలెపోగు బాబు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నేతృత్వంలో పేదలకు అండగా ఉండాలనే ఉద్దేశంతో బియ్యం పంపిణీ చేశామన్నారు. మాచర్ల నియోజకవర్గంలో జనసేన పార్టీ ఇంకా అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేసేందుకు జనసైనికులు సిద్ధంగా ఉన్నారు. కార్యక్రమంలో పగిడి కోటయ్య, మేకల రాజేష్, జనసైనికులు పాల్గొన్నారు.



# ఏఎంరెడ్డి కళాశాలలో పాస్‌పోర్ట్ మేళా

**నరసరావుపేట, మార్చి 14 ప్రభాతవార్త :** నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెం గ్రామం లోని ఏఎంరెడ్డి స్మారక ఫార్మసీ కళాశాలలో శనివారం నాడు కేసి ఓవర్సీస్ కన్సల్టెన్సీ సౌజన్యంతో పాస్‌పోర్ట్ పొందడంపై ముందస్తుగా మేళా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి భార్గవ్ భూషణ్ రావు తెలిపారు. పాస్‌పోర్ట్ పొందడం ద్వారా విద్యార్థులు ఇతర దేశాలలో ఉన్నత విద్యాభ్యాసం,ఉద్యోగ అవకాశాల కోసం వెళ్లే విద్యార్థులు పాస్‌పోర్ట్ పొందే అంశంపై కళాశాల కార్యదర్శి డాక్టర్ అట్లూరి శాంతి శ్రీనివాస రెడ్డి ఛాయాచిత్ర ప్రదర్శన ద్వారా వివరించగా పాస్‌పోర్ట్, వీసా పొందడం,విదేశీ చదువులు,ఉద్యోగ అవకాశాలపై కేసి ఓవర్సీస్ కన్సల్టెన్సీ ప్రతినిధులు వివరించారు.కార్యక్రమంలో బిఫార్మసీ,ఎంఫార్మసీ,ఫార్మాడి అభ్యసిస్తున్న విద్యార్థులు పాస్‌పోర్ట్ కోసం నమోదు చేసుకున్నారు.అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## పల్నాడు జిల్లాలో10 పరీక్షలకు సర్వం సిద్ధం

### జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు

**నరసరావుపేట, మార్చి 14, ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో ఈనెల 16 నుండి ఏప్రిల్ 4 వరకు నిర్వహించబడనున్న పదవ తరగతి (ఎస్ఎస్‌సి) పబ్లిక్ పరీక్షలు మార్చి 2026 ను ప్రశాంతంగా మరియు పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి పి.వి.జె. రామారావు శనివారం తెలిపారు. జిల్లాలోని 470 పాఠశాలల నుండి విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు అని తెలిపారు . ఇందులో రెగ్యులర్ విద్యార్థులు 26,515 మంది, ప్రైవేట్ అభ్యర్థులు 512 మంది, వృత్తి విద్య విద్యార్థులు 5,558 మంది ఉన్నట్లు పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా 128 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు.నరసరావుపేట డివిజన్లో 68 కేంద్రాలు, సత్తెనపల్లి డివిజన్లో 60 కేంద్రాలు ఉన్నాయి. ప్రతి కేంద్రంలో పరీక్షలు సక్రమంగా నిర్వహించేందుకు 128 చీఫ్ సూపరింటెండెంట్లు, 128 డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు మరియు 3 అదనపు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు నియమించబడ్డారని పేర్కొన్నారు. అదనంగా పరీక్షల పర్యవేక్షణ కోసం 6 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 7 ముఖ్యమైన పరీక్షా కేంద్రాలలో దిది కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయనున్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పోలీస్, రెవెన్యూ, ట్రాన్స్పోర్ట్, హెల్త్ తదితర అన్ని లైన్ డిపార్ట్మెంట్ల సమన్వయంతో చేపట్టినట్లు తెలిపారు.



# పశువుల రక్షణకు టీకాలే శ్రీరామరక్ష

## ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట,మార్చి 14 ప్రభాతవార్త :** పశువుల్లో వచ్చే గాలికుంటు వ్యాధిని అరికట్టేందుకు పశుపోషకులందరూ తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని



నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు. శనివారం నరసరావుపేటలో జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా రూపొందించిన గోడ పత్రికలను (పోస్టర్లను) ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పశు సంపద రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మార్చి 16 2026 నుండి ఏప్రిల్ 29 2026 వరకు జరిగే ఈ ఉచిత టీకా కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలోని పశువులకు టీకాలు వేసేలా పశుసంవర్ధక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పశువులకు తీవ్రమైన జ్వరం రావడం, మేత మేయకపోవడం. నోటి నుండి అధికంగా లాలాజలం (చొంగ) కారడం. నోరు, నాలుక మరియు కాళ్ల గిట్టల మధ్య పుండ్లు ఏర్పడటం. పాలు ఇచ్చే పశువుల్లో దిగుబడి గణనీయంగా తగ్గిపోవడం మరియు చూడి పశువులు ఈచుకపోవడం జరుగుతుంది. గాలికుంటు వ్యాధి నివారణకు టీకా ఒక్కటే మార్గం. 4 నెలల వయస్సు దాటిన ప్రతి ఆవు, గేదె జాతి పశువుకు తప్పనిసరిగా టీకా వేయించాలి. ఈ టీకాల వల్ల పాల ఉత్పత్తి తగ్గదు, పశువుల ఆరోగ్యం మెరుగుపడుతుంది, అని సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. పశుపోషకులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు

# త్వరలో రూ.9 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మార్చి 14, ప్రభాతవార్త:** త్వరలోనే రూ.9కోట్లతో పలు అభివృద్ధి పనులు ప్రారంభించనున్నామని, నియోజవకర్గంలోని గ్రామాల్లో తాగునీటి కోసం ప్రభుత్వం రూ.18కోట్లతో పాలనా



అనుమతులు మంజూరు చేసిందని, పనిచేసే ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉంటే అభివృద్ధి, సంక్షేమం ఎలా జరుగుతాయో కూటమిప్రభుత్వ పనితీరే పెద్ద ఉదాహరణ అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. పట్టణంలోని 8 వ వార్డులో రూ.16.20 లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు, డ్రైన్లను కూటమి నాయకులతో కలిసి శుక్రవారం ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణంలో ఎక్కడా రోడ్లు, డ్రైన్ల సమస్య ఉత్పన్నం కాకూడదని, ప్రజలకు అసౌకర్యం లేకుండా మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వీధిలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజ్ ల నిర్మాణం చేపట్టాలని ప్రత్తిపాటి సూచించారు. వర్షాకాలం నాటికి పట్టణంలోని సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులన్నీ పూర్తయ్యేలా మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని, తాగునీటి సమస్య పరిష్కారానికి ఇప్పటినుంచే ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు జయరాం రెడ్డి, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, అమరా రమాదేవి, కొత్త కోటేశ్వరరావు, ముల్లా కరీముల్లా, మురకొండ మల్లిబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు బేరింగ్ మోలాలి, కొత్త కుమారి, కునాల ప్రమీల, లక్ష్మీ తిరుమల, జంగా సుజాత, కంచర్ల కరుణ, వార్డు నాయకులు గంగాధర్, సుబ్బారావు, ఆలపాటి వెంకట్రావు, గోరంట్ల శ్రీను, హరిబాబు రెడ్డి, కూటమి నాయకులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినుకొండ పట్టణాభివృద్ధే ధ్యేయం : చీఫ్‌విప్ జీవీ

## రూ.55లక్షలు వ్యయంతో సిసి రోడ్లు,డ్రైన్లు నిర్మాణం

**వినుకొండ,మార్చి14,ప్రభాతవార్త:** వినుకొండ పట్టణ సమగ్రాభివృద్దే ధ్యేయమని ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ పురపాలక సంఘం పరిధిలో పూర్తయిన సిసి రోడ్లు,డ్రైన్లు పలు అభివృద్ధి పనులను శనివారం ప్రారంభించారు. పట్టణంలోని 30 వ వార్డు హనుమాన్ నగర్ జీరో లైన్‌లో 30 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు,డ్రైన్ ప్రారంభించారు. అలాగే 15వ వార్డు శాలివాహననగర్ 2వ లైన్‌లో 15 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు,డ్రైన్,16వ వార్డ్ నవాజ్ కుంట వద్ద 10 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించడం జరిగింది. సుమారు రూ.55 లక్షల వ్యయంతో పూర్తయిన అభివృద్ధి పనులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ జీవి మాట్లాడుతూ పూర్తయిన అభివృద్ధి పనులతో పాటు,ఈద్గా అభివృద్ధికి 40 లక్షలు నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రూ.4లక్షలతో కరెంటు లైనింగ్ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల వినతి మేరకు నవాజ్ కుంట వద్ద రెండు పబ్లిక్ ట్యాపులు వేయించడం జరిగిందన్నారు. రూ.99 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టామని, పట్టణంలోని 32 వార్డుల్లో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ధ్యేయంగా పని చేస్తున్నామని చెప్పారు. వినుకొండ పట్టణానికి 240 కోట్లతో శాశ్వత త్రాగునీటి పథకాన్ని రెండేళ్లలో పూర్తి చేయటం జరుగుతుందని స్పష్టం చేశారు. స్థానిక నరసరావుపేట రోడ్డులోని ఎన్ఎస్పి స్థలంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయ



నిర్మాణం ఘాట్ రోడ్,గిరి ప్రదక్షణ రోడ్డు త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. వినుకొండ అభివృద్ధిలో వేగంగా దూసుకు వెళ్తుంటే జీర్ణించుకోలేని వైసిపి అసత్య ప్రచారాలు చేయటం సరికాదన్నారు. రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నిరాధారమైన ఆరోపణలు,అసత్య ప్రచారాలు చేయడం వలనే వైసీపీకి ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పి 11 సీట్లకు పరిమితం చేశారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ఆయా అవార్డుల కౌన్సిలర్లు,మున్సిపల్ కమిషనర్,అధికారులు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గిట్టుబాటు ధరతో శనగలు కొనుగోలు : చీఫ్‌విప్ జీ.వీ

**వినుకొండ,మార్చి14,ప్రభాతవార్త:** శనగ రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరతో రైతుల వద్ద నుండి శనగలు కొనుగోలు చేయటం జరుగుతుందని ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు తెలిపారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. వినుకొండ ప్రాంతంలో శనగ పంట మంచి దిగుబడి వచ్చిందని 863 హెక్టాలలో రైతులు శనగ పంట సాగు చేయగా 2 వేల మెట్రిక్ టన్నులకు పైగా దిగుబడి వచ్చిందన్నారు. శనగ రైతు పండించిన పంటను ప్రభుత్వం నిర్ణయించిన క్వింటా రూ. 5875 గిట్టుబాటు ధరతో కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. వినుకొండ నియోజకవర్గంలో పెద్ద కంచర్ల,ఉప్పరపాలెం,వద్దేంకుంట,చిట్టాపురం,కారుమంచి, కొత్తలూరు,రేమిడిచర్ల గ్రామాల్లో రైతులు అధిక శాతం శనగ పంట సాగు చేయడం జరిగిందని ఆయా ప్రాంతాల్లోని రైతు సేవ కేంద్రాల ద్వారా ప్రభుత్వం శనగల కొనుగోలు చేస్తుందని తెలిపారు. బయట ప్రైవేటు మార్కెట్లో క్వింటా శెనగలు రూ.5000 ఉండగా ప్రభుత్వం రూ.5875 గిట్టుబాటు ధర కల్పిస్తూ కొనుగోలు చేస్తుందన్నారు.



# జనసేన పార్టీ 13వ ఆవిర్భావ వేడుకలు

**నరసరావుపేట, మార్చి 14 ప్రభాతవార్త :** పట్టణంలోని లాల్ బహదూర్ కూరగాయల మార్కెట్ సెంటర్‌లో ఉన్న మదర్ తెరెసా విగ్రహం వద్ద జనసైనికులు కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో. రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ కార్యక్రమం.. నిర్వహిం చారు. నాయకులు మిరియాల వెంకట సుబ్బమ్మ, అద్దేపల్లి ఆనందబాబు, గుప్తా శ్రీకాంత్ ,బెల్లంకొండ అనిల్..జనసేన వారసత్వ పార్టీ కాదన్నా రు.దేశభక్తి



భావజాలంతో పురుడు పోసుకుని దేశ సమగ్రతను కాపాడే ఏడు మూల సిద్ధాంతాలతో నిర్మితమైన పార్టీ అన్నారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక, వ్యక్తిగత విమర్శలు ఎదురైనా కూడా జనసేన పార్టీ ప్రజాక్షేత్రంలో వెన్ను చూపకుండా ముందుకు సాగుతోందన్నారు. కార్యక్రమంలో నాయకులు అచల శ్రీనివాసరావు, పూసల శివ కోటేశ్వరరావు, బండి వెంకటేష్, చలువాది శ్రీనివాసరావు, బుక్క చిన్నసాంబయ్య, రామస్వామి మధుసూదన్ రావు, ఉల్లి చంటి, ఉల్లి గోపి, కోటపాటి చిన్న నారాయణ, కృష్ణ శెట్టి గోవిందరావు. రామాంజనేయులు, కృష్ణం శెట్టి సిద్దయ్య, పోతంశెట్టి రాము, వినయ్, సాంబయ్య, గుప్త శ్రీకాంత్, లక్ష్మి, పద్మావతి, శ్రావణి, పావని, గీత తదితరులు పాల్గొన్నారు.

# కడియాల హాస్పిటల్ ఆధ్వర్యంలో రొంపిచర్లలో ఉచిత వైద్య శిబిరం

**రొంపిచర్ల, మార్చి 14, ప్రభాతవార్త :** నేడు (అనగా ఆదివారం) మండల కేంద్రం రొంపిచర్ల లోని కేరళ మోడల్ స్కూల్లో తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు కడియాల హాస్పిటల్స్ అధినేత టిడిపి రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు.ఈ శిబిరంలో తనతో పాటు విభాగాల వైద్యులు డాక్టర్ కడియాలలిత్ సాగర్, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కడియాల, డాక్టర్ శ్రీరామినేని హిందూజ కడియాల, డాక్టర్ లింగా అప్పారావు, డాక్టర్ బోరుగడ్డ ప్రదీప్ విజయ్ కుమార్, డాక్టర్ మిరియాల మాధురి, డాక్టర్ దేవరకొండ గీతాంజలి, డాక్టర్ జి. సునీత తదితరులు పాల్గొని వైద్య సేవలు అందిస్తారని అన్నారు. ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేస్తామన్నారు. రొంపిచర్ల పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# యంగ్ స్టార్స్‌హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**వినుకొండ,మార్చి14,ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని యంగ్ స్టార్స్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయులు గాండ్ల నాగేంద్రుడు ఆయన సతీమణి లక్ష్మి సామ్రాజ్యం సహకారంతో 25



ముస్లిం మైనారిటీ కుటుంబాలకు బియ్యం,వంట నూనె,పప్పు దినుసులు, కూరగాయలు పంపిణీ చేశారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు పమిడిపల్లి అనిల్ రాజ్ మాట్లాడుతూ దాతల సహకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని పేర్కొన్నారు. కార్యక్రమంలో గుమ్మడి మనోహార్,పెనుమాల వెంకటరావు,కె.సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా కార్యకర్త కుటుంబానికి రూ.5లక్షలు భీమా చెక్కు అందజేత

**నూజెండ్ల,మార్చి14,ప్రభాతవార్త:** ప్రమాదంలో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త బత్తుల సాంబయ్య కుటుంబానికి రూ.5 లక్షల బీమా చెక్కును శనివారం ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అందజేశారు. మండలంలోని మారెళ్ళవారి పాలెం గ్రామానికి చెందిన బత్తుల సాంబయ్య ఇటీవల రోడ్డు





ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి భీమా చెక్కును అందించారు. జీవి మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలకు సీఎం చంద్రబాబునాయుడు,మంత్రి లోకేష్ అండగా నిలుస్తున్నారని చెప్పారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనివిధంగా టిడిపి కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేయడం జరిగిందని పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ పార్టీ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యేల పరామర్శ

**నరసరావుపేట టౌన్, మార్చి 14, ప్రభాతవార్త :** నరసరావుపేట మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో



వైయస్సార్సీపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పర్యటించారు. శనివారం గ్రామానికి చెందిన పోతిరెడ్డి శివమ్మ కనుమూయడంతో సమాచారం తెలుసుకొని వారి పార్థివదేహాన్ని సందర్శించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు, ఎస్ఎస్ఎన్ కళాశాల అధ్యాపకులు పోతిరెడ్డి రామాంజనేయరెడ్డికి ప్రగాఢ సానుభూతిని మాజీ ఎమ్మెల్యే తెలియజేశారు. శివమ్మ మృతి పట్ల సంతాపాన్ని తెలిపారు. భగవంతుడు వారికి మనోబలాన్ని, ధైర్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షి ంచారు. జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ యన్నం నర్సిరెడ్డి, గ్రామ పెద్దలు పార్టీ నాయకులతో కలిసి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కాసు మహేష్ రెడ్డిలు మాట్లాడారు.

## దేవాలయ అభివృద్ధికి విరాళం అందజేత

**నిజాంపట్నం, మార్చి 14, ప్రభాతవార్త:** శ్రీ హనుమత్ లక్ష్మణ సీత సమేత కోదండరామస్వామి వార్లు ప్రపంచానికి ఆదర్శనీయులని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని చింతరేవులో తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక సహాయంతో నిర్మితమవుతున్న శ్రీ హనుమత్ లక్ష్మణ సీత సమేత కోదండరామస్వామి దేవాలయానికి ఆయన విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలన్నారు. రోజూ కొంత సమయం దైవప్రార్థనలో గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి హరనాథ్, జడ్పిటిసి నర్రా సుబ్బయ్య, రామకృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఫుడ్ కోర్టుకు వచ్చే వాహనాలను క్రమ పద్ధతిలో పార్క్ చేయించాలి : సిఐ సుధాకర్

**విజయవాడ కార్పొరేషన్, మార్చి 14, ప్రభాతవార్త:** ఫుడ్ కోర్టుకు వచ్చే వాహనాలను క్రమ పద్ధతిలో పార్క్ చేయించాలని మూడవ ట్రాఫిక్ సిఐ సుధాకర్ పేర్కొన్నారు. నగరంలో రోడ్డు భద్రతను పెంపొందించడానికి, రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సిపి రాజశేఖరబాబు ఎఆదేశాల మేరకు ట్రాఫిక్ డిసిపి షేక్ షిరిన్ బేగం సూచనల మేరకు మూడవ ట్రాఫిక్ సిఐ సుధాకర్ తమ సిబ్బందితో కిసి బిఆర్టీఎస్ రోడ్డు లోని ఫుడ్ కోర్టు వ్యాపారస్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఫుడ్ కోర్ట్‌కు వచ్చే వాహనదారులను వారి వాహనాలను విధిగా క్రమ పద్ధతిలో పార్క్ చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని, రోడ్డు ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, హెల్మెట్ ఆవశ్యకతను తెలుపుతూ అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో హెలె ్మట్ ధరించకుండా వాహనం నడిపే వారిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసకుంటామన్నారు. ప్రజలు భద్రతా లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.

## 591 మంది విద్యార్థుల కోసం 3 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

**భట్టిప్రోలు(రేపల్లె), మార్చి 14, ప్రభాతవార్త:** మండలంలో ఈ నెల 16వ తేదీ నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతాయని ఎంఇవోలు పులి లాజర్, ఎన్.దేవరాజు శనివారం తెలిపారు. పల్లెకోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 60 మంది విద్యార్థులు, భట్టి ప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నతపాఠశాల పరీక్షా కేంద్రంలో 251 మంది విద్యార్థులు, ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 280 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని ఎంఇవోలు తెలిపారు. ఐదు జిల్లా పరిషత్ పాఠశాలలు, 2 ఎయిడెడ్ పాఠశాలలు, 4 ప్రైవేటు పాఠశాలల్లో 10 తరగతి చదివిన విద్యార్థులు ఆయా పరీక్షా కేంద్రాలలో పరీక్షలు రాస్తారని వెల్లడించారు. 16వ తేదీ తెలుగు, 18న హిందీ, 21న ఇంగ్లీష్, 23న గణితం, 25న పిఎస్, 28న బిఎస్, 30న సోషల్‌స్టడీస్ పరీక్ష ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతుందని వారు పేర్కొన్నారు.

## పన్ను బకాయిల వసూళ్ళ పై కఠిన చర్యలు తీసుకుంటున్న కార్పొరేషన్ అధికారులు

**విజయవాడ కార్పొరేషన్, మార్చి 14, ప్రభాతవార్త:** పన్నుల బకాయిల వసూళ్ళపై విజయవాడ నగరపాలక సంస్థ కఠిన చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. శనివారం ఉదయం సర్కిల్-1 పరిధి లో ఒన్‌టౌన్, భవానీపురం ప్రాంతాలలో ఖాళీ స్థలం పన్ను బకాయిలు ఉన్న ఆస్థులపై డిప్యూటీ కమీషనర్ (రెవిన్యూ) జి.సృజన తమ సిబ్బందితో చర్యలు చేపట్టారన్నారు. ఖాళీ స్థలం పన్ను చెల్లించకుండా మొండి బకాయిలుగా ఉన్న ఆస్థులకు జెసిబి మెషిన్ సహాయంతో రోడ్డు కనెక్టివిటీని తొలగించారు. చుండూరు శ్రీనివాసరావు, మదాల శివ మాణిక్యాలరావు కలిపి ఉన్న రూ.62,79,605 బకాయిలను చెక్కుల రూపంలో నగరపాలక సంస్థకు చెల్లించారు. మహేష్‌బాబు అపార్ట్‌మెంట్‌కు రూ.1,23,52,748 పన్ను బకాయి ఉండటంతో సంబంధిత అపార్ట్‌మెంట్నుఉ అధికారులు సీజ్ చేశామన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో రెవిన్యూ వసూళ్ళను 100 శాతం పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో పన్నుల వసూళ్ళ డ్రైవ్‌ను మరింత ఉధృతం చేయనున్నట్లు కమీషనర్ తెలిపారు. ఖాళీ స్థలం పన్ను, ఆస్థి పన్ను బకాయిలు చెల్లించని యజమానులపై మున్సిపల్ కార్పొరేషన్ చట్టం-1995 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని, అందులో భాగంగా నీటి కుళాయిలు, డ్రైనేజి కనెక్షన్లు తొలగించి, అవసరమైతే ఆస్థులను జప్తు చేస్తామని హెచ్చరించారు. కావున విజయవాడ నగరపాలక సంస్థ పరిధి లోని పన్ను బకాయిదారులందరూ వెంటనే తమ బకాయిలను నగరపాలక సంస్థకు చెందిన క్యాష్ కౌంటర్లలో చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాల్సిందిగా కమీషనర్ విజ్ఞప్తి చేశారు. ప్రజల సౌకర్యార్థం క్యాష్ కౌంటర్లు అన్ని మార్చి 31,2026 వరకు సెలవు దినాల్లో కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషణర్ ఎయుబి శర్మ, రెవిన్యూ ఇనస్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## వేసవిలో చల్లదనాన్నిచ్చే తాటాకు కొరతతో పెరిగిన ధరలు

రేపల్లె-ప్రభాతవార్త

సాంప్రదాయకంగా ఇళ్ళు, పందిళ్ళు నిర్మాణానికి విసనకర్రలు, గొడుగులు, బుట్టలు, చాపల తయారీకి ఉపయోగించే తాటి ఆకు కొరత ఏర్పడుతోంది. తాటాకు డిమాండ్ పెరిగింది. పక్కా భవనాల నిర్మాణాల వైపు ప్రజలు మొగ్గు చూపడంతో తాటి చెట్ల సంఖ్య తగ్గింది. వేసవి వచ్చిందంటే ఉక్కపోత సమస్య లేకుండా చూసుకునేందుకు చలువ పందిళ్ళ ఏర్పాటుకు తాటి ఆకు వాడుతున్నారు. ఎండ వేడిని తట్టుకోవడంలో తాటి ఆకు సహాయపడుతోంది. ఉగాది, శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని తాటాకుతో పందిళ్ళ ఏర్పాటు చేయడం అనాదిగా వస్తోంది. తాటి ఆకు కొరత కారణంగా షామియానాలు ఏర్పాటు చేసుకుని పర్వదినాలు జరుపుకునే పరిస్థితి నెలకొంది. 100 తాటాకుతో పందిరి ఏర్పాటు చేయాలంటే రూ.6 వేలు వసూలు చేస్తున్నారు. నెల రోజుల పాటు పందిరి ఉండే విధంగా కాంట్రాక్టర్లు ఒప్పందం కుదుర్చుకుంటున్నారు. తాటాకు, వాసాలు, కట్లు తాడు, తాటాకు కప్పు నేయడం, కూలీల ఖర్చును అంచనా వేసుకుని అవసరమైన వారికి తాను నిర్ణయించిన ధరకు కాంట్రాక్టర్ పందిరిని సిద్ధం చేస్తున్నారు. తాటాకు వినియోగం వేసవితో ముడిపడి వుంది. వేసవి వేడిని ఇంట్లోకి రానివ్వకుండా చల్లదనాన్ని ఇచ్చే విధంగా పైకప్పుకు తాటాకును వినియోగిస్తున్నారు. గతంతో పోల్చుకుంటే తాటి ఆకు ధరలు పెరిగాయి. సైజును బట్టి ఒక తాటాకు ధర రూ.10 నుండి రూ.15 వరకు విక్రయిస్తున్నారు. 1000 తాటాకులు కావాలంటే రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు కేటాయించాల్సిందే. ఎక్కువగా వ్యాపారులు చీరాల, బాపట్ల ప్రాంతాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు



. పెళ్ళిళ్ళ పందిరి కోసం తాటి ఆకులను వినియోగిస్తున్నారు. తాటి చెట్లు కనుమరుగవుతున్నాయి. తాటి ముంజలు, తేగలు శరీరానికి చలువ చేసి జీర్ణక్రియను మెరుగుపరుసు ్తంటాయి. శరీరంలో మంటను తగ్గించి ఉపశమనం కలిగిస్తాయి. తాటి ముంజలలో ఎ, బి, సి విటమిన్లతో పాటు పొటాషియం, ఐరన్ వంటి ఖనిజాలు లభిస్తాయి. తాటి పండు ఆరోగ్యకరమైన పోషకాలను అందిస్తుంది. కొన్ని ప్రాంతాలలో కల్లు దిగుమతవుతోంది. ప్రాచీన విద్యా రంగాన్ని గుర్తు చేసుకుంటే తాటాకుపై గ్రంధాలు, పత్రాలు రాయడం విశేషం. ఇప్పటికీ తమిళనాడు రాష్ట్రంలో తాళపత్ర గ్రంధాలు ఉన్నాయి. నాడీ జ్యోతిష్యం తాటాకు ప్రతులపై భద్రపరచబడి ఉంది. ఆరోగ్య ప్రయోజనాన్నిచ్చే తాటి చెట్లను రక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## ఇంకొల్లులో మెగా కార్డన్ అండ్ సెర్చ్

**బాపట్ల. మార్చి 14, ప్రభాతవార్త :** బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం ఇంకొల్లులోని ఎన్ఎస్ఎల్ టెక్స్‌టైల్స్ కంపెనీ క్వార్టర్స్‌లో పోలీసులు 'వజ్రపహార్' కార్యక్రమంలో భాగంగా భారీ



తనిఖీలు చేపట్టారు. చీరాల డీఎస్పీ ఎండి. మోయిన్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ 'మెగా కార్డన్ అండ్ సెర్చ్'లో సుమారు 200 ఇళ్లను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలన, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా సాగిన ఈ ఆపరేషన్‌లో ఇంకొల్లు సీఐ వై.వి.రమణయ్య ఆధ్వర్యంలో భారీ పోలీసు బలగాలు రంగంలోకి దిగాయి. క్వార్టర్స్‌లోని ప్రతి బ్లాక్‌ను జల్లెడ పట్టిన అధికారులు, నివాసితుల వివరాలను ఆరా తీశారు. ఈ తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 22 ద్విచక్ర వాహనాలను అనుమానిత వాహనాలుగా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ.. సమాజానికి చేటు చేసే గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలు లేదా రవాణాపై ఉక్కుపాదం మోపుతామన్నారు. యువత వ్యసనాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకొల్లు ఎస్.ఐ జి.సురేష్, చిన్నగంజాం ఎస్.ఐ రమేష్, కారంచేడు ఎస్.ఐ ఖాదర్ భాషా, జిల్లా ఈగల్ సెల్ సిబ్బంది మరియు సర్కిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం


**నిజాంపట్నం, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం జనసేన పార్టీని డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ ఏర్పాటు చేశారని జనసేన సీనియర్ నాయకుడు తోట వెంకటరామారావు అన్నారు. శనివారం



జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలోని అభిమానులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్యాయాన్ని ఎదుర్కోటానికి జనసేన పుట్టిందన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు . మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూనపురెడ్డి జగదీష్, మిరియాల సుధాకర్, పుపా ్ళల వెంకటరమణ, కొలసాని అనిల్, లింగినేని పవన్ కల్యాణ్, తోట నాగజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## కక్షిదారులకు రూ.75.50 లక్షల ఆర్థిక ప్రయోజనం

**రేపల్లె, మార్చి 14, ప్రభాతవార్త:** పట్టణంలోని సబ్‌కోర్టు హాలులో శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 39 సివిల్ కేసులు, 1110 క్రిమినల్ కేసులను



పరిష్కరించారు. 1149 కేసులు పరిష్కారం పొందాయి. కక్షిదారులకు రూ.75 లక్షల 50 వేల ఆర్థిక ప్రయోజనం చేకూరింది. మండల న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు, సీనియర్ సివిల్ జడ్జి ఎస్పిడి వెన్నెల ఆధ్వర్యంలో న్యాయవాది ఉప్పాల శ్రీనివాసరావు, లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాదులు, కక్షిదారులు పోలీసులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పట్టభద్రులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**బాపట్ల, మార్చి 14, ప్రభాతవార్త:** వ్యవసాయ పట్టభద్రులు కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూసే వారిగా కాకుండా, పదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని ఐ.ఎస్.ఏ.బి. వ్యవస్థాపకులు సౌరవ్ పాండే పిలుపునిచ్చారు. శనివారం బాపట్ల వ్యవసాయ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమంలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ అనేది జీవితంలో అత్యంత కీలకమైనదని, ఈ సమయంలోనే భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసుకోవాలన్నారు. కేవలం చదువుపైనే ఏకాగ్రత పెట్టి, లక్ష్య సాధన దిశగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలన్నారు. నేటి తరుణంలో సామాజిక మాధ్యమాలు (సోషల్ మీడియా) యువతను పెడదారి పట్టిస్తున్నాయని పాండే ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమాల పట్ల వ్యామోహంతో విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని, వాటి వల్ల కలిగే నష్టాలను ఉదాహరణలతో వివరించారు. టెక్నాలజీని అవసరానికి మాత్రమే వాడుకోవాలన్నారు. అపారమైన ఉపాధి అవకాశాలువ్యవసాయ రంగంలో ఉన్న వివిధ ఉపాధి మార్గాలను ఆయన విద్యార్థులకు వివరించారు:వ్యవసాయ ఉత్పాదక సంస్థలు: ఎరువులు,



విత్తనాలు మరియు పురుగుమందుల కంపెనీలలో ఉన్న అవకాశాలు. పాల ఉత్పత్తి, ప్రాసెసింగ్ రంగాల్లో పెరుగుతున్న డిమాండ్. పౌల్ట్రీ రంగం: కోళ్ల పెంపకం మరియు అనుబంధ పరిశ్రమల్లో ఉన్న ఉపాధి మార్గాలు. విజేతలకు ప్రశంసా పత్రాలుకార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీలు ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు సౌరవ్ పాండే చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్నకుమారి, డాక్టర్ అబ్దుల్ సలాంతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కర్లపాలెంలో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కర్లపాలెం. మార్చి14, ప్రభాతవార్త:** జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ అధినేత .ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కర్లపాలెం ఐలాండ్ సెంటర్ లో జనసేన పార్టీ జెండా వందనం చేశారు. అనంతరం కర్లపాలెం రమణ గారి హాస్పటల్లో పేషంట్స్ కి బ్రేడ్, బిస్కట్లు, పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షులు. బాపట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ, మండల ఉపాధ్యక్షులు చిలకల సురేంద్రబాబు, కర్లపాలెం జనసేన పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి ఆకుల వెంకట నారాయణ, బాపట్ల జనసేన పార్టీ సీనియర్ నాయకులు కారుమూరి ఆంజనేష్, కర్లపాలెం మండల సంయుక్త కార్యదర్శి షైక్ ఆరిఫ్, శరబంది, నరేష్, సోమన సురేంద్ర, అడపాల వంశీకృష్ణ మరియు జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## ఎస్కార్ట్స్ కుబోటా నుంచి కొత్త సాత్ స్పెషల్ వరి ట్రాక్టర్ సిరీస్

**విజయవాడ, మార్చి 14, ప్రభాతవార్త :** వ్యవసాయ యంత్రాలు మరియు నిర్మాణ పరికరాల తయారీలో అగ్రగామి సంస్థ ఎస్కార్ట్స్ కుబోటా లిమిటెడ్, పవర్ ట్రాక్ శౌర్య పేరుతో కొత్త సాత్ స్పెషల్ వరి ట్రాక్టర్ సిరీస్‌లో 39హెచ్‌పి నుండి 52 హెచ్‌పీ విభాగాలలో ఐదు వేర్వేరు రకాలను అందుబాటులోకి తెచ్చారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక వంటి దక్షిణాది రాష్ట్రాల్లో వరి సాగు కోసం ప్రత్యేకంగా రూపొందించిన మొట్టమొదటి వరి, మాగాణి ప్రత్యేక సిరీస్ పవర్ ట్రాక్ బ్రాండ్ ద్వారా తొలిసారిగా కీలకమైన వ్యవసాయ యాంత్రీకరణ విభాగంతో భారతదేశంలో ఎస్కార్ట్స్ కుబోటా సంస్థ కుబోటా, ఫామ్‌ట్రాక్, పవర్‌ట్రాక్ అనే మూడు బ్రాండ్‌ల పేరుతో ట్రాక్టర్లను విక్రయిస్తూ తన ఉనికిని మరింత బలోపేతం చేసుకుంటోంది.

## ఫోన్ పే పేరుతో బురిడీ.. కేటుగాడు అరెస్ట్..!

**కర్లపాలెం, మార్చి14, ప్రభాతవార్త:** ఆన్‌లైన్ పేమెంట్ పేరుతో అమాయకులను మోసం చేస్తున్న ఓ కేటుగాడిని కర్లపాలెం పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం అత్కూర్ గ్రామానికి చెందిన షేక్ కాలేషా అనే వ్యక్తి మోసాలకు అలవాటు పడ్డాడు.



**ఘటన వివరాలు ఇలా..**

పెరలి గ్రామానికి చెందిన సుజాత కర్లపాలెంలోని హెచ్‌పీ పెట్రోల్ బంకులో పనిచేస్తోంది. ఈ క్రమంలో నిందితుడు ఆమె వద్దకు వచ్చి, తన అకౌంట్లో డబ్బులు ఉన్నాయని, క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి మీకు పంపిస్తానని, తనకు నగదు ఇవ్వాలని నమ్మబలికాడు. ఆమె స్కాన్ చూపించగా, ఫోన్లో ఏదో మాయాజాలం చేసి ఖిడబ్బులు పంపించేశానుఖి అని నమ్మించాడు. అతని మాటలు నమ్మిన సుజాత రూ. 5,000 నగదును అతనికి ఇచ్చింది.

డబ్బులు తీసుకుని అతను వెళ్తుండగా, సుజాత తన అకౌంట్ తనిఖీ చేసుకోగా నగదు జమ కాలేదని గుర్తించింది. వెంటనే కేకలు వేస్తూ నిందితుడిని వెంబడించగా, అతను అక్కడి నుంచి పరారయ్యాడు. బాధితురాలు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన ఎస్ఐ రవీంద్ర, సిబ్బందితో కలిసి నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. శనివారం కర్లపాలెం ఐలాండ్ సెంటర్ వద్ద నిందితుడు కాలేషాను అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి దొంగిలించిన రూ. 5,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. అపరిచిత వ్యక్తులతో లావాదేవీలు జరిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆన్‌లైన్ పేమెంట్స్ విషయంలో మెసేజ్ వస్తేనే నమ్మాలి. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే 9440900870 నంబర్‌కు సమాచారం అందించాలని ఎస్ఐ రవీంద్ర కోరారు.

## వైకాపా కన్వీనర్ పీటా మోహన్ కృష్ణ ర్యాలీకి భారీగా తరలి వెళ్లిన వైసీపీ శ్రేణులు

**చెరుకుపల్లి, మార్చి 14, ప్రభాతవార్త :** వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రేపల్లెలో నియోజకవర్గ ఇన్చార్జి పీటా నాగమోహన్ కృష్ణ ర్యాలీకి పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.



రాంబట్లపాలెం, ఆరుంబాక, చెరుకుపల్లి , పొన్నపల్లి, కనకాల, రాజవోలు గ్రామాల నుండి బైకులుపై, కార్లులో ర్యాలీగా వైసీపీ శ్రేణులు కోలాహలంగా రేపల్లె తరలి వెళ్లారు. పార్టీ ఇన్చార్జి బాధ్యతలు మోహన్ కృష్ణకు ఇవ్వడం పట్ల పలు గ్రామాల్లోని గ్రామస్థాయి వైసీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. రానున్న ప్రతి ఎన్నికల్లో తన పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేస్తామని మండల పార్టీ నాయకులు దుండి వెంకటరామిరెడ్డి తెలిపారు.

## మంత్రముగ్ధులను చేసిన రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ అనుభవం

**అమరావతి, మార్చి 14, ప్రభాతవార్త :** లివింగ్ ఇట్ లార్జ్ సిద్ధాంతాన్ని సంబరం చేస్తూ, సీగ్రామ్ రాయల్ స్టాగ్ ఎంతో ఊహించిన రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ నాలుగవ ఎడిషన్‌ను ఈ నెల 7న వైజాగ్ ఇందిరా ప్రియదర్శిని స్టేడియంకు తెచ్చింది. ఈ ఏడాది రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ ఉత్తమమైన సంగీతం, గేమింగ్ ఎంటర్టైన్మెంట్ రెండిటి మిశ్రమాన్ని లీనమయ్యే స్థాయిని పెంచింది. భారతదేశంలో అత్యంత సెలబ్రిటీ కళాకారులు చేసిన ప్రదర్శనలకు వేలాది మంది ఈ తరం జనరేషన్ లార్జ్ వినసొంపైన సంగీతం, దృశ్యాలు, స్పష్టమైన స్ఫూర్తి శక్తివంతమైన ప్రదర్శనను అందించిందని పెర్నాడ్ రికార్డ్ ఇండియా ఛీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ దేబాశ్రీ దాస్ గుప్తా అన్నారు.

## కిడ్నీ ఆరోగ్యంపై అవగాహన పెంచుతున్న అపోలో డయాలసిస్ క్లినిక్స్

**విజయవాడ, మార్చి 14, ప్రభాతవార్త :**

ప్రపంచ కిడ్నీ దినోత్సవం 2026 సందర్భంగా, దేశవ్యాప్తంగా 175కి పైగా క్లినిక్‌ల ద్వారా 50లక్షలకు పైగా డయాలసిస్ సెషన్లను పూర్తి చేసిన భారతదేశపు ప్రముఖ కిడ్నీ కేర్ నెట్‌వర్క్ అపోలో డయాలసిస్ క్లినిక్స్ ఏపిలోని 10 జిల్లాల ప్రజల్లో చైతన్యం కల్పించడమే లక్ష్యంగా ఆదోని, జగ్గయ్యపేట, మాచర్లలో కిడ్నీ వ్యాధుల ముందస్తు గుర్తింపు మరియు నివారణా జాగ్రత్తలపై వైద్య నిపుణులతో మధుమేహం మరియు అధిక రక్తపోటు వంటి రిస్క్ ఫ్యాక్టర్ల గురించి ప్రజలకు స్క్రీనింగ్ క్యాంప్‌లు, రక్తదాన శిబిరాలు మరియు పోషకాహార కౌన్సెలింగ్ ప్రోగ్రామ్‌ల ద్వారా అవగాహన కల్పించారు.

## అనాథలే నవ సమాజ నిర్మాతలు

**బాపట్ల వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సి.సంధ్యారాణి**

**బాపట్ల. మార్చి 14, ప్రభాతవార్త:** అనాథ బాలలు ఆత్మన్యూనతా భావాన్ని వీడి, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే నవ సమాజ నిర్మాతలుగా ఎదగవచ్చని బాపట్ల వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్2 ప్రోగ్రాం అధికారి డాక్టర్ సి.సంధ్యారాణి అన్నారు. శనివారం స్థానిక మూర్తినగరంలోని 'అడ్వాన్స్ ఇన్ ఆసియా' అనాథాశ్రమాన్ని కళాశాల విద్యార్థులతో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని చిన్నారులను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. మీరు ఒంటరి వారు కాదు.. మీకు అండగా సమాజం ఉందనే భరోసాతో జీవించాలన్నారు. నిరంతర పుస్తక పఠనం ద్వారా ప్రపంచంపై అవగాహన పెరుగుతుందని, అది మిమ్మల్ని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతుందని చెప్పారు. గాంధీజీ, నేతాజీ, అంబేద్కర్, జ్యోతిరావు పూలే వంటి మహనీయుల జీవిత చరిత్రలను చదివి స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆకట్టుకున్న ఆటపాటలు

ఈ సందర్భంగా ఆశ్రమంలో 1వ తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుకుంటున్న 70 మంది విద్యార్థులకు స్వచ్ఛభారత్ ప్రాముఖ్యతను వివరించారు.

## రాయల్ ఛాలెంజ్ సరికొత్త వేడుక ఐరిష్ ట్రయల్

**విజయవాడ, మార్చి 14, ప్రభాతవార్త :** రాయల్ ఛాలెంజ్ తన సరికొత్త విస్కీ బ్లెండ్ ఐరిష్ ట్రయల్‌ను ఒక అద్భుతమైన బార్ అనుభవంతో ప్రారంభించింది. హైదరాబాద్ మాదాపూర్‌లో కాక్ అండ్ బుల్ వేదికగా ఐరిష్ పబ్ అనుభవానికి ప్రతీకగా నిలిచే స్నేహం, అనుబంధం, సంగీతం వంటి అంశాలను ఈ వేడుక ప్రతిబింబిస్తూ రాయల్ ఛాలెంజ్ తన సరికొత్త విస్కీ బ్లెండ్ ఐరిష్ ట్రయల్‌ను వివిధ రకాలుగా ప్రదర్శించారు. ఇంటరాక్టివ్ షోకేస్ జోన్‌లు, బ్రాండెడ్ పబ్ గేమ్‌ల నుండి లైవ్ ఐరిష్ సింగాలాంగ్ ప్రదర్శనలు, ప్రత్యేకమైన కాక్టెయిల్స్ వరకు అనేక అంశాలు ఇందులో ఉన్నాయి.

## ఏపి శ్రీ సిటీలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా మూడో ఫ్యాక్టరీ

**అమరావతి, మార్చి 14, ప్రభాతవార్త :** భారతదేశ మౌలిక సదుపాయాల అవసరాలను తీర్చడంలో తమకు మూడు దశాబ్దాల అనుభవం ఉందని, దేశవ్యాప్తంగా డెవలపర్లు, ఫెసిలిటీ మేనేజర్లు ఆశించే అత్యున్నత ప్రమాణాలను తాము అందిస్తున్నామని, దక్షిణాసియాలోనే అతిపెద్ద హెచ్వీఏసీ ప్రదర్శన ఏక్రెక్స్ 2026లో భాగంగా ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ హాంగ్ జూ జియోన్ తెలిపారు. భారతదేశ వైవిధ్యమైన వాతావరణ అవసరాలకు అనుగుణంగా సరికొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టామని, దేశానికి స్మార్ట్, సుస్థిరమైన భవిష్యత్తును అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ఏపిలోని శ్రీ సిటీలో మూడో ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

## 15న విజయవాడలో జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 9 ఆడిషన్స్

**విజయవాడ, మార్చి 14, ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాల్లోని నటన, అద్భుతమైన డైలాగ్ డెలివరీ, మార్షల్ ఆర్ట్స్, మ్యాజిక్‌లో ప్రవేశం ఉన్న 4 నుంచి 12 సంవత్సరాల వయస్సు గల పిల్లల్లోని నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 9కి సన్నాహాలు ప్రారంభించి మట్టిలోని మాణిక్యాలను వెలికితీసి బుల్లితెరపై మెరిసే అవకాశం మరియు తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు నలంద విద్యానికేతన్, డోర్ నెం.40-9-44/1, బెంజ్ సర్కిల్ దగ్గర, ఆచార్య రంగా నగర్‌లోఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు నిర్వహించబడతాయి.

## విజయవాడలో ఫిజిక్స్ వాలా తొలి టెక్ ఎనేబుల్డ్ విద్యాపీఠ్ సెంటర్

**విజయవాడ, మార్చి 14, ప్రభాతవార్త :** విద్యా సంస్థ ఫిజిక్స్ వాలా ఎంజీ రోడ్డు బెంజి సర్కిల్ నూరాని ప్లాజాలో మొట్టమొదటి టెక్ఎనేబుల్డ్ ఫిజిక్స్ వాలా విద్యాపీఠ్ సెంటర్‌ను ప్రారంభంతో ఆంధ్రప్రదేశ్‌లో తన ఉనికిని విస్తరించి జెఈఈ, నిట్, ఫౌండేషన్ కోసం సమగ్రమైన పాఠ్యాంశాలను, ఒలింపియాడ్‌లు వంటి విద్యా పరీక్షలపై దృష్టి సారించి, రికార్డ్ చేసిన పాఠాలు, ఎన్‌సిఈఆర్‌టి మెటీరియల్‌లతో సహాయం, ఆఫ్‌లైన్ సందేహ పరిష్కారం, రోజువారీ అభ్యాస సమస్యలు, ప్రత్యేక మాడ్యూల్స్, కార్యాచరణ అభ్యాసం, మునుపటి సంవత్సరం ప్రశ్నలు, సౌకర్యాలు కలిగి సాంకేతికతతో కూడిన నాణ్యమైన విద్యను వారి ఇళ్లకు దగ్గరగా తీసుకురావాలని, దేశవ్యాప్తంగా మరిన్ని విద్యా కేంద్రాలను సృష్టించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నామని సీఈఓ అంకిత్ గుప్తా తెలిపారు.



15-3Pg5F M 9_15-3Pg5F.qxd 14/Mar/26 11:31 PM Page 1



## త్వరలో ఇండియాకు వస్తా: ట్రంప్



**న్యూఢిల్లీ, మార్చి 14:** భారత ప్రధాని నరేంద్ర మోడీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తన అభిమానం కురిపించారు. భారత్, భారత ప్రజల పట్ల తనకున్న ప్రేమను వ్యక్తం చేస్తూ, త్వరలోనే దేశంలో పర్యటిస్తానని సూచనప్రాయంగా తెలిపారు. న్యూఢిల్లీలోజరిగిన ఒక కీలక సదస్సులో ట్రంప్ పంపిన ఈ సందేశాన్ని అమెరికాకు చెందిన మితవాద కార్యకర్త, ట్రంప్ విధేయురాలు లారా లూమర్ చదివి వినిపించారు. ఈ సదస్సులో పాల్గొన్న లారా లూమర్, తాను వేదికపైకి రావడానికి సుమారు గంట ముందు అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడానని సభికులకు తెలిపారు. ఈ సందర్భ ంగా ట్రంప్ చెప్పిన మాటలను ఆమె యథాతథంగా వివరించారు. నాకు ఇండియా అంటే చాలా ఇష్టం. నేను మోడీని ఎంతగానో ఇష్టపడతానని దయచేసి వారికి తెలియజేయండి. ప్రధాని మోడీఒక అద్భుతమైన నాయకుడు, నా మంచి స్నేహితుడు. త్వరలోనే మరో పర్యటన కోసం నేను కచ్చితంగా భారత్‌కు వస్తానని భారత ప్రజలకు చెప్పండి" అని ట్రంప్ తనతో అన్నట్లు లూమర్ పేర్కొ న్నారు. అంతర్జాతీయ సంబంధాలు, ప్రపంచ రాజకీయాలపై చర్చ జరుగుతున్న ఈ సదస్సులో లూమర్ చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షించాయి. ట్రంప్, మోడీ మధ్య ఉన్న బలమైన స్నేహబంధాన్ని ఈ సందేశం మరోసారి స్పష్టం చేసింది. గతంలో అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోడీమధ్య ఉన్న స్నేహం ప్రపంచ వ్యాప్తంగా పలుమార్లు చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ముఖ్యంగా 2020లో ట్రంప్ భారత పర్యటన సందర్భంగా అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో లక్షలాది మంది ప్రజల మధ్య నిర్వహించిన నమస్తే ట్రంప్ కార్యక్రమం వారిద్దరి మధ్య ఉన్న వ్యక్తిగత బంధానికి నిదర్శనంగా నిలిచింది. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, రక్షణ, వ్యూహాత్మక భాగస్వామ్యం వంటి రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకుంటూ ఇరువురు నేతలు పలు సందర్భాల్లో ఒకరిపై ఒకరు ప్రశంసలు కురిపించుకున్నారు.

# భయాందోళనలు పెంచుతున్న కాంగ్రెస్

## యుద్ధ ప్రభావం పడకుండా చర్యలు తీసుకొంటున్నాం

## ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం: ప్రధాని మోడీ



**అసోంలోని సిల్చార్‌లో ప్రధానమంత్రి పర్యటించారు. ఇక్కడ నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ఇరాన్, అమెరికా ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధానికి సంబంధించి భారతీయుల్లో ఆందోళనలు సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.**

**గువాహతి, మార్చి 14:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల ప్రభావం మనపై ఉందని, ఒక విధంగా యుద్ధం లాంటి పరిస్థితి కనిపిస్తోందని, ఇలాంటి తరుణంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా కేంద్ర ప్రభుత్వం సమర్థవంతంగా ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ దేశంలో, ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. అసోంలోని సిల్చార్‌లో ప్రధానమంత్రి పర్యటించారు. ఇక్కడ నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ఇరాన్, అమెరికా ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధానికి సంబంధించి భారతీయుల్లో ఆందోళనలు సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. జాతీయ ప్రయోజనాల విషయంలో ఆ పార్టీ విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో భయాందోళనలు సృష్టించి తనను వేధించాలని చూస్తున్నారని అన్నారు. మనదేశ అభివృద్ధిని జీర్ణించుకోలేని శక్తుల చేతుల్లో కాంగ్రెస్ కీలుబొమ్మగా మారుతోందని ఆరోపించారు. అసోం ప్రజలు ఇక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీని ఎప్పుడో తరిమి కొట్టారని కితాబిచ్చారు. రానున్న ప్రతి ఎన్నికల్లో ప్రతి రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతుందని అన్నారు. అసోం పట్ల లేదా దేశం పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కానీ మోదీని ఎలా విమర్శించాలో, అబద్ధాలు చెప్పి ప్రజలను ఎలా తప్పుదారి పట్టించాలో తెలుసని ఎద్దేవా చేశారు. కొద్దిరోజుల క్రితం ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సదస్సులో యూత్ కాంగ్రెస్ నాయకులు చొక్కాలు విప్పి నిరసన తెలిపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కూడా ప్రధాని స్పందించారు. వారి చర్యను యావత్ దేశం ఖండించిందని అన్నారు. ఓటమితో నిరాశ చెందిన కాంగ్రెస్ పార్టీ దేశం పైనే దాడికి దిగిందని మండిపడ్డారు. నిరాశతో దుస్తులు చించుకోవడం తప్ప వారికి మిగిలిందేమీ లేదని అన్నారు.

# మంటల్లో పశ్చిమాసియా

## ఖర్గ్ ఐలాండ్‌ను ధ్వంసంచేసాం: ట్రంప్




**వాషింగ్టన్,మార్చి 14:** ఇరాన్‌కు కీలకమైన ఖర్గ్ దీవిలోని మిలిటరీ కేంద్రాలను పూర్తిగా ధ్వంసం చేసినట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. త్వరలోనే హోర్ముజ్ జలసంధి నుంచి చమురు ట్యాంకర్లకు అమెరికా నౌకాదళం ఎస్కార్ట్‌గా వెళ్లనున్నట్లు ఆయన వెల్లడించారు. ట్రుత్ సోషల్‌లో చేసిన పోస్టులో ఇరాన్‌కు చెందిన ముడి చమురును దాదాపు 90 శాతం వరకు ఖర్గ్ దీవి నుంచి ఎగుమతి చేస్తారు. అయితే ఆ దీవిలో ఉన్న ఇరాన్ మిలిటరీ కేంద్రాలపై శక్తివంతమైన బాంబులతో దాడి చేసినట్లు ట్రంప్ చెప్పారు. వాస్తవానికి ఆ దీవిని టార్గెట్ చేయాలని తాము ఏమీ అనుకోలేదని, కానీ చివరి క్షణాల్లో ఆ దీవిని నిర్మూలించామన్నారు. కానీ దీవిలో ఉన్న ఇంధన కేంద్రాలను మాత్రం ధ్వంసం చేయలేదన్నారు. ఒకవేళ హోర్ముజ్ జలసంధి నుంచి నౌకలను స్వేచ్ఛగా వెళ్లనివ్వకుంటే, అప్పుడు తక్షణమే ఆ కేంద్రాలపై దాడి చేస్తామని ఆయన హెచ్చరించారు.

## ఖర్గ్ ఐలాండ్‌పై దాడికి ప్రతీకారం తప్పదు!

### ఇరాన్ హెచ్చరిక

**టెహ్రాన్, మార్చి 14:** ఖర్గ్ ఐలాండ్‌పై అమెరికా దాడి నేపథ్యంలో, ఇరాన్ అగ్రరాజ్యానికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఈ దాడిని తాము తీవ్రంగా పరిగణిస్తున్నామని తెలిపింది. దీనికి ప్రతీకారం తప్పనిసరిగా తీర్చుకుంటామని అమెరికాను హెచ్చరించింది. అమెరికాతో సంబంధం ఉన్న చమురు కంపెనీలపై దాడులు తప్పవని తెలిపింది. చమురు కంపెనీల మౌలిక సదుపాయాలను బూడిద కుప్పలుగా మారుస్తామని ప్రకటించింది. ఖర్గ్ ఐలాండ్‌పై అమెరికా దాడిని ధృవీకరించిన ఇరాన్, చమురు మౌలిక సదుపాయాలకు మాత్రం ఎలాంటి నష్టం జరగలేదని తెలిపింది. మా చమురు మౌలిక సదుపాయాలపై జరిగిన దాడిని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో అమెరికాతో సంబంధం ఉన్న మోలిక సదుపాయాలను తుడిచిపెట్టేస్తామని హెచ్చరించారు. చమురుకు సంబంధించి ఇరాన్‌కు వ్యూహాత్మక హబ్.

## పోర్టులకు దూరంగా ఉండండి: యుఎఇ వాసులకు ఇరాన్ హెచ్చరిక

**టెహ్రాన్, మార్చి 14:** గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగిస్తోంది. శనివారం దుబాయ్, బహ్రెయిన్ సహా పలు దేశాలపై దాడులకు దిగింది. ఈ నేపథ్యంలో పోర్టులకు దూరంగా ఉండాలని యుఎఇ వాసులను హెచ్చరించింది. ఈ పోర్టులకు సమీపంలో దాడులకు దిగుతామని తెలిపింది. ఇక్కడి రహస్య మిలిటరీ స్థావరాలే లక్ష్యంగా దాడి చేస్తామని హెచ్చరించింది. ఇకపై యుద్ధంలో ప్రమాదకర బాలిస్టిక్ మిస్సైల్స్ ఉపయోగిస్తామని వెల్లడించింది.అలాగే మరింత ప్రభావవంతమైన ఆయుధాల్ని కూడా వినియోగించబోతున్నామని, అవి భారీ విధ్వంసం సృష్టిస్తాయని ఇరాన్ తెలిపింది. ఈ యుద్ధాన్ని అమెరికాయే మొదలుపెట్టింది. తమను తాము రక్షించుకునేందుకు సిద్ధమని ఇరాన్ మరోసారి ప్రకటించింది.

## పశ్చిమాసియాలో 10 వేల అమెరికా డ్రోన్లు

**వాషింగ్టన్, మార్చి 14:** అమెరికా-ఇజ్రాయెల్‌లు ఇరాన్‌పై దాడులను రోజురోజుకు ఉధృతం చేస్తున్నాయి. డ్రోన్లు, క్షిపణులను భారీస్థాయిలో వినియోగిస్తున్నాయి. ఈ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి అమెరికా 10 వేల డ్రోన్లను పశ్చిమాసియాలో మోహరించినట్లు బ్లూమ్‌బర్గ్ కథనం వెల్లడించింది. కృత్రిమ మేధ సాంకేతికతతో పనిచేసే ఈ 'మెరోప్స్' ఇంటర్‌సెప్టర్.. శత్రు డ్రోన్లను వేటాడి నాశనం చేసే సామర్థ్యం ఉంది. గూగుల్ మాజీ సిఇఒ ఎరిక్‌స్మిత్ నేతృత్వంలోని ఓ రక్షణ ఉత్పత్తుల సంస్థ.. 'ప్రాజెక్ట్ ఈగల్'లో భాగంగా మెరోప్స్ డ్రోన్లను అభివృద్ధి చేసింది. 2024లో ఉక్రెయిన్ యుద్ధంలో వీటిని భారీ స్థాయిలో వినియోగించారు. అటువైపు ఇరాన్ అభివృద్ధి చేసిన షాహెద్ డ్రోన్లను రష్యా వినియోగించగా.. వాటిని మెరోప్స్ ఇంటర్‌సెప్టర్ డ్రోన్లు సమర్థవంతంగా కూల్చివేసినట్లు అమెరికా రక్షణ శాఖ అధికారులు పేర్కొన్నారు.

## మొజ్తబా ఆచూకీ చెపితే రూ. 92.47 కోట్ల రివార్డు

**వాషింగ్టన్, మార్చి 14:** ఇరాన్‌తో యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేసిన అమెరికా, ఇప్పుడు ఆ దేశ అగ్ర నాయకత్వాన్ని నేరుగా లక్ష్యంగా చేసుకుంది. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మోజ్తబా ఖమేనీతో పాటు పలువురు ఉన్నతాధికారుల ఆచూకీ తెలిపిన వారికి 10 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 92.47 కోట్లు) రివార్డు ఇస్తామని ప్రకటించింది. అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ 'రివార్డ్స్ ఫర్ జస్టిస్ కార్యక్రమం కింద ఈ ప్రకటనను విడుదల చేసింది.మొజ్తబా ఖమేనీతో పాటు రివల్యూషనరీ గార్డ్స్‌కు చెందిన కీలక సైనికాధికారులు అలీ అస్ఘర్ హెజాజీ, సెక్యూరిటీ చీఫ్ అలీ లారీజానీ పేర్లను కూడా ఈ జాబితాలో చేర్చింది. కొందరి ఫోటోలు అందుబాటులో లేకపోవడంతో వారి షాడో చిత్రాలను ప్రచురించింది. గతనెల 28న జరిగిన దాడిలోనే మాజీ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మరణించగా, ఆయన కుమారుడు, ప్రస్తుత సుప్రీం లీడర్ మోజ్తబా కూడా తీవ్రంగా గాయపడ్డారని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ వెల్లడించారు.

## ఇరాక్ అమెరికా రాయబార కార్యాలయంపై ఇరాన్‌దాడి

**బాగ్దాద్, మార్చి 14:** పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు మరింతగా కమ్ముకుంటున్నాయి. ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లోని అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉన్న గ్రీన్ జోన్‌లో ఉన్న అమెరికా రాయబార కార్యాలయంపై తాజాగా మిస్సైల్ దాడి జరిగింది. ఈ దాడిలో రాయబార కార్యాలయ ఆవరణలోని హెలిప్యాడ్‌ను క్షిపణి నేరుగా తాకడంతో పెద్ద ఎత్తున పొగలు వ్యాపించాయి. ఇరాన్ అనుకూల మిలీషియా గ్రూపులు ఈ దాడికి పాల్పడి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఇరాక్ నుంచి అత్యవసరం కాని సిబ్బందిని వెనక్కి వెళ్లాలని అమెరికా ఆదేశించిన కొన్ని రోజుల్లోనే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. మరోవైపు, ఇరాన్‌పై అమెరికా తన దాడులను తీవ్రతరం చేసింది. ఇరాన్ చమురు ఎగుమతులకు గుండెకాయ వంటి ఖర్గ్ ఐలాండ్ పై అమెరికా సెంట్రల్ కమాండ్ భారీ బాంబు దాడి జరిపినట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఖర్గ్ ఐలాండ్‌లోని అన్ని సైనిక స్థావరాలను అమెరికా దళాలు పూర్తిగా ధ్వంసం చేశాయని ఆయన వెల్లడించారు. ప్రస్తుతానికి మానవతా దృక్పథంతో చమురు మోలిక సదుపాయాలను తాకలేదు, కానీ హార్మూజ్ జలసంధిలో నౌకల రాకపోకలకు ఇరాన్ ఆటంకం కలిగిస్తే మాత్రం ఆ చమురు క్షేత్రాలను కూడా బూడిద చేయడానికి వెనుకాడను అని ట్రంప్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. అమెరికా హెచ్చరికలపై ఇరాన్ కూడా అంతే దీటుగా స్పందించింది.

## హార్మూజ్ జలసంధినుంచే రెండు భారత ట్యాంకర్లు రాక

**న్యూఢిల్లీ, మార్చి 14:** మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల నడుమ హార్మూజ్ జలసంధిలో భారత నౌకలకు మార్గం సుగమమైంది. ఇప్పటికే రెండు ఎల్పీజీ నౌకలు ఈ ప్రాంతాన్ని సురక్షితంగా దాటిన నేపథ్యంలో, మరిన్ని భారత ట్యాంకర్లు ఈ కీలక జలమార్గాన్ని దాటేందుకు సిద్ధంగా ఉన్నాయని విశ్వసనీయ వర్గాలు శనివారం తెలిపాయి. భారత నౌకలకు సురక్షిత మార్గాన్ని కల్పిస్తామని ఇరాన్ హామీ ఇవ్వడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ మధ్య జరిగిన ఉన్నత స్థాయి చర్చల ఫలితంగా రవాణాకు మార్గం సుగమమైంది. ప్రభుత్వ రంగ సంస్థ షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెందిన శివాలిక్, నందా దేవి అనే రెండు చమురు ట్యాంకర్లు ఇప్పటికే భారత్‌కు బయల్దేరాయి. మరో రెండు రోజుల్లో ఇవి ముంబై లేదా కాండ్లా పోర్టుకు చేరుకునే అవకాశం ఉంది.

## ఇరాన్‌కు నిఘా పరంగా రష్యా సాయం చేస్తోంది: ట్రంప్

వాషింగ్టన్, మార్చి 14: ఇరాన్ తో అమెరికా, ఇజ్రాయెల్ జరుపుతున్న యుద్ధంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇరాన్‌కు సహకరిస్తూ ఉండొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేడియో ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ రష్యా నుంచి ఇరాన్‌కు కొంతమేర మద్దతు అందుతోందని అనుమానం వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా మారుతున్న సమీకరణాల నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

### 10-50 యేళ్ల మహిళలకు

# ఆలయ ప్రవేశం లేదు

### శబరిమలపై కేరళ క్యాబినెట్ నిర్ణయం

**తిరువనంతపురం, మార్చి 14:** 50 యేళ్లలోపు మహిళల్ని శబరిమల ఆలయంలోకి అనుమతించే అంశంపై కేరళంలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఇకపై 10 నుంచి 50 యేళ్లలోపు మహిళల్ని ఆలయంలోకి అనుమతించకూడదని నిర్ణయించింది. ఈ మేరకు కేరళం ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. శుక్రవారం జరిగిన కేబినెట్ మీటింగ్‌లో దీనిపై ఆమోదం లభించింది. ఈ విషయాన్ని ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. భక్తుల మనోభావాలు, యేళ్లుగా వస్తున్న సంప్రదాయాల్ని దృష్టిలో ఉంచుకుని, వాటిని కాపాడాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే, త్వరలోనే కేరళం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, రాజకీయ కోణంలోనే ఎల్డీఎఫ్ (లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్) ఈ నిర్ణయం తీసుకుందని రాష్ట్రంలోని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. శబరిమల ఆలయంలోకి వయసుతో సంబంధం లేకుండా మహిళలకు ప్రవేశం కల్పించాలని కొన్నేళ్ల క్రితం ఆందోళనలు చెలరేగాయి. అయితే, ఈ నిర్ణయాన్ని శబరిమల ఆలయ యాజమాన్య బాధ్యతలు చూసే ట్రావెన్‌కోర్ దేవస్థాన బోర్డు వ్యతిరేకించింది. ఎప్పటి నుంచో ఉన్న సంప్రదాయం ప్రకారం.. మహిళలకు మెనుస్ట్రువల్ సైకిల్ ఉండే పదేళ్ల వయసు నుంచి 50 యేళ్ల వయసు మహిళల్ని ఆలయంలోకి అనుమతించబోమని తెలిపింది. ఈ నిర్ణయాన్ని 2018లో ప్రభుత్వం వ్యతిరేకించింది. అన్ని వయసుల వారికి ఆలయ ప్రవేశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాజ్యాంగం ఇచ్చిన హక్కు ప్రకారం అందరు మహిళలు ఆలయంలోకి వెళ్లొచ్చని తెలిపింది. అయితే, ఇప్పుడు ఈ నిర్ణయాన్ని ఎల్డీఎఫ్ ప్రభుత్వం వెనక్కు తీసుకుంది. పాత సంప్రదాయాల ప్రకారమే 50 యేళ్లలోపు మహిళల ప్రవేశంపై నిషేధం విధిస్తామని కోర్టుకు తెలిపింది. ఈ అంశంలో ప్రభుత్వ నిర్ణయం ఏమిటో చెప్పేందుకు తుది గడువు శనివారం (ఈరోజే). అందుకే తాజా నిర్ణయాన్ని శనివారం ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ఈ అంశంపై వచ్చే నెల 7 నుంచి సుప్రీంకోర్టులో వాదనలు జరగనున్నాయి. మరోవైపు ప్రభుత్వం యుటర్న్ తీసుకోవడంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. ఇంతకాలం వ్యతిరేకంగా పోరాడిన వారిపై నమోదైన కేసుల సంగతేమిటని ప్రశ్నిస్తున్నాయి.

## కోచి నుంచి ఇరాన్‌కు బయలుదేరిన నావికులు

**కోచి, మార్చి 14:** సాంకేతిక సమస్య కారణంగా కొచ్చి తీరంలో నిలిచిపోయిన ఇరాన్ నౌక ఐరిస్ లావన్‌కు చెందిన సుమారు 100 మంది సిబ్బంది భారత్ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరినట్లుగా వార్తలు వస్తున్నాయి. 183 మంది నావికులతో బయలుదేరిన ఐరిస్ లావన్ నౌకలో సమస్య రావడంతో కొచ్చి తీరంలో నిలిపేందుకు ఇరాన్ అనుమతి కోరగా, భారత్ అంగీకరించింది. దీనితో ఈ నౌక దాదాపు పది రోజులుగా కొచ్చి తీరంలో ఉంటోంది. నౌకలోని సిబ్బంది అక్కడే ఉంటున్నారు. అయితే వీరిలో కొంతమంది శుక్రవారం రాత్రి విమానంలో వెళ్లిపోయారు. నావికులతో పాటు వేర్వేరు కారణాల వల్ల భారత్‌లో చిక్కుకున్న సుమారు 30 మంది ఇరానీ పౌరులు కూడా ఆ ప్రత్యేక విమానంలో ప్రయాణించారు. ఈ విమానం అర్మేనియా వెళ్లినట్లు తెలుస్తోంది. ఇరానియన్ సిబ్బంది కొలంబో నుంచి కొచ్చి చేరుకున్న విమానంలో ఎక్కారు. ఈ విమానం ఆలస్యంగా విమానాశ్రయం నుంచి బయలుదేరింది. ఈ విమానం అర్మేనియా వెళ్లినట్లు తెలుస్తోంది. ఇరాన్ ప్రభుత్వం ఆ విమానాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. యుద్ధ నౌక మిగిలిన సిబ్బందితో కొచ్చిలోనే ఉంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో తమ నావికుల తరలింపుకు సంబంధించి మీడియాకు కానీ, ప్రజలకు కానీ సమాచారం ఇవ్వలేదని తెలుస్తోంది.

## ఇజ్రాయెల్‌ప్రధాని నెతన్యాహు బతికే ఉన్నారా?

**టెల్ అవీవ్, మార్చి 14:** ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఉనికిపై అనుమానాలు తలెత్తుతున్నాయి. ఆయన బతికే ఉన్నారా, లేక మరణించారా అనే విషయంలో అనుమానాలు పెరిగిపోతున్నాయి. దీనికి కారణం తాజాగా విడుదలైన నెతన్యాహు వీడియోనే. ఇరాన్‌ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం మొదలై రెండు వారాలు దాటింది. యుద్ధం మొదలైనప్పటినుంచి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు బహిరంగంగా ఎక్కడా కనిపించలేదు. ఎలాంటి సమావేశాల్లోనూ కనిపించలేదు. ఆయన మీటింగ్‌లో పాల్గొన్నట్లు, కొన్ని ప్రదేశాల్ని సందర్శించినట్లు పలు ఫొటోలు, వీడియోలు విడుదలయ్యాయి. వాటి విషయంలోనూ సందేహాలున్నాయి. మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాత్రం రోజూ ఏదో ఒక రకంగా మీడియాలో కనిపిస్తూనే ఉన్నారు. పలు సమావేశాలకు హాజరవుతున్నారు. ఇలాంటి సమయంలో నెతన్యాహు కనిపించకపోవడానికి గల కారణాలు ఏంటనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన మరణించారా అని చాలా మంది అనుమానిస్తున్నారు. ఎందుకంటే ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పై భీకరంగానే దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో నెతన్యాహు మరణించి ఉండొచ్చని కొందరు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ ఖండిస్తున్నప్పటికీ, ఈ వాదన నిజమనిపించేలా ఆయన బహిరంగంగా కనిపించడం లేదు. ఇదే సమయంలో తాజాగా ఇజ్రాయెల్ విడుదల చేసిన ఒక వీడియో సంచలనం రేపుతోంది. ఆ వీడియోలో నెతన్యాహు మాట్లాడారు. కానీ, బాగా గమనిస్తే ఆ వీడియోలో ఆయన చేతికి ఆరు వేళ్లున్నాయి. నిజానికి ఆయన చేతికి ఆరు వేళ్లు లేవు. దీంతో అది ఏఐ వీడియో అని, నెతన్యాహు మరణించి ఉండొచ్చనే అనుమానాలు మొదలయ్యాయి. ఆయన ఉన్నారని ప్రపంచాన్ని నమ్మించడానికే ఇలా ఏఐ వీడియో విడుదల చేశారని ఇరాన్ అనుకూలవాదులు అంటున్నారు.

### పర్యావరణ వేత్త

## సోనమ్ వాంగ్‌చుక్ నిర్బంధం రద్దు!



పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ నిర్బంధాన్ని రద్దు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్రహోంశాఖ ప్రకటన విడుదల చేసింది. దాదాపు ఆరునెలల తరువాత ఆయన జైలు నుంచి విడుదల కానున్నారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా డిమాండ్ చేస్తూ గతేడాది లేహ్ ప్రాంతంలో అల్లర్లు జరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో జరిగిన హింసాత్మక ఘటనల్లో నలుగురు ప్రాణాలు కోల్పోగా అనేక మంది అనేక మంది గాయపడ్డారు. ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ పిలుపుతోనే ఈ ఆందోళనలు జరిగాయని కేంద్రం వెల్లడించింది. ఈ క్రమంలోనే జాతీయ భద్రత చట్టం కింద అతన్ని పోలీసులు అరెస్టు చేశారు. శాంతి భద్రతలను కాపాడాలనే ఉద్దేశంతో కస్టడీలోకి తీసుకున్నట్లు హోంశాఖ ప్రకటనలో వెల్లడించింది. లద్దాఖ్‌లో శాంతికి కట్టుబడి ఉన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించింది. ఈ క్రమంలో వాంగ్‌చుక్ నిర్బంధాన్ని తక్షణమే రద్దు చేయాలని నిర్ణయించినట్లు పేర్కొంది. అయితే, ప్రస్తుతం కొనసాగుతున్న బంద్‌లు, నిరసనల వాతావరణం శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నాయని అభిప్రాయపడింది.

### విదేశీయులకోసం 30 రోజులు

# వీసా గడువు పెంపు

**న్యూఢిల్లీ, మార్చి 14:** పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ప్రభుత్వం విదేశీయులకు ఊరటనిచ్చేలా కీలక నిర్ణయాలు తీసుకుంది. అమెరికాఇజ్రాయెల్, ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా విమాన రాకపోకలకు అంతరాయం కలగడంతో భారత్‌లో చిక్కుకుపోయిన విదేశీయుల కోసం వీసా గడువు పెంపు, జరిమానాల మినహాయింపును ప్రకటించింది. దుబాయ్‌లోని భారత కాన్సులేట్ వెల్లడించిన వివరాల ప్రకారం, గడువు ముగిసిన లేదా త్వరలో ముగియనున్న వీసాలు, ఈవీసాలను ఉచితంగా ఒక నెల పాటు పొడిగించనున్నారు. గతనెల 28 తర్వాత యుద్ధం కారణంగా అనివార్యంగా భారత్‌లో ఉండిపోయిన విదేశీయులకు ఓవర్‌స్టే పెనాల్టీని కూడా పూర్తిగా మినహాయించారు. ప్రయాణ మార్గాలు పునరుద్ధరించిన తర్వాత వారు తిరిగి వెళ్ళడానికి అవసరమైన ఎగ్జిట్ పర్మిట్లను కూడా ఉచితంగానే జారీ చేయనున్నారు. ఒకవేళ ఎవరైనా సాంకేతిక కారణాల వల్ల వీసా పొడిగింపునకు దరఖాస్తు చేయలేకపోయినా, దానిని నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబోమని అధికారులు స్పష్టం చేశారు. అలాగే, విమానాల దారి మళ్లింపు వల్ల భారత్‌లో దిగే విదేశీయులకు తాత్కాలిక ల్యాండింగ్ పర్మిట్లను కూడా ఉచితంగా మంజూరు చేయనున్నారు. మరోవైపు, ఖతార్ ఎయిర్‌వేస్ ద్వారా సుమారు 500 మంది భారతీయులు సురక్షితంగా దోహ్ నుంచి కొచ్చి, ఇతర ప్రాంతాలకు చేరుకున్నారు. ఖతార్ గగనతలం పాక్షికంగానే తెరిచి ఉండటంతో విమాన సర్వీసులు పరిమితంగా నడుస్తున్నాయి.

## బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించిన ఉత్తరకొరియా

**ప్యాంగ్యాంగ్, మార్చి 14:** ఇరాన్, ఇజ్రాయెల్ మరియు అమెరికా మధ్య పశ్చిమా సియాలో ఓవైపు భీకర పోరు సాగుతుండగా, మరోవైపు తూర్పు ఆసియాలో ఉత్తర కొరియా అలజడి సృష్టించింది. ఉత్తర కొరియా శనివారం ఉదయం ఒక బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగిం చినట్లు దక్షిణ కొరియా సైన్యం, జపాన్ కోస్ట్ గార్డ్ వెల్లడించాయి. ప్రపంచ దేశాల దృష్టి పశ్చిమాసియాపై ఉన్న సమయంలో కిమ్ జోంగ్ ఉన్ ఈ చర్యకు పాల్పడటం చర్చనీ యాంశంగా మారింది. ప్రస్తుతం పశ్చిమా సియాలో అమెరికా తన బలగాలను మోహరించి యుద్ధంలో తలమునకలై ఉన్న తరుణంలో, అమెరికాపై ఒత్తిడి పెంచడమే లక్ష్యంగా ఉత్తర కొరియా ఈ ప్రయోగానికి పూనుకున్నట్లు విశ్లేషకులు అభిప్రాయపడు తున్నారు. ఈ క్షిపణి ఎంత దూరం ప్రయాణించింది, అది ఏ రకమైన క్షిపణి అనే అంశాలపై దక్షిణ కొరియా, అమెరికా ఇంటెలిజెన్స్ వర్గాలు లోతుగా విశ్లేషిస్తున్నాయి. ఈ ప్రయోగం నేపథ్యంలో జపాన్ తన సముద్ర తీర ప్రాంతాల్లో హై అలర్ట్ ప్రకటించింది.

# గ్రీన్‌కార్డుల చోరీల నాటకం..

### 11 మంది భారతీయుల అరెస్టు



**వాషింగ్టన్, మార్చి 14:** అమెరికాలో అక్రమంగా ఉంటూ వీసా మోసాలకు పాల్పడ్డారన్న అభియోగాలపై 11 మంది భారతీయులను పోలీసులు అరెస్టు చేశారు. గ్రీన్‌కార్డుల కోసం వీరు చోరీల డ్రామాలకు పాల్పడినట్లు దర్యాప్తు అధికారులు వెల్లడించారు. దోపిడీ బాధితులమని కట్టుకథలు అల్లి 'యు-వీసా' పొందేందుకు ప్రయత్నించినట్లు పేర్కొన్నారు. హింసాత్మక నేరాల్లో బాధితులైన వారు అమెరికాలో చట్టబద్ధంగా ఉండేందుకు యు-వీసా (నాన్ ఇమిగ్రేషన్ స్టేటస్)కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ వీసాతో వలసదారులకు పని అనుమతులతోపాటు 5-10 యేళ్లలో గ్రీన్‌కార్డు పొందేందుకు మార్గం లభిస్తుంది. దీన్ని ఆసరాగా తీసుకుని కొందరు వలసదారులు మోసాలకు పాల్పడినట్లు యుఎస్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు వెల్లడించారు. ఈ కేసులకు సంబంధించి మసాచుసెట్స్, కెంటకీ, ఒహాయో తదితర రాష్ట్రాల్లో 11 మంది భారతీయులను పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరంతా అక్రమంగా అమెరికాలో నివాసం ఉంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు. వీరిలో ఓ వ్యక్తిని భారత్‌కు డిపోర్టు చేయగా.. మరో ఆరుగురిని కోర్టులో హాజరుపర్చి విడుదల చేశారు. మిగతా నలుగురిని రిమాండ్‌లో ఉంచారు. నిందితులు ఓ ముఠాగా ఏర్పడి వ్యవస్థీకృత మోసాలకు పాల్పడినట్లు దర్యాప్తు అధికారులు వెల్లడించారు. ఫాస్ట్‌ఫుడ్ రెస్టారెంట్లు, మద్యం దుకాణాలు, స్టోర్ల వద్ద దోపిడీలు చేయించినట్లు తెలిపారు. తర్వాత ఈ ఘటనల్లో తాము బాధితులంటూ నమ్మించి యు వీసాలకు దరఖాస్తులు చేసే ప్రయత్నం చేశారని అధికారులు పేర్కొన్నారు. ఈ కేసులో నేర నిర్ధారణ అయితే నిందితులకు ఐదేళ్ల వరకు జైలు శిక్ష, 2.5 లక్షల డాలర్ల జరిమానా పడే అవకాశం ఉంది.

### దేశంలో సగానికి పైగా కార్లు,

# బైకులకు బీమా లేదు: కేంద్రం

న్యూఢిల్లీ, మార్చి 14: దేశంలో సుమారు 50 శాతం కార్లు, బైక్‌లకు ఇన్సూరెన్స్ లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దాదాపు 44 శాతం వాహనాలు చెల్లుబాటు అయ్యే బీమా లేకుండా రోడ్లపై తిరుగుతున్నాయని పేర్కొంది. రాజ్యసభలో బీమా లేని ప్రమాద పరిహారంపై కెఆర్ సురేశ్‌రెడ్డి లేవనెత్తిన ప్రశ్నకు సమాధానంగా ఈ వివరాలను వెల్లడించింది. మార్చి 6 నాటికి వాహన్ డేటాబేస్‌లో పొందుపరిచిన యాక్టివ్ వాహనాల జాబితా ఆధారంగా ఈ గణాంకాలు రూపొందించారని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ధృవీకరించారు. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు అనేక సూచనలిచ్చింది. ఈ సంఖ్యను మెరుగుపరిచేందుకు కఠినమైన నియమాలను అవలంభించడం సహా ప్రజావగాహన చర్యలు చేపట్టాలనికోరింది. అంతేకాకుండా మెరుగైన సౌకర్యాల కోసం డిజిటల్ ధృవీకరణ లాంటి సాంకేతిక సాధనాలను స్వీకరించాలంది. అయితే దీని అమలుకు ప్రాథమిక బాధ్యత రాష్ట్ర అధికారులపైనే ఉంటుంది. మోటార్ వాహనాల చట్టం 1988లోని సెక్షన్ 146 కింద తప్పనిసరిగా థర్డ్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలి. ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలను నడిపితే మొదటిసారి రూ.2,000, ఆపై రూ.4,000 జరిమానా లేదా 3 నెలల వరకు జైలుశిక్ష పడే అవకాశం ఉంది. పైగా బీమాలేని వాహనాలు ప్రమాదాలకు గురైనప్పుడు ఎలాంటి థర్డ్ పార్టీ కవరేజ్ వర్తించదు. బీమా లేకపోతే ట్రాఫిక్ పోలీసులు భారీ జరిమానాలు విధిస్తారు. అవసరమైతే వాహనాన్ని సీజ్ చేస్తారు. ప్రమాదం జరిగితే వాహన యజమాని సొంతంగా బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి. బీమా గడువు ముగిసిన తర్వాత రెన్యూవల్ చేసుకోవడం కష్టం.

# ఇండక్షన్‌కు మారితే.. యూనిట్‌పై రూ.2 రాయితీ

**తమిళనాడు ప్రభుత్వం కీలక ప్రకటన**

**చెన్నై, మార్చి 14:** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో దేశంలో వంటగ్యాస్ సరఫరాపై ఆందోళన నెలకొంది. వాణిజ్య సిలిండర్ల కొరతతో ముంబయి, ఢిల్లీ, చెన్నై సహా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో హోటళ్లు, రెస్టారెంట్లు తాత్కాలికంగా మూతపడుతున్నాయి. ఈ పరిణామాల నడుమ తమిళనాడు ప్రభుత్వం ఓ కీలక ప్రకటన చేసింది. వాణిజ్య సిలిండర్లకు బదులుగా విద్యుత్ స్టవ్‌లను వినియోగించే రెస్టారెంట్‌లు, హోటళ్లు, చాయ్ దుకాణాలకు కరెంట్‌పై యూనిట్‌కు రూ.2 చొప్పున రాయితీని ప్రకటించింది. రాష్ట్రంలో ఎల్పీజీ పరిస్థితులపై ప్రభుత్వం శనివారం సమీక్ష నిర్వహించింది. రెస్టారెంట్లు, హోటళ్లు, క్లౌడ్ కిచెన్‌లు, చాయ్‌దుకాణాలకు ఇండక్షన్ స్టవ్‌ల



వినియోగంతో వచ్చే అదనపు విద్యుత్ బిల్లుపై యూనిట్‌కు రూ.2 చొప్పున రాయితీని అందించాలని నిర్ణయించింది. వాణిజ్య సిలిండర్ల విషయంలో కేంద్రం ప్రకటించిన పరిమితులు అమలులో ఉన్నంతవరకు ఈ రాయితీ వర్తిస్తుందని అధికారులు తెలిపారు. కొన్ని రోజులుగా హోటళ్లు, రెస్టారెంట్‌లలో విద్యుత్ వినియోగం పెరిగింది. విద్యుత్‌డిమాండ్ సగటు కంటె సుమారు 50మెగావాట్లు అధికమైందని చెప్పారు. దేశంలో వాణిజ్య గ్యాస్ సిలిండర్ల సరఫరాకు సంబంధించిన కేంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ ఇటీవల కీలక చర్యలు చేపట్టింది. ఆసుపత్రులు, విద్యాసంస్థలు వంటి అత్యవసర నాన్‌డొమెస్టిక్ రంగాలకు ప్రాధాన్యమిస్తూ గ్యాస్ సరఫరాను కొనసాగించాలని నిర్ణయించింది. ఈ పరిణామాల నేపథ్యంలో చాలాచోట్ల దుకాణాలు మూతపడగా పలు ప్రాంతాల్లో చార్జీలను పెంచి నడిపిస్తున్నారు.



## విద్యుత్ బిల్లులపై నకిలీ సందేశాలను నమ్మొద్దు

### ఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్

**తిరుపతి,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** విదుత్ బిల్లుల పేరుతో వినియోగదారులకు పంపబడుతున్న నకిలీ సందేశాలను నమ్మవద్దని ఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి శనివారం తెలిపారు. మీ విద్యుత్ బిల్లు బకాయి ఉందని, వెంటనే చెల్లించకపోతే విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని హెచ్చరిస్తూ, మరిన్ని వివరాల కోసం ఒక ఫోన్ నంబరును సంప్రదించాలంటూ కొందరు వినియోగదారులకు సందేశాలు అందుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అయితే ఇటువంటి అసత్య, నకిలీ సందేశాలను నమ్మి మోసపోవద్దని వినియోగదారులకు హితవు చేశారు. విద్యుత్ బిల్లులు, సేవలకు సంబంధించిన సమాచారాన్ని ఎస్పీడీసీఎల్ అధికారిక మార్గాల ద్వారా తెలియజేస్తామని పేర్కొన్నారు. సందేహాస్పదమైన సందేశాలు వచ్చినట్లయితే వెంటనే సిబ్బందిని సంప్రదించాలని కోరారు. వినియోగదారులు విద్యుత్ సమస్యలపై టోల్ ఫ్రీ నంబరు 1912 ,1800 425 155333కు కాల్ చేయడం, చాట్ బోట్ నంబరు: 91333 31912తో వాట్సాప్ చాట్ ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటిని త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని సిఎండి శివశంకర్ తెలిపారు.

## టిటిడి అన్నప్రసాదాలపై చూపని గ్యాస్ ప్రభావం

**తిరుమల,మార్చి 14 ప్రభాతవార్త ప్రతినిధి:** పశ్చిమాసియా దేశాలు ఇరాన్, ,ఇజ్రాయిల్ అమెరికా,అరబ్ దేశాల యుద్ధంతో గ్యాస్‌పై తీవ్ర ప్రభావం చూపింది. మన దేశంలోనూ గ్యాస్‌సిలిండర్ల కొరత ఏర్పడుతోంది.ఇదే ప్రభావం ఆంధ్రప్రదేశ్‌లో మధ్యతరగతి వర్గాలపై ఇప్పటికే పడింది. అదేగాక పలు రకాల హోటళ్ళు, మెగానగరాల్లో,మెట్రోపాలిటిన్ నగరాల్లో కూడా హోటళ్ళకు సిలిండర్ల కొరతతో దాదాపు మూసివేత దిశగా చర్యలు మొదలయ్యాయి. ఇదే ప్రభావం తిరుమల తిరుపతి దేవస్థానాలపై,తిరుమలలో శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు అన్నప్రసాదాల తయారీపై ఎటువంటి ప్రభావం చూపలేదు. పైగా తిరుమలలోని ప్రైవేట్ హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలపై గ్యాస్ ప్రభావంతో దాదాపు వందకుపైగా ఈ కేంద్రాలు మూతబడ్డాయి. మరికొందరు మూసివేయక తప్పదని ఆలోచనతో ఉన్నారు. తిరుమలలో నిత్య అన్నదానం తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం తయారీకి మరో వారంరోజుల వరకు గ్యాస్ నిల్వలు ఉన్నాయి. సాక్షాత్తు టిటిడికే గ్యాస్ ఇబ్బందులు తలెత్తితే ప్రత్యామ్నాయంగా డీజిల్‌తో నడిపించేందుకు టిటిడి అధికారులు ఆలోచన చేస్తున్నారు. తిరుమలలో 220వరకు ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు ఉన్నాయి. టిటిడి ఆధ్వర్యంలో రోజుకు 1.20లక్షలమంది భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేస్తున్నారు. అన్ని చోట్లా దాదాపు ఫుడ్‌కౌంటర్లు నడుస్తున్నాయి. మరీ యుద్ధం ప్రభావం ఇలాగే ఉంటే టిటిడికి గ్యాస్ కొరత తప్పదు.

# ఏడుకొండలస్వామికి మూడు దర్బార్‌లు

### పదిరోజుల్లో మూడు ఆస్థానాలు



**తిరుమల,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు కోట్లాదిమంది హిందూ భక్తుల ఆరాధ్యదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి పదిరోజుల్లో మూడు దర్బార్‌లు వేదోక్తంగా ఆలయ అర్చకులు,అధికారులు నిర్వహించనున్నారు. తెలుగునూతన సంవత్సరం పరాభవనామ "ఉగాది" పర్వదినాన 19వతేదీ గురువారం ఉగాది ఆస్థానం, 26వతేదీ శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఆస్థానం,మరుసటిరోజు 27వతేదీ శ్రీరామపట్టాభి ఆస్థానం జరిపించనున్నారు. దేవదేవునికి ఇది మహద్భాగ్యం. ఈనెలలో పదిరోజుల వ్యవధిలో మూడు దర్బార్‌లు జరగనుండటం విశేషం. వైఖానస ఆగమం ఆస్థానం ఆలయంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఆలయ దర్బారు. ప్రత్యేక పర్వదినాలలో ఆనందనిలయంలోపల గరుడాళ్వార్ సన్నిధిలో ఈ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు నిర్వహిస్తారు. ఉగాది పర్వదినాన ఉగాది ఆస్థానాన్ని స్వామి కొలువైన మూలవిరాట్టుకు, ఉత్సవమూర్తులకు కొత్త వస్త్రాలు సమర్పిస్తారు. ఈ సందర్భంగా వేదపండితులు స్వామివారి సన్నిధిలో కొత్త సంవత్సరానికి సంబంధించిన పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉగాది ఆస్థానం 19వతేదీ ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు జరుగుతుంది.

**శ్రీరామనవమి ఆస్థానం:**

ఉగాది పర్వదినం ముగిసిన వారంరోజులకు కలియుగవైకుంతవాసుడు తిరుమల శ్రీవారి ఆలయంలో ఈనెల 27వ తేదీ శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా గరుడాళ్వార్ సన్నిధిలో ఆరోజు రాత్రి 9 గంటల నుండి 10 గంటల వరకు ఆస్థానం నిర్వహిస్తారు. సాయంత్రం 6.30 నుండి 8 గంటల వరకు హనుమంత వాహన సేవ తిరుమలలో నిర్వహిస్తారు. ఆస్థానం సందర్భంగా వేదపండితులు శ్రీమద్రామాయణంలోని శ్రీరామ జనన ఘట్టాన్ని స్వామివారి సన్నిధిలో పఠిస్తారు.

**పట్టాభిషేక ఆస్థానం:**

శ్రీరామనవమి మరుసటిరోజు 28వతేదీ శనివారం రాత్రి 8 గంటల నుండి 9 గంటల వరకు తిరుమల ఆలయంలో పట్టాభిషేక ఆస్థానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా వేదపండితులు శ్రీమద్రామాయణంలోని శ్రీరామచంద్రుని పట్టాభిషేక ఘట్టాన్ని స్వామివారి సన్నిధిలో పఠిస్తారు. ఇందుకోసం ఆలయాన్ని సర్వాంగసుందరంగా ఫల,పుష్పాలతో,వివిధ రకాల కూరగాయలతో అలంకరిస్తారు.

# రెండు రాష్ట్రాలలో మండుతున్న ఎండలు

### 40 డిగ్రీలు దాటి నమోదవుతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త :** తెలంగాణలో ఎండలు మంట పెడుతున్నాయి. వేసవి ప్రారంభం లోనే పగటి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవు తున్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 40 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు రికార్డు కావడంతో మధ్యాహ్నం రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎండల తీవ్రత వల్ల ఉక్కపోత ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఉదయం 9 గంటల తర్వాత భానుడు తన ప్రతాపం చూపు తుండడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఈ ఏడాది వేసవి తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ నిపుణులు హెచ్చరించిన నేపథ్యంలో ముందుందు పరిస్థితి ఇంకెలా ఉంటుందోనని భయాందోళన చెందుతున్నారు. ప్రధానంగా ఏజెన్సీ, మైదాన ప్రాంతాల్లోనూ ఎండ తారెత్తించింది. దీంతో ప్రజలు సాయంత్రం వరకూ ఇళ్లకే పరిమితమయ్యారు. ఈ క్రమంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రధాన రోడ్లు, కూడళ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. నిజామాబాద్ లోని మోర్తాడ్‌లో 40.4 డిగ్రీలు, మంచిర్యాలలోని కన్నెపల్లి 40.2 డిగ్రీలు, ఆసిఫాబాద్‌లోని బెజ్జూర్‌లో 40.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. ఇతర జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్‌ను దాటాయి, ఇది తీవ్రమైన వేడిని సూచిస్తోంది. ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జగిత్యాల జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 40 నుండి 41 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోద వుతున్నాయి. హైదరాబాద్‌లో సైతం 40 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు చేరుతున్నాయి. ప్రస్తుతం 37 నుండి 38 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతుండగా ఎండతీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.

## నాణ్యత విషయంలో రాజీ లేదు

### - డైనింగ్ హోల్ ఏర్పాటుకు చర్యలు

**కోవూరు (నెల్లూరు), మార్చి 14, ప్రభాతవార్త:** మధ్యాహ్న భోజన పథకం నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ లేదని, నిర్వాహకులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శనివారం ఆమె మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు ఆరుబయట కూర్చుని భోజనం చేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ త్వరలోనే పాఠశాల ఆవరణంలో అత్యాధునిక డైనింగ్ హాల్ నిర్మించేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థినులు గౌరవ ప్రదంగా కూర్చుని భోజనం చేసేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. వంటకాలు రుచి , పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన చోట్ల వసతుల కల్పనకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు సాయి జయంత్‌రెడ్డి, సీనియర్ టీడీపీ నాయకులు సాయిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## తాగడానికి ఇవ్వలేదని చచ్చిపోయాడు!

**నెల్లూరు క్రైమ్, మార్చి 14, ప్రభాతవార్త :** మద్యం తాగేందుకు తన సోదరి డబ్బులు ఇవ్వలేదని కోపంతో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే రూరల్ పరిధిలోని అల్లిపురం టిడ్కో గృహ సముదాయంలో ఉండే పి.హర్ష తన సోదరి కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. మద్యానికి బానిసయిన హర్ష మద్యం తాగేందుకు నగదు ఇవ్వాలంటూ ఇంట్లో వారితో తరచూ గొడవ పడుతుంటాడు. ఈ క్రమంలో ఈ నెల 10వ తేదీ మద్యం తాగేందుకు నగదు కోసం తన అక్కతో గొడవపడ్డాడు. ఆమె ఇవ్వకపోవడంతో ఇంట్లో ఎవరూ లేకుండా చూసి ఇంట్లో ఉన్న ఎలుకల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గుర్తించిన కుటుంబసభ్యులు వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

## కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం

**రాపూరు (నెల్లూరు), మార్చి 14, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం, గోపూజ,పూలాంగి సేవ నిర్వహించారు.ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో వేదపండితులు,వేద మంత్రోచ్ఛరణలతో స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు.సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన, వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్,సిబ్బంది పులగల నరసింహ, వెంకటసుబ్బయ్య, పెంచల స్వామి, కోండల రావు,హరీష్, తదితరులు పర్యవేక్షించారు.

## ధర్మమార్గంతోనే భగవంతుని సన్నిధికి చేరుకోవచ్చు: డా.మేడసాని మోహన్

**తిరుమల,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** ధర్మమార్గంలో నడుస్తూ జీవితంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ భగవంతుడిని చేరుకోవడమే మెట్లోత్సవం అంతరార్థమని టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి డాక్టర్ మేడసాని మోహన్ తెలిపారు.పూర్వనకాలం నుండి ఎందరో మహనీయులు మెట్ల మార్గంలో తిరుమలకు నడిచి వెళ్లి స్వామివారి కృపకు పాత్రులయ్యారని చెప్పారు. ఇటువంటి పవిత్రమైన మెట్లోత్సవంలో పాల్గొనడం ఎంతో పుణ్యఫలాన్ని ఇస్తుందని తెలిపారు.తాళ్లపాక అన్నమాచార్యుల 523వ వర్ధంతి పురస్కరించుకుని టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో శనివారం వేకువజామున అలిపిరి పాదాల మండపం వద్ద మెట్లోత్సవం వైభవంగా నిర్వహించారు.

**మెట్లోత్సవంలో సింగపూర్ కళాకారులు :**

అన్నమాచార్యుల వర్ధంతి ఉత్సవాలలో సింగపూర్ నుండి 20 మంది కళాకారులు స్వచ్ఛందంగా తిరుపతికి విచ్చేశారు. సింగపూర్‌కు చెందిన డాక్టర్ కె. భాగ్యమూర్తి ఆధ్వర్యంలో అష్టలక్ష్మి మ్రీ విద్యార్థుల బృందం" శనివారం ఉదయం మెట్లోత్సవంలో పాల్గొంది. ఎంతో భక్తిభావంతో పాల్గొన్న కళాకారులు తమదైన శైలిలో నృత్యాలు,సంగీతం ఆలపించారు. వీరితోబాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుండి దాదాపు వెయ్యికి పైగా భజన మండళ్ల సభ్యులు, సంగీత కళాకారులు భజనలు చేస్తూ మెట్లమార్గంలో సప్తగిరులను అధిరోహించి స్వామివారిని దర్శించుకున్నారు. నేటి సాయంత్రం తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలో సప్తగిరి సంకీర్తనల గోష్టిగానం నిర్వహించనున్నారు.

**ఆకట్టుకున్న సంకీర్తనల గోష్టిగానం:**

అలిపిరి పాదాల మండపం వద్ద అన్నమాచార్య వంశీకులు మెట్లపూజ నిర్వహించారు. అనంతరం అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు సప్తగిరి సంకీర్తనల గోష్టిగానం చేశారు. ఇందులో "బ్రహ్మ కడిగిన పాదము", భావములోన బాహ్యమునందును", ఎంతమాత్రమున ఎవ్వరు దలచిన అంతమాత్రమే నీవు", పొడగంటిమయ్య నిన్ను పురుషోత్తమా", కొండలలో నెలకొన్న కోనేటిరాయుడు వాడు" వంటి కీర్తనలు ఆలపించారు. భక్తులు పరవశించి గోష్టిగానంలో పాల్గొన్నారు.

## భగవంతుని ఆశీస్సులందరిపై ఉండాలి

**తిరుమల,మార్చి 14 ప్రభాతవార్తప్రతినిధి :** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందరిపై ఉండాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు.శనివారం వారం ఉదయం తెలంగాణ అదనపు డిజి సివి ఆనంద్, ఎంఎల్‌సి కల్యాణి, మాజీమంత్రి విడుదల రజిని, ఎల్లంపల్లి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కుటుంబసభ్యులతో కలసి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయఅధికారులు, అర్చకులు స్వామివారి దర్శనం చేయించి వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఉదయం వండిన ఆహార పదార్థాలు

శనివారం భక్తుల రద్దీ పెరిగినందునరెండు గంటల్లోపే పూర్తిగా విక్రయాలు జరుగుతున్నాయి. సిలిండర్లు సరఫరా రాకపోవడంతో ఉదయం 11గంటల తర్వాత వంట చేయడానికి ఇంధనం కొరతతో వంట పనులు క్రమేణా నిలిచిపోతున్నాయి. యాత్రికులకు భవిష్యత్తులో భోజనానికీ ఇబ్బంది కలగవచ్చునేది తెలుస్తోంది. మరీ టిటిడి ఎలాంటి ప్రత్యామ్యాయ చర్యలు,ఏర్పాట్లు తీసుకుంటుందో చూడాల్సిందే.

## పట్టపగలే బంగారం షాపులో చోరీ

### - కళ్లలో కారంకొట్టి 150గ్రాముల బంగారం అపహరణ

**సూళ్లూరుపేట, మార్చి 14 ప్రభాతవార్త:** సూళ్లూరుపేట పట్టణంలోని కచ్చేరివీధిలో గల శ్రీ వెంకటేశ్వర జ్యుయలర్స్ షాపులో గుర్తు తెలియని అగంతకుడు పట్టపగలే బంగారు షాపు యజమాని కళ్లలో కారంకొట్టి 150 గ్రాముల బంగారాన్ని చోరీ చేసి పరారైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణం కచ్చేరివీధిలో బంగారం షాపు నిర్వహిస్తున్న ముత్యాల సుబ్బయ్య షాపులోకి గుర్తుతెలియని వ్యక్తి బంగారం కొనుగోలు చేసే నెపంతో వచ్చాడు. అనంతరం షాపులోని వివిధ రకాల నగలను పరిశీలించి కొనుగోలు చేసే విధంగా యజమాని సుబ్బయ్యతో మాటలు కలిపాడు. కొద్దిసేపు నగలను పరిశీలించిన తర్వాత షాపు యజమాని కొంచెం ఏమరుపాటుగా ఉండటాన్ని గమనించి తన వెంట తెచ్చుకున్న కారాన్ని అతని కళ్లలో కొట్టి బంగారం చోరీ చేసి పరారయ్యాడు. మధ్యాహ్నం వేళ కావడంతో బజారు సెంటర్లో జనసంచారం అంతంతమాత్రంగా ఉండటాన్ని అగంతకుడు ఉపయోగించుకున్నాడు. కళ్లలో కారం కొట్టిన అనంతరం తేరుకున్న సుబ్బయ్య అగంతకుని వెంట పరుగులు తీసినా ప్రయోజనం లేకపోయింది. ఈ విషయంపై సమాచారం అందుకున్న సిఐ మురళీకృష్ణ, ఎస్ఐ అజయ్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని షాపులోని సిసి ఫుటేజి పరిశీలించారు. అనంతరం నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు సూళ్లూరుపేట పోలీసుస్టేషన్‌కు చేరుకుని కేసు వివరాలు తెలుసుకున్నారు. అగంతకుడు తమిళనాడు ప్రాంతానికి చెందిన వ్యక్తిగా పోలీసులు అనుమానిస్తున్నారు. పట్టపగలే బంగారం షాపులో భారీ చోరీ జరగడం పట్టణంలో సంచలనంగా మారింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలావుంటే శుక్రవారం రాత్రి షార్ బస్టాండ్ సమీపంలో టీ కేఫ్‌లో గుర్తుతెలియని వ్యక్తి లోపలికి ప్రవేశించి దుకాణంలోని గల్లా పెట్టెలో నగదు చోరీ చేశాడు. ఈ ఘటన షాపులోని సిసి ఫుటేజిలో నమోదై ఉంది. పట్టణంలో వరుస చోరీల పట్ల పోలీసులు అప్రమత్తం అయ్యారు. మొత్తంమీద పట్టణంలో చోరీ ఘటనలు చర్చనీయాంశంగా మారాయి.

## తిరుపతి నగరంలో భక్తితో నగర సంకీర్తన

**తిరుపతి,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర క్షేత్రమైన తిరుపతి నగరం ప్రతి శనివారం ఉదయం భక్తి తరంగాలతో మేల్కొంటోంది. శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహం నగరమంతా విరజిల్లాలనే సంకల్పంతో తిరుపతి భజన మండలి సభ్యులు ఘనంగా నగర సంకీర్తనను నిర్వహిస్తున్నారు. శ్రీవారికి ప్రీతిపాత్రమైన శనివారం రోజు వందలాది మంది భక్తులు పాల్గొంటూ తిరుపతి వీధులను గోవింద నామస్మరణతో మారుమోగిస్తున్నారు. ఉదయం ఐదు గంటలకే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించి, నుదుటిపై గోవింద నామాలతో గోవిందరాజా స్వామి గుడి వద్దకు చేరుకుంటారు. అక్కడ నుంచి మేళతాళాలు, మంగళ వాయిద్యాల మధ్య నగర సంకీర్తన ప్రారంభమవుతుంది.

గోవింద.. గోవింద.." అనే నామస్మరణతో మారుమోగే వీధులు తిరుపతి నగరాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపుతున్నాయి. చిన్నారుల నుంచి పెద్దల వరకు భక్తులు ఉత్సాహంగా పాల్గొంటూ భక్తి పరవశంలో మునిగిపోతున్నారు.ఈ నగర సంకీర్తన ద్వారా ప్రతి ఇంటిలోనూ భక్తి భావాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో మండలి సభ్యులు సేవాభావంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సంకీర్తన ముగిసిన అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేసి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ముగిస్తున్నారు.ఈ కార్యక్రమంలో నగర సంకీర్తన మండలి సభ్యులు నాగేశ్వర్ రెడ్డి, గుండాల గోపీనాథ్, కోటి మునికృష్ణ మునెప్ప గారి మునినాథరెడ్డి, నాగరాజు, వాసుదేవ రెడ్డి, పద్మనాభం, నరసింహారెడ్డి, ధనంజయ రెడ్డి, లోక ప్రభాకర్ నాయుడు, మిట్టపల్లి బ్రహ్మానందం, మురళి, తొండమునాటి సుబ్రహ్మణ్యం, మధు, కన్నప్ప గారి కేశవులు, పొన్నాల జెజిరెడ్డి, పద్మావతి, ఉష, సిద్ధమ్మ, అరుణ, జయమ్మ, పార్వతి, మునేంద్ర, కల్పన విగ్రహాల కళ్యాణి సిద్ధమ్మ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.భక్తి, ఐక్యత, సేవా భావాల సమ్మేళనంగా కొనసాగుతున్న ఈ నగర సంకీర్తన తిరుపతి నగర ఆధ్యాత్మిక మహిమను మరింతగా చాటుతోంది.

## సిఎం రేవంత్‌రెడ్డిని ఇఫ్తార్ విందుకు ఆహ్వానించిన మంత్రి అజారుద్దీన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 14:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ఇఫ్తార్ విందుకు ఆహ్వానించారు. పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో ఈ నెల 15న సాయంత్రం ఎల్‌బి స్టేడియంలో ఈ విందును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని కలిసి ఆయన వ్యక్తిగతంగా ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ స్పందిస్తూ, 'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఈ పవిత్ర రంజాన్ మాసంలో మార్చి 15న జరిగే ఇఫ్తార్ విందుకు ఆహ్వానించాను. ఈ పవిత్ర సమయం అందరిలో శాంతి, కృతజ్ఞత, ఐక్యతను తీసుకురావాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని పేర్కొన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు కఠిన ఉపవాస దీక్షలు పాటిస్తారు. సూర్యాస్తమయం తర్వాత ఉపవాసాన్ని విరమించే ప్రక్రియనే ఇఫ్తార్ అంటారు. ఈ మాసంలో నాయకులు, ప్రముఖులు మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగానే మంత్రి అజారుద్దీన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

## భారతి బిల్డర్స్‌కు 4 కోట్ల 74 లక్షల జరిమానా

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కొంపల్లిలోని భారతీ లేక్ వ్యూ అపార్ట్‌మెంట్స్ ప్రాజెక్టుకు సంబంధించి భారతీ బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (టిఎస్ రేరే) కఠిన చర్యలు తీసుకుంది. కొనుగోలుదారులు దాఖలు చేసిన ఫిర్యాదులను విచారించిన అథారిటీ, బిల్డర్ తీరును తీవ్రంగా తప్పుబట్టింది. 2021లో ప్రీలాంచ్ ఆఫర్ల ద్వారా కొనుగోలుదారుల నుండి భారీ మొత్తంలో నిధులు వసూలు చేసిన ప్రమోటర్, 24 నెలల్లో ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చి విఫలమయ్యారు. కనీస చట్టబద్ధమైన అనుమతులు గానీ, రెరా రిజిస్ట్రేషన్ గానీ లేకుండానే నిధులు సేకరించడం, ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టకపోవడంపై అథారిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రాజెక్టు పూర్తి అయ్యే సూచనలు కనిపించని నేపథ్యంలో, కొనుగోలుదారులు ఆ ప్రాజెక్టులో కొనసాగాల్సిన అవసరం లేదని అథారిటీ స్పష్టం చేసింది. బాధితులు చెల్లించిన పూర్తి మొత్తాన్ని తెలంగాణ రియల్ ఎస్టేట్ రూల్స్ 2017 (రూల్ 15) ప్రకారం వడ్డీతో కలిపి 60 రోజుల్లో వాపసు చేయాలని ఆదేశించింది. ఈ ప్రాజెక్టు అభివృద్ధిలో భాగస్వాములైన మరో శ్రీ భారతి అనే సంస్థను సైతం ప్రమోటర్లుగా పరిగణిస్తూ, ఈ సంస్థలన్నీ ఉమ్మడిగా ఈ నగదును చెల్లించాలని తీర్పునిచ్చింది.

## జగన్మంగళకు పసిడి మంగళసూత్రాలు

**ఇంద్రకీలాద్రి, మార్చి 14, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రిపై వెలసిన జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ మరియు శ్రీ మల్లేశ్వర స్వామి వారలపై తమ భక్తిని చాటుకుంటూ చింతలపూడి, మండవల్లి మండలం ఏలూరు జిల్లా చెందిన మేడపాటి వెంకట నాగిరెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు శ్రీ అమ్మవారి అలంకరణ నిమిత్తం మరియు ఆలయ అభివృద్ధి నిమిత్తం ఆలయ ఈవో మరియు చైర్మన్‌లకు 32.500 గ్రాములు రూ.5,32,500/- విలువైన విరాళాన్ని, విజయవాడ బెంజ్‌సర్కిల్ నివాసస్తులు పి.సుభాషిణి వారి కుటుంబ సభ్యులు మాధవరావు, రేవంత్ సాయి చౌదరి, హేమంత్ సాయి చౌదరి, రామబాబు మరియు వరలక్ష్మి గో సంరక్షణ నిమిత్తం రూ.1,00,000/-లున్నూ, గుంటూరు జిల్లా తాడేపల్లి నివాసస్తులు నిమ్మగడ్డ సత్యనారాయణ కుటుంబ సభ్యులు అన్నదాన పథకానికి రూ.1,00,000/-లున్నూ,హైదరాబాద్, మల్కాజ్‌గిరికి చెందిన ఎస్.వెంకటరావు మరియు ఎస్.సంధ్యారాణి అన్నదాన విరాళ నిమిత్తం రూ.1,01,116/-లున్నూ విరాళంగా ఆలయాధికారులకు అందచేశారు. ఆలయ అధికారులు దాతలకు స్వామి వారి శేషవస్త్రం మరియు ప్రసాదాలను అందజేయగా వేదపండితులు వేదాశీర్వచనం గావించారు. రెండవ శనివారం సెలవు దినం కావడంతో ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గమ్మ దర్శనానికి భక్తులు గణనీయంగా తరలివచ్చారు. భక్తుల రద్దీ సాధారణం కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, ఎక్కడా ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లు సాఫీగా సాగుతుండటంతో భక్తులకు అమ్మవారి దర్శనం త్వరగానే లభిస్తోంది. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భక్తుల కోసం మంచినీరు మరియు చల్లని పానీయాల సౌకర్యాన్ని ఆలయ అధికారులు కల్పించారు.

## అల్లూరు టిడిపి కార్యాలయం దగ్ధం

**అల్లూరు (నెల్లూరు), మార్చి 14, ప్రభాతవార్త :** అల్లూరులోని టిడిపి కార్యాలయం శనివారం మద్యాహ్నం దగ్ధమైన సంఘటన చోటు చేసుకుంది. అల్లూరుపేటలో సిమెంటు గోడలపై జమ్ముతో కప్పి ఉన్న టిడిపి పార్టీ కార్యాలయంలో మద్యాహం సమయంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో కార్యాలయం పూర్తిగా దగ్ధమైంది. టిడిపి నాయకులు, కార్యకర్తలు సంఘటనా స్థలానికి చేరుకొని ఈ సంఘటన చూసి ఆవేదన వ్యక్తం చేశారు. ఫైర్ ఇంజన్ సిబ్బంది మంటలను అదుపు చేయగా కార్యాలయంలోని పత్రాలు, పర్నిచర్స్ అంతా బూడిద అయింది. సిఐ పాపారావు, ఎస్ఐ శ్రీనివాసరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదవశాత్తు జరిగిందా లేక కుట్ర అనే కోణంలో కేసు నమోదు చేసి దార్యప్తు చేస్తున్నామని తెలిపారు.

## కొందరు వ్యక్తుల బలహీనతలతోనే గ్యాస్ సంక్షోభం

### - తిరుపతిలో కాంగ్రెస్ వినూత్న నిరసన

**తిరుపతి,మార్చి 14ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో, రాష్ట్రంలో గ్యాస్ సంక్షోభాన్ని నివారించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని మాజీ కేంద్రమంత్రి, కాంగ్రెస్‌సీనియర్ నేత డాక్టర్ చింతామోహన్ విమర్శించారు.కొందరు వ్యక్తుల బలహీనతలు వల్ల గ్యాస్ సంక్షోభం తలెత్తిందని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. కొందరు దేశాధినేతలు సెక్స్ రాకెట్‌లో ఇరుక్కున్నారని, వీడియోలు ఫోటోలు బయట రాకుండా ఉండేందుకు, బాంబులు దాడి ప్రారంభించారని పేర్కొన్నారు.శనివారం గ్యాస్‌సంక్షోభంపై తిరుపతిలో కాంగ్రెస్ పార్టీ నేతలు తలపై సిలిండర్లు పెట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు.గ్యాస్, పెట్రోల్, డీజిల్ అందక రాబోయే రోజుల్లో ప్రజలు మరింత తీవ్ర ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు.

# తిరుపతి జిల్లాలో వజ్రప్రహార్ ఆపరేషన్



**తిరుపతి,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** ప్రశాంత వాతావరణం నెలకొనేలా ,అసాంఘిక శక్తులను గుర్తించి ఆటకట్టించేలా తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా శనివారం వేకువజామున నుండి ఉదయం వరకు అనేక ప్రాంతాల్లో, శివారుకాలనీల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. తిరుమలలోని బాలాజీనగర్, ఆర్‌బి సెంటర్, హెచ్‌టి ప్రాంతాల్లో తిరుమల పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాల మేరకు "వజ్రపహార్" ఆపరేషన్‌ను తిరుపతి జిల్లా అదనపు ఎస్పీలు రవిమనోహరచారి, శ్రీనివాసులు, రామకృష్ణతో కలసి ఆయా డిఎస్పీలు, సిఐలు,ఎస్ఐలు పోలీసు సిబ్బంది జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు, కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు , నాకాబందీ, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో ఈ సందర్భంగా అనుమానితులు, రౌడీషీటర్లు, గంజాయి రవాణా, సైబర్ నేరాలు ట్రాఫిక్ ఉల్లంఘనలపై ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు.తిరుమల సబ్ డివిజన్ పరిధిలో పాపవినాశనం ప్రాంతంలో నాకాబందీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖపాటు టిటిడి విజిలెన్స్, అటవీశాఖ, అగ్నిమాపకశాఖ,పోలీస్ బాంబ్ నిర్వీర్యటీమ్‌లు సుమారు 60 మంది సిబ్బంది పాల్గొన్నారు.తిరుపతి రేణిగుంట సబ్‌డివిజన్‌లో గాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని పద్మనగర్ ప్రాంతంలోకార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో పోలీసులు సమావేశమై గంజాయి వ్యతిరేక ప్రచారం, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు శక్తి యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. సూళ్ళూరుపేట సిఐ ఆధ్వర్యంలో తడ, డి.వి.సత్రం, ఓజిలి సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు ,సిబ్బంది మన్నారపోలూరు గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలు లేని 10 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి రేణిగుంటరోడ్డులోని ఆటో నగర్ ప్రాంతంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి మొత్తం 32 ఇళ్లను తనిఖీ చేశారు. గంజాయి రవాణాదారులు, రౌడీషీటర్లు, అనుమానితులు, శాంతిభద్రతలకు భంగం కలిగించే వ్యక్తులపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**మనుబోలు (నెల్లూరు), మార్చి 14, ప్రభాతవార్త :** పొలంలో గడ్డికోసుకోని వస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తగలడంతో షాక్‌కు గురై అక్కడిక్కడే వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం మనుబోలు మండలం బండేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.బంధువుల కథనం మేరకు ఆవుల చిన్న పోతయ్య (45)కు కొంత పొలం ఉంది గొర్రెలు బర్రెలను మేపుకుంటు జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో పొలంలో గడ్డి కోసం వెళ్ళి గడ్డిమోపు తలమీద పెట్టుకొని వస్తుండగా ఉన్నట్టుండి గాలికి విద్యుత్ స్తంభం బరిగి పోవడంతో ఆ 11 కెవి తీగలు ప్రమాదవశాత్తు రైతుకు తగలడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య జ్యోతి కుమారుడు ఉన్నారు ,ఈమేరకు మనుబోలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని గూడూరు హాస్పటల్‌కి తరలించారు.

15-3P7exHMNWJQE 11_15-3P7exHMNWJQE.qxd 15/Mar/26 12:07 AM Page 1





శనివారం హైదరాబాద్‌లోని మహాప్రస్థానంలో హెచ్‌జె దొర అంత్యక్రియల సందర్భంగా పాడె మోసిన డిజిపి శివధర్‌రెడ్డి, సిపి సజ్జనార్

# వంటగ్యాస్ పంపిణీ పర్యవేక్షణకు రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలు

## ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్లు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష

**హైదరాబాద్,మార్చి 14,ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్యాస్ సరఫరాను పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు సివిల్ సప్లయ్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఏర్పడిన సమస్యలపై ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్లు, ఆయిల్ కంపెనీ ప్రతినిధులతో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్టీఏజెన్సీ కమాండ్ కంట్రోల్‌ను ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్ పంపిణీని ఇరువైనాలుగు గంటలు పర్యవేక్షణ చేస్తున్నామని ఎక్కడ కూడా గ్యాస్ దుర్వినియోగం జరకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని, వాణిజ్య అవసరాలు తీర్చే గ్యాస్ సిలిండర్ల సరఫరాలో కొంత ఇబ్బంది ఉన్నట్లు స్పష్టం చేశారు. ప్రతి నెల రాష్ట్రంలో 58 లక్షల నుంచి 60 లక్షల వరకు గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయని మంత్రి ఉత్తమ్ చెప్పారు. గృహ వినియోగ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి సమస్య లేదని స్పష్టం చేశారు. ప్రతిరోజూ సుమారు 2.5 లక్షల గ్యాస్ సిలిండర్లు సరఫరా జరుగుతు న్నాయని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం 811 ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారని మంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.3 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉండగా, అందులో 11 లక్షలు ఉజ్వల పథకం, 28 లక్షలు దీపం పథకం కింద ఉన్నాయని,అదనంగా 7.5 లక్షల కమర్షియల్ కనెక్షన్లు కూడా ఉన్నాయని గణాంకాల చిట్టాను విప్పిచెప్పారు. గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. గ్యాస్ సరఫరా సంబంధిత ఫిర్యాదుల కోసం 180042500333 నంబరుకు సంప్రదించాలని సూచించారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా సమస్యను త్వరగా పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే లేఖ రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ప్రోటోకాల్, ప్రజాసంబంధాల సలహాదారు హర్కర వేణుగోపాల్ మాట్లాడుతూ డీలర్లు లేవనెత్తిన పలు సమస్యలపై కూడా ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరిస్తోందని గ్యాస్ పంపిణీ వ్యవస్థలను గాడిన పెట్టడానికి తగిన చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు.



# బావిలో పూడిక తీయడంలో ఘోరం

## క్రేన్‌వైర్ తెగి ముగ్గురు కూలీలు మృతి
## మరొకరికి తీవ్రగాయాలు

**మొగుళ్లపల్లి, మార్చి 14, ప్రభాతవార్త:** మొగుల్లపల్లి మండలంలో శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. వ్యవసాయ బావిలో పూడిక తీయడంలో ఉపయోగిస్తున్న క్రేన్ వైర్ తెగిపోవడంతో ముగ్గురు కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు.మండలంలోని కొరికిశాల గ్రామంలో జరిగిన ఈ ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన సుకినే దేవారావు (48), బండారి అభిలాష్ (16), పిడిసిల్ల గ్రామానికి చెందిన పైడయ్య (53) స్పాట్లోనే ప్రాణాలు కోల్పోయారు. మరో కూలీ సుకినే మోహన్రావు తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బావిలో పూడిక తీస్తుండగా క్రేన్కు అమర్చిన వైర్ ఒక్కసారిగా తెగిపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

# వక్ఫ్ ఆస్తుల వివరాల అప్‌లోడ్ గడువు పెంపు

## తెలంగాణ ట్రిబ్యునల్ నిర్ణయం

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వక్ఫ్ ఆస్తుల వివరాలను ఆన్‌లైన్ చేసే గడువును పొడిగిస్తూ తెలంగాణ వక్ఫ్ ట్రిబ్యునల్ నిర్ణయించింది. సంబంధిత పోర్టల్‌లో వక్ఫ్ ఆస్తుల వివరాలను అప్‌లోడ్ చేయడానికి గడువును ఈ నెల 31 వరకు అవకాశం కల్పించింది. ఇంతకు ముందు ఇచ్చిన గడువు ఈ నెల 12తో ముగియడంతో, వివరాల అప్‌లోడ్ పూర్తి కాకపోవడంతో అందుకు పొడిగింపు నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో పెండింగ్‌లో ఉన్న ఆస్తి వివరాలను అప్‌లోడ్ చేయడానికి పొడిగింపు కోరుతూ తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. ట్రిబ్యునల్‌కు నివేదిక సమర్పించిన బోర్డు, 2025 డిసెంబరు నాటికి రాష్ట్రంలో 46,480 వక్ఫ్ ఆస్తులు ఉన్నాయని పేర్కొంది. పోర్టల్‌లో వివరాలను అప్‌లోడ్ చేసే ప్రక్రియ ప్రారంభమైన తర్వాత మరిన్ని ఆస్తులను గుర్తించినట్లు ట్రిబ్యునల్‌కు సమాచారం అందింది. ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 63,370 ఆస్తులను గుర్తించినట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో మిగిలిన ఆస్తులను కూడా పోర్టల్‌లో నమోదు చేసేందుకు గడువును పొడిగిస్తూ ట్రిబ్యునల్ తీర్పునిచ్చింది.

# ప్రత్యక్ష పన్నుల కింద కేంద్రానికి రూ.97 వేల కోట్లు

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:**రాష్ట్రం నుండి కేంద్రానికి భారీ ఆదాయం సమకూరుతోంది. ప్రతీ ఆర్థిక సంవత్సరంలోనూ ప్రత్యక్ష పన్నుల ఆదాయం తెలంగాణ నుండి కేంద్రానికి గణనీయంగా పెరుగుదల నమోదవుతోంది. ఏడాదికి దాదాపు రూ.50 వేల కోట్లు ప్రత్యక్ష పన్నుల ఆదాయం పెరగడం విశేషం. అయితే ఇదే సమయంలో కేంద్ర నుండి రావాల్సిన గ్రాంట్లలో పెరుగుదల కనిపించడం లేదు. ఆర్థిక శాఖ అధికారవర్గాల సమాచారం ప్రకారం రాష్ట్రం నుండి గత ఆర్థిక సంవత్సరంలో రూ.97 వేల కోట్లకు పైగా ప్రత్యక్ష పన్నుల ఆదాయం కేంద్రానికి సమకూరింది. రెండేళ్ల క్రితం వార్షిక సంవత్సరంలో రూ. 35,433 కోట్లు ప్రత్యక్ష పన్నుల కింద కేంద్ర ప్రభుత్వానికి ఆదాయం రాగా, మరుసటి ఆర్థిక సంవత్సరంలో అది రూ.84,439 కోట్లకు చేరింది. కేంద్రం నుండి తెలంగాణకు వచ్చిన వాటిల్లో కేంద్ర పన్నుల్లో వాటా రూ.1.17 లక్షల కోట్లు, వివిధ కేంద్ర పథకాల ద్వారా రూ.1.22 లక్షల కోట్లు రాగా, కేంద్ర ప్రాయోజిత పథకాల కోసం 2019-20 నుండి గత ఏడాది వరకూ రూ.81 వేల కోట్లకు పైగా వచ్చాయి.

# ద్రవిడియన్ యూనివర్సిటీ విసిగా ప్రొ. ఎల్.సి. మల్లయ్య నియామకం

## హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ ప్రొఫెసర్‌కు అరుదైన గౌరవం

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ లక్కినేని చిన్న మల్లయ్యకి అరుదైన గౌరవం దక్కింది. ద్రవిడియన్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ ఎల్. సి. మల్లయ్య నియమితులయ్యారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ డిపార్ట్‌మెంట్‌లో ప్రొఫెసర్‌గా కొనసాగుతున్న ఆయనను ఆంధ్రప్రదేశ్‌లోని కుప్పంలో గల ద్రవిడియన్ యూనివర్సిటీ వీసీగా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ప్రొఫెసర్ ఎల్. సి. మల్లయ్యకి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీతో విడదీయలేని అనుబంధం ఉంది. అక్కడే విద్యను పూర్తి చేసిన ఆయన.. అక్కడ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా చేరే కంటే ముందు ఆయన ఎంఏ, ఎంబీఏ, ఎంఫిల్, పిహెచ్‌డీ డిగ్రీలను పూర్తి చేశారు. ఆర్థిక శాస్త్రంలో 20 సంవత్సరాలకు పైగా విస్తృతమైన బోధన, పరిశోధన అనుభవాన్ని కలిగి ఉన్నారు. హెచ్‌సీయు కంటే ముందు ప్రొఫెసర్ మల్లయ్య లక్నోలోని బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం (బిబిఏయు)లో ప్రొఫెసర్‌గా పనిచేశారు. ద్రవిడియన్ యూనివర్సిటీ వీసీగా నియమితులైన ప్రొఫెసర్ ఎల్‌సి మల్లయ్యకు సెంట్రల్ యూనివర్సిటీ పరిపాలన, అధ్యాపక సిబ్బందితోపాటు పూర్వ విద్యార్థులు సైతం ప్రతిష్టాత్మక నియామకంపై హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# 2030 నాటికి 100 మిలియన్ టన్నుల కోల్ గ్యాసిఫికేషన్ లక్ష్యం

## గనుల తవ్వకం తర్వాత వాటిని పునరుద్ధరణ చేయాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** 2030 నాటికి 100 మిలియన్ టన్నుల కోల్ గ్యాసిఫికేషన్ లక్ష్యాన్ని సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం విధాన పరమైన, ఆర్థిక ప్రోత్సాహలను అందిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహారాష్ట్ర నాగ్‌పూర్ ప్రాంతంలోని చంద్రపూర్ జిల్లా భద్రావతిలో బొగ్గు, గనుల రంగాలకు సంబంధించి కీలక కార్యక్రమాల్లో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌తో కలిసి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి రెండు కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ బొగ్గు, గనుల శాఖ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మైన్ క్లోజర్ అంశంలో భాగంగా తాను దత్తత తీసుకున్న మూర్‌పార్ గనిని సందర్శించి, సైంటిఫిక్ మైన్ క్లోజర్ పనులను సమీక్షి ంచారు. భద్రావతిలో రెండు కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాజెక్టుల ద్వారా అమోనియా, హైడ్రోజన్, అమోనియం నైట్రేట్ విలువైన వనరులను దేశీయంగా ఉత్పత్తి చేసుకునేందుకు వీలవుతుందన్నారు. కోల్ గ్యాసిఫికేషన్ ద్వారా బొగ్గు కేవలం విద్యుత్ ఉత్పత్తికి కాకుండా రసాయనాలు, ఎరువులు, ఇతర పారిశ్రామిక ఉత్పత్తుల తయారీలో కీలక ముడి పదార్థంగా మారుతుందని తెలిపారు. ఇందుకోసం అత్యాధునిక సాంకేతితను వినియోగించనున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టులు ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాదిమందికి ఉపాధి అవకాశాలను లభించనున్నాయన్నారు.

ఈ కార్యక్రమాలు దేశ ఇంధన భద్రత, పారిశ్రామిక అభివృద్ధి, సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలకు దిశానిర్దేశం చేసే కీలక అడుగులుగా నిలుస్తాయన్నారు. నాగ్‌పూర్ ప్రాంతంలో ప్రారంభమైన ఈ ప్రాజెక్టులు దేశ అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. బొగ్గు మంత్రిత్వ శాఖలో ఒక్కో మైన్ క్లోజర్‌కు సంబంధించి మంత్రి, సెక్రటరీ, ఇతర అధికారులందరూ ఒక్కొక్కరు ఒక్కో మైన్ క్లోజర్ బాధ్యత తీసుకోగా ఈ మూర్ పార్ గనిని కిషన్ రెడ్డి దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా మూర్‌పార్ గనిని సందర్శించిన మంత్రి శాస్త్రీయ మైన్ క్లోజర్ పనుల ప్రగతిని పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి మైన్ క్లోజర్ జరుగుతున్న స్థితిని తెలుసుకున్నారు. మైన్ క్లోజర్ విషయంపై జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఏర్పాటైన కమిటీతో చర్చించారు.

గనుల తవ్వకం అనంతరం భూమిని పునరుద్ధరించి స్థానిక ప్రజల జీవనోపాధిని కాపాడటం మనందరి బాధ్యత అన్నారు. సరైన ప్రణాళికతో మూసివేసిన గనులను వ్యవసాయం, మత్స్య పరిశ్రమ, సౌర విద్యుత్ ప్రాజెక్టులు, పర్యాటక కేంద్రాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం వినియోగించవచ్చని తెలిపారు.



# ఇండో-అమెరికా ఒప్పందం రద్దుకు ఢిల్లీలో యూత్ కాంగ్రెస్ దీక్ష

## పాల్గొన్న మంత్రి సీతక్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 14:** ఇండో-అమెరికా ఒప్పందాన్ని రద్దు చేయాలని కోరుతూ ఢిల్లీలోని ఇండియన్ యూత్ కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన నిరసన దీక్షలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉండే ఏ ఒప్పందాన్నైనా పునఃపరిశీలించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.

భారతదేశ స్వావలంబన, రైతులు, కార్మికులు, సాధారణ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవాలని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.దేశ ప్రయోజనాలు, ప్రజల హక్కులు కాపాడే విషయంలో యువత ముందుండి పోరాడటం అభినందనీయమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం ప్రతి పౌరుడి హక్కు అని ఆమె తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో ఇండియన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తుల ఇంటికే భద్రాద్రి సీతారాముల కల్యాణ తలంబ్రాలు

## ప్రత్యేక లాజిస్టిక్స్ సేవలను ప్రారంభించిన టిజిఎస్‌ఆర్‌టిసి

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** ఈ నెల 27న జరగనున్న శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా భద్రాద్రి శ్రీసీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దనే అందించే ప్రత్యేక లాజిస్టిక్స్ సేవలను టిజిఎస్‌ఆర్‌టిసి శనివారం లాంచనంగా ప్రారంభించింది. శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో జరగబోయే శ్రీ సీతారామచంద్రుల కల్యాణోత్సవ తలంబ్రాలను భక్తులకు అందజేయాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) యాజమాన్యం నిర్ణయిం చింది. శ్రీరామనవమి సందర్భంగా ఈ నెల27న జరిగే వేడుకలను దృష్టిలో ఉంచుకుని, వివిధ కారణాల వల్ల భద్రాచలానికి వెళ్లలేని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. గత ఏడాది మాదిరిగానే ఈ సారి కూడా తెలంగాణ దేవాదాయ శాఖ సహకారంతో రాములవారి కల్యాణ తలంబ్రాలను భక్తుల ఇళ్లవద్దకు చేరవేసే పవిత్ర కార్యానికి శ్రీకారం చుట్టింది. ఎంతో విశిష్టత కలిగిన ఈ తలంబ్రాల ప్యాకెట్లు పొందాలనుకునే భక్తులు టీజీఎస్‌ఆర్టీసీ అధికారిక వెబ్ సైట్లో లాగిన్ అయి ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేసు కోవచ్చు. ఇందుకోసం ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాల్లో రూ.151 చెల్లించి.. వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. శ్రీ సీతారామచంద్రుల కల్యాణోత్సవం అనంతరం ఈ తలంబ్రాలను భక్తులకు టీఎస్‌ఆర్టీసీ హోం డెలివరీ చేయనుంది

# ప్రజా సమస్యలపై మరింతగా పోరాటం

## 'ఇగ సహించదు తెలంగాణ' పోస్టర్ ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు



**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై నిరంతర పోరాటమే తమ పార్టీ లక్ష ్యమని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఇగ సహించదు తెలంగాణ సేవ్ తెలంగాణ పోస్టర్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్. రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిపాలనా వైఫల్యాలు, ప్రభుత్వంపై పెరుగు తున్న అసంతృప్తి నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై మరింత గట్టిగా పోరాడు తామని రాంచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బిజెపి నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. రైతులకు రైతు భరోసా అందడం లేదని, పేద ప్రజలకు ఇళ్లు ఇవ్వడం లేదని, వృద్ధులకు పెన్షన్లు సకాలంలో అందించకపోవ డంతో పాటు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ల పెంపు కూడా చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. ఈ వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లి ప్రభుత్వాన్ని నిలదీసేలా ఈ పోస్టర్‌ను రూపకల్పన చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పేరిట 99 రోజుల కార్యాచరణను ప్రకటించిందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంకా 999 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని పేర్కొన్నారు. ఈ 999 రోజులు కాంగ్రెస్ ప్రభుత్వ నిరక్ష ్య, ప్రజావ్యతిరేక, వైఫల్య పాలనకు వ్యతిరేకంగా బిజెపి ఆధ్వర్యంలో పోరుబాట ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. మార్చి 16న మండల కేంద్రాల్లో బిజెపి కార్యకర్తలు మండల ఎమ్మార్వోలకు వినతిపత్రాలు సమర్పిస్తారని, 20న జిల్లా కేంద్రాల్లో అన్ని కలెక్టరేట్ల ఎదుట ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.

# రాష్ట్రంలో విద్యుత్ ఆల్‌టైమ్ రికార్డు

## 18,228 మెగావాట్లకు చేరిన వినియోగం

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త :** తెలంగాణలో ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయికి చేరుకుంటుండగా, అదే సమయంలో విద్యుత్తు వినియోగం కూడా అమాంతం పెరుగుతోంది. దీంతో రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ ఆల్‌టైమ్ రికార్డులను సృష్టిస్తున్నది. ఈ నెల 13వ తేదీన 18,228 మెగావాట్లతో తెలంగాణలో సరికొత్త రికార్డు నెలకొల్పింది. ఇది 337 మిలియన్ యూనిట్ల విద్యుత్తు వినియోగమైనట్లు నమోదైంది. ఇప్పటి వరకు 18,139 మెగావాట్లు అత్యధిక పీక్ డిమాండ్ కాగా, దాన్ని కూడా రాష్ట్రం అధిగమించింది. ఎండలు తీవ్రం కావడం, పంటలు ఎండుతుండటంతో విద్యుత్తు వినియోగం గంట గంటకు పెరుగుతున్నది. ప్రత్యేకించి ఉత్తర తెలంగాణ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో అధిక లోడ్ నమోదవుతున్నది. గత నెల 27వ తేదీన రాష్ట్రంలో 16,969 మెగావాట్లు విద్యుత్ వినియోగం జరగ్గా అప్పటి నుండి రోజు రోజుకూ పెరుగుతూ వస్తోంది. ఇందులో భాగంగా గత నెల 28వ తేదీన 17,083 మెగావాట్లు, ఈ నెల 2వ తేదీన 17,606 మెగావాట్లు, 3వ తేదీన 18,139 మెగావాట్లు, 12వ తేదీన 18,095 మెగావాట్లు, 13న 19,228 మెగావాట్లు చొప్పున విద్యుత్ వినియోగంలో పెరుగుదల నమోదైంది. కాగా రాష్ట్రంలో డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్తు అందు బాటులో లేకపోవడంతో రాష్ట్ర పంపిణీ సంస్థలు యూనిట్‌కు రూ.13 పెట్టి కొంటున్నారు. గత వారం వరకు యూనిట్‌కు రూ.10 పెట్టి కొనగా ఇప్పుడదీ రూ.13కు చేరింది. ఇక ఇంధన ఎక్స్ఛేంజీలోనూ విద్యుత్తు దొరకడంలేదు. వెయ్యి మెగావాట్లు అడిగితే 500 మెగావాట్లు మాత్రమే ఇస్తున్నారు. ఇక మరిన్ని రోజులు ఇదే పరిస్థితి ఉంటుందని అధికారులు అంటున్నారు.

# బిసి హాస్టళ్లలో 9 నెలలుగా మెస్ బిల్లులు పెండింగ్

## ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని బీసీ కాలేజీ హాస్టళ్లు, గురుకులాల్లో మెస్, అద్దె మరియు విద్యుత్ బిల్లులు గత తొమ్మిది నెలలుగా చెల్లించకపోవడంతో హాస్టళ్లు మూతపడే పరిస్థితి నెలకొందని రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో హాస్టళ్లలో నెలకొన్న దుర్భర పరిస్థితులను వివరించారు. గత 9 నెలలుగా మెస్ బిల్లులు, 5 నెలలుగా నిత్యావసర వస్తువుల బిల్లులు చెల్లించలేదు. దీంతో కాంట్రాక్టర్లు సరఫరా నిలిపివేస్తామని హెచ్చరిస్తున్నారు. కేవలం 8 రోజుల్లో బిల్లులు చెల్లించకపోతే విద్యార్థులకు భోజనం పెట్టే పరిస్థితి లేదని వార్డెన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని మెజారిటీ హాస్టళ్లు అద్దె భవనాల్లోనే ఉన్నాయి. 3 ఏళ్లుగా అద్దెలు చెల్లించకపోవడంతో యజమానులు భవనాలను ఖాళీ చేయమని ఒత్తిడి చేస్తున్నారు.

రెండేళ్లుగా విద్యుత్ బిల్లులు బకాయి ఉండటంతో అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నారు. దీనివల్ల పరీక్షల సమయంలో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. హాస్టళ్లలో పనిచేసే వర్కర్లకు రెండేళ్లుగా జీతాలు అందడం లేదు.

ఆరుగురు ఉండాల్సిన చోట ముగ్గురే పనిచేస్తున్నారని, తక్షణమే అదనపు సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. గత మూడేళ్లలో సుమారు 8 వేల కోట్ల రూపాయల కాలేజీ ఫీజుల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, దీనివల్ల విద్యార్థుల చదువుపై తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకుని ప్రత్యేక బడ్జెట్ విడుదల చేసి, బీసీ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఆర్. కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.



# అంజన్న ఆశీర్వాదయాత్రలో తేనెటీగల దాడి

## పలువురు కార్యకర్తలకు గాయాలు
## కేంద్రమంత్రి బండి సంజయ్‌కి వైద్య పరీక్షలు

**రామడుగు, ప్రభాతవార్త :** అంజన్న ఆశీర్వాదయాత్ర పేరుతో కరీంనగర్ ఎంపీ కేంద్ర హోం శాఖ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ మహాశక్తి ఆలయం నుండి కొండగట్టు అంజన్న సన్నిధికి పాదయాత్ర శనివారం ఉదయం మహాశక్తి ఆలయంలో పూజలు నిర్వహించి పాద యాత్రను ప్రారంభించారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీ గెలిచిన సందర్భంగా కార్పొరేటర్లతో కలిసిపాదయాత్ర ప్రారంభించారు. కరీంనగర్ జగిత్యాల ప్రధాన రహదారి వెంట రామడుగు మండలం వెలిచాల క్రాస్‌రోడ్ వద్ద సర్పంచ్ వీర్ల నర్సింగరావు పాలకవర్గ సభ్యులతో కలిసి, వెదిర (రామడుగు) క్రాస్ రోడ్ వద్ద మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో బండి సంజయ్‌కి పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. దేశరాజుపల్లి బస్టాప్ వద్ద బిజెపి మాజీ మండల అధ్యక్షులు ఉప్పు రామకృష్ణ ఆధ్వర్యంలో మహిళలు మంగళహారతిలో బండికి ఘనంగా స్వాగతం పలికి నుదుట తిలకం దిద్ది పూలమాల తో స్వాగతం పలికారు. మహిళలు కోలాటం ఆడుతూ నృత్యాలు చేస్తూ స్వాగతం పలికారు. రామడుగు మండలం వెదిర గ్రామ శివారులోని గణేష్ నగర్ ప్రాంతంలో డ్రోన్ కెమెరా పైన చిత్రీకరించేందుకు పైకి ఎగురుతున్న సమయంలో ఓ చెట్టుకు తాకడంతో చెట్టుకు ఉన్న తేనె తుట్టె కంటి తీగలు కదిలి పాదయాత్ర చేస్తున్న నలుగురు బిజెపి కార్యకర్తలపై దాడి చేయడంతో వారిని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ సమయంలో బండి సంజయ్ వెంటనే వెంట ఉన్న సిబ్బంది చాకచక్యంతో వ్యవహరించడంతో బండి సంజయ్ కుమార్‌కు ప్రమాదం తప్పింది మధ్యాహ్నం మంత్రికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు.

# తుది అంకానికి ఫార్ములా రేసు విచారణ

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా-ఇ కార్ రేసు విచారణ తుది అంకానికి చేరుకుంది. 16 నెలలుగా సా గుతున్న ఈ కేసుకు సంబంధించిన విచారణకు ముగింపు పలికేందుకు ఎసిబి సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో వచ్చే వారం నాంపల్లి కోర్టులో ఛా ర్జిషీట్ దాఖలు చేసేందుకు ఎసిబి సన్నద్ధమవుతోంది. ఈ కేసులో ఎ2 ముద్దాయిగా వున్న సీనియర్ ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ప్రాసిక్యూట్ చేసేందుకు కేంద్రం అనుమతి ఇవ్వడంతో ఆయనను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే సస్పెండ్ చేయడం తెలిసిందే. అంతకు ముందు గత ఏడాది న వంబర్ నెలలో ఈ కేసులో మొదటి ముద్దాయిగా వున్న మాజీ మంత్రి కెటిఆర్‌ను ప్రాసిక్యూట్ చేసేందుకు నాటి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆదేశించడం విదితమే. ఈ పరిణామాల నేపథ్యంలో కేసు విచారణ పూర్తి చేసేందుకు ఎసిబి సన్నద్ధమవుతోంది. రాష్ట్రంలో రాజకీయంగా ప్రకంపనలు రేపిన ఫార్ములా ఈ కార్ రేసులో ఎసిబి విచారణ తుదిదశకు చేరింది. 2024 డిసెంబర్ 19వ తేదీన ఎసిబి అధికారులు ఫార్ములా ఈ కార్ రేసులో అక్రమాలు జరిగాయని బిఆర్‌ఎస్ నేత మాజీ మంత్రి కెటిఆర్‌తో పాటు సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్,


# వచ్చే వారం కోర్టుకు ఛార్జిషీటు!

హెచ్‌ఎండిఎ విశ్రాంత చీఫ్ ఇంజనీర్ బిఎల్‌ఎన్ రెడ్డితో పాటు ఈ కార్ రేస్ నిర్వాహక సంస్థ ఎఫ్‌ఈఓ. ఆ సంస్థ సీఈఓలపై అవినీతి నిరోధక చట్టంలోని 13 (1) (ఎ), 13 (2), బిఎన్‌ఎస్ సెక్షన్ 409, 120 బి సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం తెలిసిందే. కేబినెట్‌తో పాటు ఆర్థిక శాఖ అనుమతి లేకుండా ఫార్ములా ఈ కార్ రేసుకు సంబంధించి నగరంలోని హిమాయత్‌నగర్‌లో గల ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు నుంచి బ్రిటన్ లోని ప్రైవేటు సంస్థకు జరిగిన 54.88 కోట్ల రూపాయల విదేశీ కరెన్సీ బదిలీ అంతా అడ్డగోలుగా జరిగిందని ఎసిబి తేల్చింది. ఇందులో 45 కోట్ల రూపాయలను విదేశీ కరెన్సీ రూపంలో ఇవ్వడం నేరమని ఎసిబి అభియోగాలు మోపడం విదితమే. కేవలం మౌఖిక ఆదేశాల ప్రకారం ఆర్‌బిఐ నిబం ధనలను పాటించకుండా నగదును బదిలీ చేశారని, దీనివల్ల ఎనిమిది కోట్ల రూపాయలను నష్ట పరిహారంగా సర్కారు చెల్లించాల్సి వచ్చిందని ఎసిబి పేర్కొంది. సర్కారీ విభాగాల్లో పది కోట్ల రూపాయలకన్నా ఎక్కువగా నగదు ఏదైనా సంస్థకు చెల్లించాల్సి వచ్చినపుడు మంత్రులతో కూడిన కమిటీ అనుమతి వుండాల్సి వుండగా ఈ విషయాన్ని కెటిఆర్ పట్టించుకోకుండా సొంతంగా, ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని ఎసిబి విచారణలో తేలిం ది. ఇదే కేసులో హెచ్‌ఎండిఎ నాటి బాస్‌గా వున్న సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్, విశ్రాంత ఈఫ్ ఇంజనీర్ బిఎల్‌ఎన్ రెడ్డి రూల్ బు క్‌ను అమలు చేయకుండా కెటిఆర్ చెప్పినదానికి గుడ్డిగా సంతకం పెట్టారని ఎసిబి అభియోగాలు మోపడం తెలిసిందే. ఈ అభియోగాలపై విచారణ చేబట్టిన ఎసిబి అధికారులు ఇందుకు సంబంధించిన ఆధారాలను హెచ్‌ఎండిఎ సహా ఇతర సర్కారీ విభాగాల నుంచి సేకరించి పక్కాగా నివేదికను రూపొందించింది. ఈ కేసులో కెటిఆర్‌ను రెండుసార్లు, అర్వింద్ కుమార్‌ను మూడు సార్లు, బిఎల్‌ఎన్ రెడ్డి మూడుసార్లు ఎసిబి విచారించింది. ఈ కేసులో ఫిర్యాదిదారుగా వున్న సీనియర్ ఐఎఎస్ అధికారి మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ దానకిషోర్ వాంగ్మూలాన్ని కూడా ఎసిబి అధికారులు నమోదు చేశారు. ఇదంతా మనీలాండరింగ్, ఫెమా ఉల్లంఘటన చట్టం కిందకు వస్తుందని ఎసిబి విచారణలో తేలింది. ఫార్ములా ఈ కార్ రేసులో అక్రమాలు జరిగాయని. ఈ గోల్‌మాల్‌లో 54.88 కోట్ల రూపాయల చెల్లింపులు జరగగా మరో 45 కోట్ల రూపాయల చెల్లింపులు జరగాల్సి వుందని ఎసిబి గు ర్తించి దీనిపై సమగ్ర నివేదికను సర్కారుకు అందజేయడం విదితమే. ఈ కేసులో ఎఫ్ఐఆర్‌లో వున్న ఐదుగురిని ప్రాసిక్యూషన్ చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఎసిబి గత ఏడాది సెప్టెంబర్ నెలలో సర్కారును కోరగా దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి మొదటగా కెటిఆర్‌ను ప్రాసిక్యూట్ చేసేందు కు గవర్నర్ నుంచి అనుమతి కోరగా గత ఏడాది నవంబర్ నెలలో నాటి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించారు. కెటిఆర్‌తో పాటు సీనియర్ ఐఎ ఎస్ అధికారి అరవింద్ కుమార్ ప్రాసిక్యూట్ చేసేందుకు కేంద్రానికి (డిఓపిటి) సర్కారు లేఖ రాయగా దీనికి అక్కడి నుంచి కూడా అనుమతులు లభి ంచిన తరువాత ఇటీవలే అర్వింద్ కుమార్‌ను రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది. రాష్ట్ర కేడర్‌లో సీనియర్ ఐఎఎస్ అధికారిగా వున్న అర్వింద్ కుమార్ సస్పెండ్ అవడం సంచలనం రేపింది. దీంతో ఫార్ములా ఈ కార్ రేసుకు సంబంధించి ఎసిబి ఛార్జిషీట్ దాఖలు చేసేందుకు రెడీ అవుతోంది. వచ్చే వారం ఛార్జిషీట్ దాఖలవనుందని తెలిసింది. ఇందులో ఎసిబి అధికారులు అన్ని విషయాలను పొందుపరచనున్నారని సమాచారం. దీని తరువా త ఈ కేసు విచారణ ఎసిబి కోర్టు చేబట్టే వీలుంది. అయితే ఇదే సమయంలో ఈ కేసులో నిందితులు ఒకరిద్దరిని అరెస్టు చేసే వీలుందని వార్తలు వస్తున్నాయి.

15-3pg 12 VJA_15-3pg10.qxd 14/Mar/26 11:34 PM Page 1



ఆట



# క్వార్టర్స్‌లో తరుణ్ ఔట్


## స్విస్ ఓపెన్‌లో ముగిసిన భారత్ సవాల్

**బాసెల్:** స్విస్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ ఛాలెంజ్ ముగిసింది. పురుషుల సింగిల్స్‌లో భారత్ ఆశాకిరణంగా ఉన్న హైదరాబాదీ యువ షట్లర్ తరుణ్ మన్నెపల్లి సంచలన విజయాలకు క్వార్టర్‌ఫైనల్లో తెరపడింది. తనకంటే తక్కువ ర్యాంక్ ఆటగాడు ఇండోనేషియాకు చెదిన అంథోనీ జిన్‌టింగ్ చేతిలో 19-21,21-19,13-21తో పరాజయం పొందాడు. మూడు సెట్లపాటు జరిగిన క్వార్టర్ ఫైనల్ గంటా ఆరు నిమిషాల పాటు నువ్వానేనా అన్నట్లుగా జరిగింది. కీలక సమయంలో ఒత్తిడికి లోనై తొలి సెట్‌ను 19-21తో చేజార్చుకున్న తరుణ్... రెండో సెట్‌లో పుంజుకుని ప్రత్యర్థిపై ఆధిక్యం చాటాడు. అదే కంటిన్యూ చేస్తూ రెండోసెట్ నెగ్గి సమవుజ్జీగా నిలిచాడు. ఫలితం తేల్చే మూడో సెట్‌లోతరుణ్ మరసారి తడబడ్డాడు. సెట్‌తో పాటు మ్యాచ్‌ను చేజార్చుకున్నాడు. సెమీస్ చేరడంలో విఫలమయ్యాడు. తరుణ్ ఓటమితో స్విస్ ఓపెన్‌లో భారత షట్లర్ల పోరుకు ఫుల్‌స్టాప్ పడింది. కాగా పురుషుల డబుల్స్‌లో సాత్విక్, చిరాగ్ జోడీ కూడా క్వార్టర్ ఫైనల్ చేరినా వారికి దురదృష్టం గాయం రూపంలో వెంటాడింది. సాత్విక్ భుజం నొప్పి కారణంగా ఈ జోడీ టోర్నీ నుంచి అర్ధాంతరంగా తప్పుకుంది. మిక్స్‌డ్ డబుల్స్ ప్రి క్వార్టర్ ఫైనల్లో భారత జోడీ కపిల-క్రాస్టో ఓడారు. ఈ జోడీపై 25-15, 21-17తో వరుస సెట్లలో చైనాకు చెందిన జిజో, మాకో వు జోడీ గెలుపొంది క్వార్టర్ ఫైనల్లో ప్రవేశించింది.

# సికె నాయుడు లైఫ్‌టైమ్

## మిథాలీ రాజ్, ద్రావిడ్, రోజర్ బిన్నీలకు అవార్డు

**ముంబై:** భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీరాజ్‌కు సీకే నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు దక్కింది. ప్రతి ఏడాది అత్యుత్తమ క్రికెటర్లకు అందించే నమన్ అవార్డులను బీసీసీఐ ప్రకటించింది. మిథాలీరాజ్‌తో పాటు టీమిండియా మాజీ కోచ్ రాహుల్ ద్రావిడ్, 1983 ప్రపంచకప్ విజేత జట్టు సభ్యుడు రోజర్ బిన్నీలను సీకే నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుకు, టీమిండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను పాలీ ఉమ్రిగర్ అవార్డుకు ఎంపికచేసింది. అంతర్జాతీయ ఉత్తమ మహిళా క్రికెటర్‌గా స్మృతి మంధాన, అంతర్జాతీయ ఉత్తమ అరంగేట్ర క్రికెటర్‌గా హర్షిత్ రాణా, అంతర్జాతీయ ఉత్తమ మహిళా అరంగేట్రం క్రికెటర్‌గా శ్రీ చరణి, వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన మహిళా క్రికెటర్ స్మృతి మంధాన, వన్డేల్లో అత్యధిక వికెట్లు తీసిన మహిళా క్రికెటర్‌గా దీప్తి శర్మ, దేశీయ క్రికెట్‌లో ఉత్తమ అంపైర్‌గా ఉల్హాస్ గంధేలను బీసీసీఐ ఎంపికచేసింది. మహిళా క్రికెట్‌ను కొత్త పుంతలు తొక్కించిన కెప్టెన్‌గా మిథాలీరాజ్ గుర్తింపు పొందింది. 1999 నుంచి రెండు దశాబ్దాలకు పైగా అంతర్జాతీయ క్రికెట్ ఆడిన మిథాలీ రాజ్ వన్డేల్లో అత్యధిక పరుగులు (7,805 పరుగులు)చేసిన మహిళా బ్యాటర్‌గా ఘనత అందుకుంది. మహిళా క్రికెట్ లేడీ తెండూల్కర్‌గా ప్రసిద్ధి చెందారు. తొలిసారి 2004లో జట్టు కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన మిథాలీ 2022 వరకూ నాయకత్వం వహించారు. 2017లో విజ్డెన్ లీడింగ్ ఉమెన్ క్రికెటర్, 2003లో అర్జున అవార్డు, 2015లో పద్మశ్రీ, 2021లో మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న వంటి పలు జాతీయ,అంతర్జాతీయ అవార్డులు మిథాలీఅందుకుంది.



# 15 వద్దు 21 ముద్దు



**హైదరాబాద్:** బ్యాడ్మింటన్ స్కోరులో మార్పులను భారత మాజీ షట్లర్ సైనా నెహ్వాల్ వ్యతిరేకించింది. ప్రపంచ బ్యాడ్మింటన్ సమఖ్య ప్రతిపాదిస్తున్న 15 పాయింట్ల ఆలోచనను తక్షణమే విరమించుకోవాలని సూచించింది. ప్రస్తుతం అనుసరిస్తున్న 21 పాయింట్ల స్కోరింగ్ విధానమే కొనసాగించాలని సైనా కోరింది. బ్యాడ్మింటన్ ఆటలో మార్పులకు శ్రీకారం చుట్టాలనుకున్న ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య తీరుపై విమర్శలు వస్తున్నాయి. ఈ జాబితాలో సైనా నెహ్వాల్ కూడా చేరింది. డెన్మార్క్‌లో ఏప్రిల్ 25న జరిగే ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య వార్షిక సమావేశంలో 15 పాయింట్ల స్కోరింగ్‌పై ఓటింగ్ జరపనుంది. సెట్ పాయింట్లను 21 నుంచి 15కు తగ్గించాలన్న ఆలోచన చేస్తోంది. ప్రస్తుతం ఉన్న 21 పాయింట్ల విధానం ఎంతో బాగుందని సైనా పేర్కొంది. గత కొన్నేళ్లుగా ఆటగాళ్లందరూ ఈ స్కోరింగ్‌కే అలవాటు పడ్డారని తెలిపింది. ఒకవేళ స్కోరింగ్‌లో మార్పులు చేస్తే.. ర్యాలీలు ఆడడంపై, పోటీతత్వంలో సమతుల్యం దెబ్బతింటుందన్నారు.

# 19యేళ్లకే ఫార్ములా వన్ పోల్ టాప్





**షాంఘై:** 19 ఏళ్ల ఇటాలియన్ ఆండ్రియా కిమి ఆంటోనెల్లి ఫార్ములా-1లో చరిత్ర సృష్టించాడు. సెబాస్టియన్ వెటెల్ రికార్డును బద్దలు కొడుతూ పోల్ పొజిషన్ చేసిన అతిపిన్న వయస్కుడిగా నిలిచాడు. చైనా గ్రాండ్ ఫ్రిక్స్ ఫార్ములావన్‌లో ఈ ఘనత సాధించాడు. గత వారాంతంలో ఆస్ట్రేలియాలో మాదిరిగానే మెర్సిడెస్ ద్వయం షాంఘైలోనూ ఆధిపత్యం ప్రదర్శించింది. ఆంటోనెల్లి తన చివరి క్వాలిఫైయింగ్ ల్యాప్‌ను నిమిషం 32 సెకన్లలో పూర్తి చేశారు. ఛాంపియన్ షిప్ లీడర్ రస్సెల్ కంటే 0.222 సెకన్ల ముందు ల్యాప్ పూర్తి చేసి పోల్ పొజిషన్ సాధించాడు. 2008లో ఇటాలియన్ గ్రాండ్ ప్రిక్స్‌లో పోల్ పొజిషన్ తీసుకున్నపుడు సెబాస్టియన్ వెటెల్ వయస్సు 21 ఏళ్లు.

# రన్నరప్‌గా హాకీ అమ్మాయిలు



భారత జట్టును అభినందిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్, మార్చి 14(వార్త క్రీడా ప్రతినిధి) :** గచ్చిబౌలీ హాకీ కాంప్లెక్స్‌లో జరిగిన మహిళల హాకీ ప్రపంచకప్ క్వాలిఫైయింగ్ టోర్నీలో భారత్ అమ్మాయిలు రన్నరప్‌గా నిలిచారు. ఫైనల్లో ఇంగ్లాండ్ చేతిలో 0-2 గోల్స్ తేడాతో పరాజయం పొందారు. లీగ్ స్టేజ్‌లో ఉరుగ్వే, వేల్స్‌లపై నెగ్గి స్కాట్లాడ్‌తో మ్యాచ్ డ్రా చేసి సెమీఫైన్‌లకు వచ్చిన సలీమా టెటె నేతృత్వంలోని భారత జట్టు... ఇటలీపై ఈజీ విక్టరీ సాధించింది. ఫైనల్లో మాత్రం ఆ జోరు చూపలేక చతికిల పడింది. ఆట ప్రారంభమైన తొలి నిమిషంలోనే భారత్‌కు పెనాల్టీ కార్నర్ లభించినా గోల్‌గా మలచలేకపోయింది. ఇంగ్లాండ్ తొలి క్వార్టర్ 12వ నిమిషంలోనే గోల్ సాధించింది. బాల్స్‌డౌన్ గ్రేస్ ఈ గోల్ అందించింది. మూడో క్వార్టర్ 42వ నిమిషంలో నీల్ ఎలిజబెత్ అందించిన గోల్‌తో ఇంగ్లాండ్ 2-0 ఆధిక్యం చాటింది. ఫైనల్లో గోల్స్ బోణీ చేయడంలో భారత ఫార్వర్డ్స్ విఫలమయ్యారు. పలు అవకాశాలు వచ్చినా గోల్స్‌గా మలచలేకపోయారు. భారత్‌కు ఏకంగా నాలుగు పెనాల్టీ కార్నర్లు లభించాయి. అయితే ఇంగ్లాండ్ రక్షణ పంక్తిని బ్రేక్ చేయలేక పోయారు. ఫైనల్‌కు చేరడం ద్వారా భారత్, ఇంగ్లాండ్ ఇప్పటికే ప్రపంచకప్‌కు అర్హత సాధించాయి. కాగా మూడో స్థానం కోసం జరిగిన పోరులో స్కాట్లాండ్ 1-0 గోల్స్‌తో ఇటలీని ఓడించింది. స్కాట్లాండ్‌కు లభించిన ఏకైక గోల్‌ను ఆరో నిమిషంలో కాస్టలో అమే అందించింది. ఆ తర్వాత ఇరు జట్లు గోల్స్ సాధించలేకపోయాయి. ఈ విజయంతో స్కాట్లాండ్ కూడా మూడో జట్టుగా ప్రపంచకప్‌కు క్వాలిఫై అయింది. ఒక్కో గ్రూప్‌లో నాలుగు జట్లు చొప్పున మొత్తం ఎనిమిది జట్లు బరిలోకి దిగాయి. ఫైనల్ మ్యాచ్‌కు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి మ్యాచ్ తిలకించారు. ఆ తర్వాత జట్లకు మెమెంటోలు అందజేశారు.



# ఫైనల్లో సబలెంకా, రైబకినా

**కాలిఫోర్నియా:** ప్రతిష్టాత్మక ఇండియన్ వెల్స్ ఓపెన్ టెన్నిస్ టోర్నీ మహిళల సింగిల్స్ ఫైనల్లో టాప్ సీడ్ సబలెంకా, మూడో సీడ్ రైబకినా ప్రవేశించారు. సబలెంకా సెమీఫైనల్లో లిండా నోస్కోవాపై 6-3, 6-4తో వరుస సెట్లలో అలవోకగా విజయం అందుకుంది. సబలెంకా 4 సంవత్సరాలలో ఇక్కడ మూడోసారి ఫైనల్‌కు చేరుకుంది. రెండుసార్లు రన్నరప్‌గా నిలిచిన బెలారస్ భామ.. కోర్టు1లో జరిగిన ఈ సెమీఫైనల్‌ను గంటా 28 నిమిషాల్లోనే ముగించింది. తొలి సెట్‌ను 6-3తో గెలుచుకున్న సబలెంకా.. రెండో సెట్‌ను కూడా ఈజీగా నెగ్గింది. సబలెంకా ఏస్‌ల ముందు ప్రత్యర్థి లిండా నోస్కోవా నిలువలేక పోయింది. ఎలాంటి ప్రతిఘటన ఇవ్వకుండానే నిష్క్రమించింది. ఫైనల్లో మూడో సీడ్ ఎలెనా రైబాకినాతో సబలెంకా తలపడనుంది.


మరో సెమీఫైనల్లో మూడో సీడ్, కజకిస్థాన్ ప్లేయర్ ఎలెనా రైబాకినా... 7-5, 6-4తో తొమ్మిదో సీడ్ ఉక్రెయిన్‌కు చెందిన ఎలినా స్విటోలినాను ఓడించింది. తొలి సెట్‌లో ఇద్దరూ పోటాపోటీగా తలపడ్డారు. దీంతో టైబ్రేకర్‌కు కొనసాగగా రైబాకినా 7-5తో నెగ్గి శుభారంభం చేసింది. రెండో సెట్‌లో రైబాకినాకు మరింత సులువైంది. స్విటోలినా ఒత్తిడికి లోనై ఏకంగా 8 డబుల్ ఫాల్ట్‌లు చేసింది. దీన్ని సద్వినియోగం చేసుకున్న రెబెకినా.. స్విటోలినా సర్వీసును బ్రేక్ చేసి 6-4తో సెట్‌ను, మ్యాచ్‌ను ముగించింది. ఈ మ్యాచ్ గంటా 46 నిమిషాల పాటు కొనసాగింది. ఇండియన్ వెల్స్‌లో రైబాకినాకు రెండోసారి ఫైనల్ చేరింది. ఉక్రెయిన్ ప్రత్యర్థిపై రైబాకినాకు ఇది వరుసగా 12వ విజయం.

### సెమీస్‌లో యుకీ జోడీకి ఓటమి

భారత డబుల్స్ ఆటగాడు యుకీ బాంబ్రీ జోడీకి సెమీస్‌లో ఓటమి ఎదురైంది. గోరాన్సన్‌తో కలిసి బరిలోకి దిగిన యుకీ బాంబ్రీ జోడీపై 7-5, 6-7, 10-5 సెట్లలో రిండర్క్నెచ్, వలెంటిన్ వాచెరో జోడీ గెలుపొందింది. మూడు సెట్లపాటు హోరాహోరీగా జరిగింది.

# అట్లాసియన్‌లో 1600 మందికి లేఆఫ్‌లు!

**న్యూఢిల్లీ, మార్చి 14:** అమెరికాలో ప్రముఖంగా ఉన్న అట్లాసియన్ సంస్థ తాము పునర్వ్యవస్థీకరణ చేపట్టామని అమెరికా సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజి కమిషన్‌కు నివేదించడంతో భారీ లేఆఫ్‌లు తప్పవని తెలుస్తోంది. దీనికితోడు ప్రపంచ స్థాయి ఆర్‌అండ్‌డి ంస్థగా ఉన్న అట్లాసియన్‌లో ఎఐ ట్యాలెంట్, భావితరం నైపుణ్యాలు ఎక్కువ అవసరం అవుతున్నాయి. దీనితో ప్రస్తుతం ట్యాలెంట్ నైపుణ్యాలు అవసరమైన వారిని మాత్రమే కొనసాగించాలని సంస్థ నిర్ణయించింది. ఈనెల 31వ తేదీనే చీఫ్ టెక్నాలజీ అధికారి రాజీవ్‌రాజన్ వైదొలగుతారని కంపెనీ వర్గాలు తెలిపాయి. అట్లాసియన్‌లో చేరడానికి ముందు ఇంజినీరింగ్ మెటాలో ఉపాధ్యక్షుడుగా పనిచేసారు. జీరా, కన్‌ఫ్లూయెన్స్, ట్రెల్లో సంస్థల్లో కూడా ఆయన సేవలు అందించారు. అట్లాసియన్ సంస్థలో చీఫ్ టెక్నాలజీ అదికారిగాకొనసాగారు. ప్రస్తుతం అట్లాసియన్‌లో 1600 ఉద్యోగాలపై వేటు పడుతోంది. అంతటికీ కారణం ఎఐ నైపుణ్యాలేనని తెలుస్తోంది. ప్రత్యేకించి ఆర్‌అండ్‌డి విభాగంలో 900 మందికిపైగా వేటుపడిందని తెలుస్తోంది. లేఆఫ్‌లు పడన్ను ఉదోనయగులను కూడా నోటిఫైచేసామని ఎలాంటి ముందస్తు సంప్రదింపులు లేకుండానే లే ఆఫ్‌లు ఉండవచ్చని డైరెక్టర్ పాల్ ఇంగ్లిస్ తెలిపారు. అయితే 19వ తేదీవరకూ ఉదోనయగులతో సంప్రదింపులు ఉంటాయి, ఆ తర్వాతే తొలగింపులు ఏప్రిల్ 2వ తేదీనుంచి ఉండచ్చని యూనియన్ నేతలు చెపుతున్నారు. సివరెన్స్ ప్యాకేజి కింద 16 వారాల జీతం, ఆరోగ్య బెనిఫిట్, ప్రోరేటెడ్ బోనస్‌లు 100 డాలర్ల టెక్నాలజీపేమెంట్ కార్పొరేట్ ల్యాప్‌టాప్‌లు తిరిగి ఇవ్వడం, పేరంటల్ సెలవుకు పూర్తిచెల్లింపులు ఉంటాయి. వీసాలు ఉనన విదేశీ ఉద్యోగులు అంతర్గత బదిలీలు కోరుకున్నవారికి అదనపు లబ్ధి ఉంటుంది. మొత్తం పునర్వ్యవస్తీకరణ వ్యయం 174 మిలియన్ డాలర్లవరకూ ఉంటుందని కంపెనీ చెపుతోంది.





## అనిల్ కుమారుడు జైఅన్మోల్ అంబానీని

# ప్రశ్నించిన సిబిఐ

**ముంబయి, మార్చి 14:** బ్యాంకును మోసం చేసారన్న అభియోగాలపై పారిశ్రామిక వేత్త అనిల్ అంబాని కుమారుడు జయ్ అన్మోల్ అంబానిని సిబిఐ అధికారులు విచారించారు. అవినీతి నిరోధక చట్టంపరిధిలో బ్యాంకు మోసం కేసునమోదయింది. రిలయన్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, మాజీ సిఇఒ రవీంద్ర సుధాల్కర్‌లపై కేసునమోదుచేసింది. ఈ కేసులో రూ.228.06 కోట్లు మోసం చేసారన్న అభియోగాలున్నాయి. సిబిఐ ఈకేసు రిజిస్టరుచేసింది. నేరపూరిత కుట్ర, మోసం, నేరపూరిత వైఖరి వంటి వాటిపై జైఅన్మోల్, అనిల్ అఒబానిలపై కేసులునమోదుచేసింది. మరికొందరు ప్రభుత్వ అదికారులు కూడా ఈకేసులో నిందితులుగా ఉన్నారు. 2016 నుంచి 2019 మధ్యకాలంలోనే ఈ మోసం జరిగిందని సిబిఐకి ఫిర్యాదులు అందాయి. జైఅన్మోల్‌కు సంబంధించిన నివాసాలు అన్నింటిలోనూ సిబిఐ తనిఖీలుచేసింది. కంపెనీ లావాదేవీలు రోజువారి కార్యకలాపాలన్నీ వీరిద్దరే చూసేవారని ఈ మోసానికి సంబంధించి వారే బాధ్యులని సిబిఐ నిర్ధారించింది. బ్యాంకులను ఉద్దేశ్యపూర్వకంగా మోసంచేసారని, ఈనిధులను వాటి అనుబంధ సంస్థలకు మళ్లించి నిధులు దుర్వినియోగంచేసారని సిబిఐ ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొంది. ఇప్పటికే ఈడీ అధికారులు జై అన్మోల్‌ను ప్రశ్నించారు. రిలయన్స్ కమ్యూనికేషన్స్ సంస్థపరంగా నమోదుచేసిన ఎఫ్‌ఐఆర్‌కు సంబంధించి 1085 కోట్ల మోసం జరిగిందన్న అభియోగాలపై అనిల్, ఆయన కుమారుడు ఇద్దరినీ సిబిఐ, ఈడీలు ప్రశ్నించాయి.

## 4% దిగివచ్చిన పసిడిధరలు.. వెండికూడా అదే బాట..

**ముంబయి, మార్చి 14:** వారాంతంలో బంగారం ధరలు నాలుగుశాతం తగ్గాయి. దేశ రాజధానిలో ధరలు తగ్గినట్లు అఖిలభారత సరాఫా సంఘం ప్రకటించింది. వెండిధరలు కూడా రూ.2.65 లక్షలకు తగ్గింది. ఇక తులం బంగారం రూ.1.63 లక్షలుగా ఉంది. డాలర్ మరింత పటిష్టం అవుతుండటంతో భారత కరెన్సీ విలువల్లో బంగారం, వెండిధరలు పెరుగుతున్నాయి. కిలో వెండి రూ.11వేలు తగ్గి రూ.2.65 లక్షలకు చేరింది. అంతకుముందు గురువారం రూ.2,76,500గా కొనసాగింది. బులియన్ మార్కెట్‌లో 99.9 కేరట్ల స్వచ్ఛమైన బంగారం రెండువేలు తగ్గింది. తులం బంగారం రూ.1.63,200గా ఉంది. అంతకుముందు ట్రేడింగ్‌లో బంగారం రూ.1,65,200గా కూడా నడిచింది. ముడిచమురుధరలు పెరగడం, డాలర్ మరింతగా శక్తివంతం కావడం వంటి పరిణామాలు బంగారం, వెండిపై చూపించినట్లు చెపుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ వెండి ఒకటిశాం తగ్గి ఔన్స్ ఒక్కింటికి 83.14గా నడిచింది. బంగారంధరలు అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ ఒక్కింటికి 5100 డాలర్లుగా ఉన్నట్లు ఛాయిస్ బ్రోకింగ్ ప్రతినిది ఆమిర్ మాక్డా వెల్లడించారు. ఇన్వెస్టర్లు ఎక్కువగా అమెరికా వృద్ధి అజెండావైపు ఆసక్తిచూపిస్తున్నట్లు తేలింది.


వాణిజ్యం




# మెటాలో 16 వేలమందిపై లేఆఫ్ వేటు!

**వాషింగ్టన్, మార్చి 14:** సోషల్ మీడియా దిగ్గజం మెటాలో మరోసారి ఉద్యోగాల కోతకు రంగం సిద్ధమవుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో దూసుకెళ్లేందుకు భారీగా పెట్టుబడులు పెడుతున్న సంస్థ ఖర్చులను తగ్గించుకునేందుకు ఏకంగా 20 శాతం మంది సిబ్బందిని తొలగించే యోచనలో ఉంది. కంపెనీ అధినేత మార్క్ జుకర్‌బర్గ్ గత కొంతకాలంగా జనరేటివ్ ఏఐపై పూర్తిగా దృష్టి సారించారు. దీని కోసం పరిశోధకులకు భారీ ప్యాకేజీలు ఇవ్వడంతో పాటు డేటా సెంటర్ల నిర్మాణానికి బిలియన్ల డాలర్లు వెచ్చిస్తున్నారు. ఈ క్రమంలో పెరుగుతున్న వ్యయాలను నియంత్రించేందుకు ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. గతంలో పెద్ద బృందం చేసే పనిని, ఇప్పుడు ఏఐ సాయంతో ఒక ప్రతిభావంతుడైన వ్యక్తి చేయగలడని జుకర్‌బర్గ్ వ్యాఖ్యానించడం ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది. డిసెంబర్ 31 నాటికి మెటాలో సుమారు 79,000 మంది ఉద్యోగులు ఉన్నారు. తాజా ప్రణాళిక అమలైతే దాదాపు 16,000 మంది తమ ఉద్యోగాలను కోల్పోవాల్సి వస్తుంది. ఇప్పటికే 2022లో 11,000 మందిని, 2023లో 10,000 మందిని మెటా తొలగించింది. ఈసారి జరగబోయే తొలగింపులు సంస్థ చరిత్రలోనే కీలకమైనవిగా మారనున్నాయి. కేవలం మెటా మాత్రమే కాదు, ఇతర టెక్ కంపెనీలు కూడా ఇదే బాటలో పయనిస్తున్నాయి. ఈ ఏడాది అమెజాన్ 16,000 మందిని తొలగించగా, బ్లాక్ అనే ఫిన్‌టెక్ సంస్థ కూడా ఏఐ వినియోగం పెరగడంతో సిబ్బందిని తగ్గించుకుంది. ఏఐ టెక్నాలజీ రాకతో తక్కువ సిబ్బందితోనే అధిక ఫలితాలు సాధించవచ్చని కంపెనీలు భావిస్తుండటమే ఈ లేఆఫ్స్‌కు ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

# ఆకాశ ఎయిర్ కూడా సర్‌ఛార్జిల బాటలోనే..




**ముంబయి, మార్చి 14:** విమానయాన సంస్థలన్నీ ఏవియేషన్ టర్బైన్‌ఫ్యూయెల్ కొరత పేరిట సర్‌ఛార్జిలు వసూలుచేస్తున్నాయి. ఎయిరిండియా, ఇండిగో ఇప్పటికే పెంచితే అదే దారిలో అకాశ ఎయిర్‌కూడా నడుస్తోంది. రూ.199 నుంచి రూ.1300 ఛార్జిలు దేశీయ అంతర్జాతీయ రూట్లలో ఈ ధరలు అమలుచేస్తామని ప్రకటించాయి. ఎటిఎఫ్ ధరలు మరింతగా పెరగడం వల్లనే నిర్వహణభారం పెరిగిందని అందువల్లనే సర్‌ఛార్జిలు విధించక తప్పలేదని చెపుతున్నారు. జెట్‌ఫ్యూయల్ మానిటర్ సంకేతాల ప్రకారంచేస్తే ఈప్రాంతంలో జెట్ ఇంధనం 85శాతానికిపైగా పెరిగిందని ఇండిగో వెల్లడించింది అందువల్లనే దేశీయ ప్రయాణాల్లో రూ.425 సర్‌ఛార్జి విధించింది. మధ్యప్రాచ్యం, ఆగ్నేయాసియా, చైనా వంటి దేశాలకు రూ.1800, ఆఫ్రికా పశ్చిమాసియా, యూరోప్‌ట్రిప్‌లకు రూ.2300 ఛార్జి విధిస్తున్నట్లు ఇండిగోప్రకటించింది. అలాగేదశలవారీగా ఎయిర్‌ఇండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లలో కూడా సర్‌ఛార్జిలు అమలుచేస్తామని ప్రకటించారు.

# కార్పొరేట్ పబ్లిక్ షేర్‌హోల్డింగ్‌లో సెబీ సవరణలు!




**న్యూఢిల్లీ, మార్చి 14:** పెద్ద కంపెనీలకు ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌లను అంటే ఐపిఒలు సరళీకృతం చేయడానికి ప్రభుత్వం కనీస పబ్లిక్ షేర్ హోల్డింగ్ నియమాలను సవరించింది. కొత్త నిబంధనల ప్రకారం, పెద్ద కంపెనీలు ఇప్పుడు ఐపిఒ సమయంలో ప్రజలకు తక్కువ వాటాను అందించి తరవాత దశలవారీగా 25 కి పెంచుకోవచ్చు. మూలధనం మరియు వాటా ధర ఆధారంగా కనీస పబ్లిక్ ఆఫర్‌ను నిర్ణయిస్తుంది. కొత్త నిబంధనల ప్రకారం, 1,600 కోట్ల కంటే ఎక్కువ మరియు 4,000 కోట్ల వరకు ఐపిఒల ఇష్యూ మూలధనం ఉన్న కంపెనీలు కనీసం 400 కోట్ల విలువైన షేర్లను ప్రజలకు అందించాల్సి ఉంటుంది. రూ.4,000 కోట్ల కంటే ఎక్కువ మరియు 50,000 కోట్ల వరకు మూలధనం ఉన్న కంపెనీలు లిస్టింగ్ సమయంలో తమ షేర్లలో కనీసం 10 ప్రజలకు అందించాల్సి ఉంటుంది మరియు సెబీ నిర్ణయించిన విధంగా మూడేళ్లలోపు దీనిని 25 కి పెంచాల్సి ఉంటుంది. 50,000 కోట్ల నుండి 1 లక్ష కోట్ల వరకు మూలధనం ఉన్న కంపెనీలు కనీసం రూ.1,000 కోట్ల విలువైన షేర్లను ప్రజలకు అందించాలి మరియు ప్రజలు ప్రతి కేటగిరీ షేర్లలో కనీసం 8 కలిగి ఉండాలి రూ. 1 లక్ష కోట్ల నుండిరూ.5 లక్షల కోట్ల వరకు మూలధనం ఉన్న కంపెనీలు కనీసం రూ. 6,250 కోట్ల విలువైన షేర్లను అందించాలి మరియు లిస్టింగ్ సమయంలో కనీసం 2.75 పబ్లిక్ షేర్ హోల్డింగ్‌ను నిర్వహించాలి. రూ.5క్షల కోట్ల కంటే ఎక్కువ మూలధనం ఉన్న కంపెనీలు లిస్టింగ్ సమయంలో కనీసం రూ. 15,000 కోట్ల విలువైన షేర్లను అందించాలి మరియు కనీసం 1 పబ్లిక్ షేర్ హోల్డింగ్‌ను నిర్వహించాలి. సెక్యూరిటీస్ కాంట్రాక్ట్స్ (నియంత్రణ) చట్టం, 1956 కింద ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన సెక్యూరిటీస్ కాంట్రాక్ట్స్ (నియంత్రణ) సవరణ నియమాలు, 2026 ప్రకారం ప్రభుత్వం ఈ మార్పు చేసింది. కొత్త నిబంధనల ప్రకారం, ఏదైనా కంపెనీ దాని పరిమాణంతో సంబంధం లేకుండా దాని ఈక్విటీ లేదా కన్వర్టిబుల్ సెక్యూరిటీలలో కనీసం 2.5 శాతాన్ని పబ్లిక్ షేర్ హోల్డింగ్ ఉంటుంది. లిస్టింగ్ సమయంలో పబ్లిక్ షేర్ హోల్డింగ్ 15 శాతం కంటే తక్కువగా ఉంటే, కంపెనీ దానిని ఐదు సంవత్సరాలలోపు కనీసం 15 శాతానికి మరియు 10 సంవత్సరాలలోపు 25 శాతానికి పెంచాలి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14